: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com
హైదరాబాద్
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 98 పేజీలు: 10+4 వెల: 6.50

## ఐపిఎల్ వారం వాయిదా



### ఉద్రిక్తతలు పెరగడంతో బిసిసిఐ నిర్ణయం

**న్యూఢిల్లీ, మే 9:** భారత్ పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు అలుముకోవడంతో ఐపిఎల్ 2025ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. దేశం తర్వాతే తమకు ఏదైనా అని ఈ సందర్భంగా బిసిసిఐ తేల్చి చెప్పింది. ప్రభుత్వం, భారత ఆర్మీ ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని బిసిసిఐ వెల్లడించింది. ఐపిఎల్ 2025ను వారం రోజుల పాటు అర్థాంతరంగా వాయిదా వేస్తున్నట్లు బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన మిగతా అప్‌డేట్స్‌ను త్వరలోనే వెల్లడిస్తామని >>2



# దద్దరిల్లిన ఎల్వోసీ

## సమర 'సిందూర'ం

వరుసగా రెండో రోజున కూడా పాక్ బరితెగించింది. అయితే 200 పైగా డ్రోన్లను కూల్చివేసి భారత్ సైనికులు తమ సత్తా మరోసారి నిరూపించారు. కాశ్మీర్ సహా నాలుగు రాష్ట్రాలలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.





## చీకటిపడగానే డ్రోన్లతో విజృంభించిన పాక్

- 20 కేంద్రాలను టార్గెట్ చేసిన దాయాది దేశం
- ఎక్కడికక్కడ డ్రోన్లను కూల్చివేసిన భారత్ సైన్యం
- సరిహద్దు రాష్ట్రాల్లో బ్లాకౌట్
- ప్రజలను అప్రమత్తం చేస్తూ సైరన్ల మోత
- తాను ఉన్న ప్రాంతంలో కూడా పేలుళ్ల శబ్దాలు వినిపించాయన్న సిఎం ఒమర్ అబ్దుల్లా
- సరిహద్దుల్లో ప్రజలు బంకర్లలోకి వెళ్లాలన్న కేంద్రం
- తాజా పరిణామాలను ప్రధానికి వివరించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు

**న్యూఢిల్లీ, మే 9:** సరిహద్దుల్లో భీకర దాడులు కొనసాగుతున్నాయి. పాక్ క్షిపణి సామర్థ్యాలను వ్యూహాత్మక దాడులతో ధ్వంసంచేస్తుండటంతో దాయాది పాక్ భారత్‌పై కుట్రపూరిత దాడులతో పేట్రేగిపోతోంది. అయితే భారత్‌వద్ద ఉన్న అత్యాధునిక రక్షణ వ్యవస్థలతో అవన్నీ తేలిపోతున్నాయి. సుమారు 500కిపైగా డ్రోన్లతో సరిహద్దుల్లో దాడులుచేసిందని సాక్షాత్తూ రక్షణశాఖ అధికారులే వెల్లడించారు. 36 ప్రాంతాలను లక్ష్యంగాచేసుకుని ఈ డ్రోన్లను ప్రయోగిస్తే పాక్‌డ్రోన్లు అన్నింటినీ సమర్థవంతంగా భారత్ సేనలు తిప్పికొట్టాయి. శుక్రవారం రాత్రి చీకటిపడిన వెంటనే మళ్లీ దాడులు ప్రారంభించిన పాక్ దాడులను అక్కడికక్కడే తిప్పికొడుతోంది. రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్ ప్రాంతాల్లోకి దూసుకువచ్చిన డ్రోన్లను భారత్‌సేనలుకూల్చివేసాయి. అలాగే జమ్ముకాశ్మీర్‌లోని కుప్వారా, పూంచ్,రాజౌరి, సాంబా >>2



ప్రధాని మోడీతో రాజ్‌నాథ్, త్రివిధ దళాధిపతుల భేటీ



జవాన్ మురళీ నాయక్ (ఫైల్)

## కాల్పుల్లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీర మరణం

### సిఎంలు రేవంత్, చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

**గోరంట్ల(అనంతపురం జిల్లా), మే 9:** పాకిస్తాన్ కుట్రపూరితంగా నిర్వహించిన దాడుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన జవాను జమ్ముకాశ్మీర్‌లో వీరమరణం పొందారు. గోరండ్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లి తండాకు చెందిన మురళీనాయక్ పాక్ దాడుల్లో చనిపోయినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. సరిహద్దులోచొరబాటుదారుల కాల్పుల్లోనే మురళీనాయక్ అసువులు బాసినట్లు తెలిపారు. 2022లో అగ్నివీర్‌జవానుగా సైన్యంలోచేరిన మురళీనాయక్ రెండురోజులక్రితంవరకూ నాసిక్‌లో విధులు నిర్వర్తించారు. భారత్‌పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ అధికారులు ఆతడిని నాసిక్‌నుంచి జమ్ముకాశ్మీర్‌కు పిలిపించారు. శుక్రవారం తెల్లవారుఝామున జరిగిన చొరబాటుదారుల కాల్పుల్లో మురళీనాయక్ చనిపోయాడు. మురళీనాయక్ మృతిపట్ల తెలుగురాష్ట్రాలముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి,చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. దేశరక్షణలో మన వీరసైనికుడు ప్రాణాలర్పించారని మురళీ సేవలను కొనియాడారు. కేంద్ర హోంశాఖ సహాయ >>2

## ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్

### సరిహద్దుల్లో చిక్కుకున్నవారి సమాచారం కోసం..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే9:** భారత్, పాక్ ఉద్రిక్తతల దృష్ట్యా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. అంతర్జాతీయ సరిహద్దులో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సరిహద్దు రాష్ట్రాలలో ప్రస్తుతం నివసిస్తున్న,చిక్కుకున్న తెలంగాణ వాసులకు సకాలంలో సహాయం, సమాచారం, సేవలను అందించే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లోని వారికి సాయం, సమాచారం, సేవల కోసం ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. నిరంతరాయంగా సేవలను అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుంది.దీనిని ఉపయోగించుకోవడానికి ల్యాండ్‌లైన్ నంబర్ 011-23380556గా ప్రకటించారు. వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ లైజన్ హెడ్ - 9871999044, హైదర్ అలీ నఖ్వీ, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు - 9971387500, జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ - 9643723157,సిహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ - 9949351270. ఈ నెంబర్లలో సంప్రదించి ఆపదలో ఉన్న తెలంగాణ వాసులు తగిన సహాయం పొందవచ్చని ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ్ ఉప్పల్ తెలిపారు. ఇప్పటికే జమ్మూకశ్మీర్‌లో చిక్కుకుపోయిన వారి కోసం రైల్వే శాఖ దిల్లీ వరకు 3 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.



## దేశ యోధులకు చేయూత అందించండి

### జాతీయ రక్షణ నిధికి విరాళాలివ్వాలని సిఎం రేవంత్ పిలుపు

- తన వంతుగా నెల వేతనం విరాళం ప్రకటించిన ముఖ్యమంత్రి
- ముందుకు వచ్చిన ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే9:** తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులను కాపాడుతూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు మద్దతుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో స్ఫూర్తిదాయక చర్యకు శ్రీకారం చుట్టారు. భారత సాయుధ బలగాలకు సహకారంగా తన ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. "మన దేశ ధీర సాయుధ దళాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు, మన సరిహద్దులను, ప్రజలను రక్షించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి అందిస్తున్న అసమాన సేవలకు చిన్నసహకారంగా, ఒక భారతీయుడిగా నేను నా ఒక నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందిస్తున్నాను. ఈ పవిత్ర లక్ష్యంలో భాగస్వాములు కావాలని నా సహచరులు, పార్టీ నాయకులతో పాటు ప్రతి ఒక్క భారతీయుడిని ఆహ్వానిస్తున్నాను. మన సాయుధ దళాలకు అండగా నిలుద్దాం. విజయం మన సొంతం! జై హింద్!" అని ముఖ్యమంత్రి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

కాగా, భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పాక్ దుస్సాహసాలపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి అండగా నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు, పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకోసం ఒకనెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విరాళాన్ని ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సైన్యానికి సంఘీభావంగా గురువారం సచివాలయం నుంచి ట్యాంక్ బండ్‌వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించిన విషయం తెలి >>2

## జూన్ 2న రాజీవ్ యువ వికాస్ పత్రాలు పంపిణీ
### - డి. సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే9:** ముందుగా నిర్దేశించుకున్న క్యాలెండర్ ప్రకారంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులను ఎంపిక చేసి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 న సాంక్షన్ పత్రాలు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాజీవ్ యువ వికాసంపై సంబంధిత ఉన్నత అధికారులతో సమీక్షించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం చేసుకున్న దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతంగా పూర్తి చేసి ఈనెల 15 నుంచి 25వ తేదీలోగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని సూచించారు.

ఈ నెల 25 నుంచి 30వ తేదీలోగా ఎంపికైన లబ్ధిదారుల సంబంధించిన సాంక్షన్ పత్రాలను సిద్ధం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 02 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు సాంక్షన్ పత్రాలను పంపిణీ చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఇందులో ఎలాంటి జాప్యం జరగకుండా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సాంక్షన్ పత్రాలను పంపిణీ చేసిన >>2



శుక్రవారం గచ్చిబౌలి స్టేడియంలో రిహార్సల్స్ చేస్తున్న సాంస్కృతిక బృందం

## 'మిస్ వరల్డ్'కు రెడీ

### నేటి నుంచి పోటీలకు భారీ ఏర్పాట్లు

### హైదరాబాద్‌లో హైఅలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే9:** మిస్ వరల్డ్ పోటీలు... ప్రపంచ మంతా చూసే ఈవెంట్, ప్రపంచ సుందరీమణులతో పాటు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొనే ప్రతిష్మాత్మక పోటీలు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఛాలెంజింగ్‌తో నిర్వహిస్తోంది. పాకిస్తాన్-ఇండియా యుద్ధ వాతావరణంలో దేశమంతా హై అలర్ట్ ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో మిస్ వరల్డ్-2025 పోటీలను కట్టుదిట్టమైన భద్రతల నడుమ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకుంది. శనివారం సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా మిస్ వరల్డ్ కార్యక్రమం ప్రారంభం కానుంది. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా, ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర సర్కారు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేసింది.

ఈనెల 31 వరకు జరిగే పోటీల కోసం షెడ్యూల్‌ను ఖరారు చేసింది. చారిత్రక ప్రదేశ పర్యటన, ఆధ్యాత్మికత వెల్లివెరిసేలా ఆలయాల దర్శనం, మెడికల్ టూరిజం ప్రోత్సహించే కార్యక్రమాలు, స్పోర్ట్స్ మీట్‌లు,డిన్నర్‌లతో ఆకట్టుకునేలా కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. ఈ మేరకు >>2



# దద్దరిల్లిన ఎల్వోసీ

>> సెక్టార్‌లో డ్రోన్ల దాడులు ముమ్మురంచేయడంతో భారత్‌భద్రతా బలగాలు కూడా అందుకు ధీటుగా తిప్పికొడుతున్నాయి. అమెరికానుంచి కొనుగోలుచేసిన ఎఫ్16 యుద్ధవిమానాలను భారత్ తానుప్యోయనుంచి కొనుగోలుచేసిన ఎస్400 వ్యవస్థతో కూల్చివేయడంతో పాక్ వెన్నులో వణుకుపుడుతోంది. ఇప్పటికే ఇస్లామాబాద్‌ను టార్గెట్‌చేసి దాడులు చేయడంతో పాక్ ప్రధాని షెహబాజ్‌షరీఫ్‌సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అలాగే కరాచి పోర్టుపైనా ఐఎన్ఎస్ విక్రాంత్ సాయంతో భారత్ దాడులుచేసింది. లాహోర్‌పైనా మనవద్ద ఉన్న హార్పర్ డ్రోన్లతో ఎడతెరిపిలేకుండా దాడులుచేయడంతో పాకిస్తాను తోకముడిచాయి. ఇక శుక్రవారంనాస్తే రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్‌ప్రాంతాలతోపాటు పంజాబ్‌లోని పఠాన్‌కోట్, యూరి, ఫిరోజ్‌పూర్‌ప్రాంతాలు పాక్ లక్ష్యంగానేసుకుంది. అలాగే హర్యానాలోని పంచకుల, అంబాలా ప్రాంతాలపైకి కూడా పాక్‌డ్రోన్లు దూసుకురావడంతో భారత్ దళాలు వెంటనే అప్రమత్తం అయి బ్లాకౌట్ ప్రకటించి తమ కార్యాచరణను ఉధృతం చేసాయి. ఎక్కడికక్కడే పాక్ డ్రోన్లను కూల్చివేసారు. ప్రత్యేకించి జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి, పూంచ్, కుప్వారా, నౌషేరా, నౌగామ్, సాంబాసెక్టార్లలో పాక్ డ్రోన్లుముందుకురావడంతో సరిహద్దు భద్రతా దళాలు వెంటనే అప్రమత్తం అయ్యాయి. సాంబా సెక్టార్‌మీదుగా చొరబడేందుకు ప్రయత్నించిన ఏడుగురిని మన భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పాకిస్తాన్‌తో సరిహద్దును పంచుకుంటున్న నాలుగు రాష్ట్రాల్లో భద్రతా వర్గాలను పెంచేసారు. రాజస్థాన్, జమ్ముకాశ్మీర్, పంజాబ్, గుజరాత్‌లలో మరింతగా భద్రతను కట్టుదిట్టంచేసారు.

పాకిస్తాన్‌వల్లో సైరన్లు మారుమోగడంతోప్రజలంతా ఇళ్లనుంచి బయటికి రాలేదు. రాత్రి కావడంతోనే ఈ సరిహద్దుల్లో మొత్తం విద్యుత్‌సరఫరాను నిలిపివేసి బ్లాకౌట్‌ప్రకటించడంతో భద్రతా బలగాలు ప్రతిదాడులను ముమ్మురంచేసాయి. ఫిరోజ్‌పూర్‌లోని జనావాసాలపై పాకిస్తాన్‌డ్రోన్ దాడులుచేయడంతో క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. ఇక దేశవ్యాప్తంగా కీలక విమానాశ్రయాలన్నింటిని మూసివేసారు. అలాగే అంతర్జాతీయ సంస్థలు, శ్రీహరికోట ఇస్రో వంటి అంతరిక్ష పరిశోధనా సంస్థలవద్ద భద్రతను మరింతగా పెంచారు. హోంశాఖ ఇప్పటికే సిఐఎస్ఎఫ్ సంస్థలను భద్రతాపరంగా ఎలాంటి రాజీ పడవద్దని హెచ్చరించడంతో ఈ సంస్థలవద్ద భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు. దేశంలోని సరిహద్దు ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మొత్తం 28కిపైగా ఎయిర్‌పోర్టులుమూసివేసారు. ఢిల్లీలో కూడా విమానసర్వీసులు నిలిపివేసారు. మొత్తం 130 విమానసర్వీసులను రద్దుచేసారు. దాడులు ముమ్మురం అవుతున్నందున వైద్యరంగంలో విశిష్టసేవలు వినియోగించుకునేందుకు కేంద్ర ఆరోగ్యమంత్రి జెపినడ్డా తన మంత్రిత్వశాఖ పరిధిలో ఎయిమ్స్ వైద్యులు, సిబ్బంది ఉద్యోగులకు సెలవులు రద్దుచేసారు. ఆరోగ్యకారణాలపై సెలవుల్లో ఉన్నవారిని వెంటనే విధుల్లో చేరాలని ఆదేశం చారు. ఈనెల 15వ తేదీ వరకూ సరిహద్దు రాష్ట్రాల్లోని ఎయిర్‌పోర్టులన్నిటినీ మూసివేస్తున్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖప్రకటించింది. ఉత్తర, పశ్చిమ భారత్‌లోని ఎయిర్‌పోర్టులు కేంద్రఉత్తర్వులు వెలువడేంతవరకూ మూతపడ్డాయి. భారత్‌పాక్ దాడులనేపథ్యంలో అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలు జారీచేసింది. సివిల్ డిఫెన్స్ చట్టంలోని 11వ నిబంధనను ఉపయోగించాలని కోరింది. ఈ నిబంధనప్రకారం సైరన్‌వంటివి కొనుగోలు చేసుకోవచ్చు. అవసరం అనుకుంటే అత్యవసర అధికారాలు వినియోగించుకోవాలని సూచించింది. ఇదిలా ఉంటే పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లకు ప్రయాణసేవలను నిలిపివేసినట్లు ట్రావెల్ సంస్థలు వెల్లడించాయి. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఈసేవలు నిలిపివేత అమలులో ఉంటుందని వెల్లడించాయి. తాజాగా గుజరాత్ తీరప్రాంతంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోకూడా డ్రోన్లు, బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. వేడుకల్లోకూడా ఈనిషేధం అమలవుతుందని, ఈనెల 15వరకూ అందరూ పాటించాలని గుజరాత్ సీఎం భూపేంద్రపటేల్ తెలిపారు. దేశరాజధాని ఢిల్లీలో శుక్రవారం సైరన్లమారుమోగాయి. ఒక్కోసైరన్ ఐదుకిలోమీటర్ల పరిధివరకూ వినిపిస్తున్నది. పలుప్రాంతాల్లో ఇప్పటికే అత్యవసర సైరన్ టెస్టింగ్ పూర్తిచేసారు అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీచేసారు.

**ప్రధానిమోదీ సమీక్ష**

కాగా రెండురోజులుగా జరుగుతున్న దాడులపై ప్రధానిమోదీ అధ్యక్షతన అత్యవసర సమావేశంజరిగింది. శుక్రవారం ప్రధాని నివాసంలో జరిగిన భేటీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్, త్రివిధ దళాల అధిపతులు, జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌లు పాల్గొన్నారు. దాడుల్లో భారత్ విజయవంతం కావడంపై ప్రధాని సంతృప్తి వ్యక్తంచేసారు. మరోవక్క రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ త్రివిధ దళాలు అధిపతులు, సిడిఎస్‌లతో భేటీ అయి ప్రస్తుతపరిస్థితి, భవిష్యత్ వ్యూహాలను సమీక్షించారు. ఇప్పటికే స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు అనుమతినిచ్చారు. మరోవక్క కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన కూడా కీలక సమావేశంజరిగింది. ఈ సమావేశంతర్వాత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలుసూచిస్తూ నోటిఫికేషన్ జారీచేసారు. అత్యవసరంగా సైరన్లు కొనుగోలుచేయాలనికూడా ఆదేశించారు.

# 400 డ్రోన్లతో పాకిస్థాన్ దాడులు

## సమర్థవంతంగా తిప్పికొట్టామన్న కేంద్రం

## సైనిక స్థావరాలే పాక్ టార్గెట్: విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి

**న్యూఢిల్లీ, మే 9:** భారత్‌లోనిసరిహద్దులను టార్గెట్‌చేసి ముందురోజురాత్రి పాకిస్థాన్ భారీ ఎత్తున డ్రోన్‌దాడులకు తెగబడింది. జమ్ముకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగాచేసుకుని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడిందని కేంద్రం ప్రకటించింది. పాకిస్థాన్ తన పౌరవిమానాలను రక్షణకవచాలుగా ఉపయోగిస్తోందని తెలిపింది. ఆపరేషన్ సిందూర్ కార్యాచరణపై విదేశాంగకార్యదర్శి విక్రమ్ మిస్రి, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి మీడియాకు వివరాలు ఇచ్చారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలనుపరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. ప్రాథమిక నివేదికలప్రకారం తుర్కియేకు చెందిన ఆసిస్‌గార్డ్ సోంగర్‌డ్రోన్లనుప్రయోగించిందన్నారు. రాత్రివేళల్లో రెచ్చగొట్టే చర్యలకు దిగిందని, నియంత్రణ రేఖ వెంబడి ఉల్లంఘనలకు పాల్పడిందన్నారు. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు పెంచిందని తెలిపారు. పాకిస్థాన్ నుంచి 300 నుంచి 400 వరకూ డ్రోన్లువచ్చాయని, వీటిలో అత్యధిక సంఖ్యలో కూల్చేసామనిచెప్పారు. పంజాబ్‌సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని, ఈ దాడుల్లో అనేకమంది గాయపడ్డారన్నారు. పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుందని, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులుచేస్తున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా తప్పుడు ప్రచారంతో ప్రపంచాన్నే తప్పుదారిపట్టిస్తోందన్నారు. పాకిస్థాన్, డ్రోన్, క్షిపణి దాడులు మొదలుపెట్టినప్పటికీ అక్కడి పౌరవిమానాలకు గగనతలాన్ని మూసివేయ లేదన్నారు. కరాచి, లాహోర్‌మధ్య విమానసర్వీసులు నడుస్తూనే ఉన్నా యని, తమ దాడులకు భారత్‌నుంచి ప్రతిస్పందన ఉంటుందని తెలిసీ పౌర విమానాలను పాకిస్థాన్ రక్షణ కవచంగా వాడుకుంటున్నదన్నారు. భారత్ పాక్‌మధ్య అంతర్జాతీయ సమీపంలో వెళ్లే విమానాలతోపాటు అక్కడి పౌరవిమానాలకు సురక్షితంకాదని మిస్రి, రక్షణఅధికారులు తెలిపారు. అంత ర్జాతీయ విమానాలను పరిగణనలోనికి తీసుకుని భారత వాయుసే పూర్తి సంయమనంతో వ్యవహరించిందని వ్యోమికాసింగ్, సోఫియాఖురేషిలు తెలిపారు.

# కేసముద్రంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్!

## 2025-26 విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు

### రాష్ట్రంలో మొట్టమొదటి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజీ 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానుంది. మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి జీవో ఆర్‌టి నంబర్ 65ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ విద్యా సంవత్సరం నుంచి 6 డిప్లమా కోర్సులను ఇక్కడ ప్రారంభించనున్నారు. కేసముద్రంలో ప్రారంభించనున్న రెసిడెన్షియల్ పాలిటెక్నిక్‌లో బాలురతోపాటు బాలికలకు అడ్మిషన్లను ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించి రూ. 70.55 కోట్లను ప్రభుత్వం అంచనా వ్యయంగా మంజూరు చేసింది. కొత్తగా ఏర్పాటు కానున్న రెసిడెన్షియల్ పాలిటెక్నిక్‌లో అమ్మాయిలకు వేరుగా, అబ్బాయిలకు వేరుగా రెసిడెన్షియల్ భవనాలను నిర్మించనున్నారు. రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ నిర్వహణ కోసం 94 మంది ఉద్యోగులు, సిబ్బంది నియామకానికి ప్రభుత్వం అనుమతించింది. వారి నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులను ఫైనాన్స్ శాఖ ఆమోదంతో సపరేట్‌గా జారీ చేయనున్నట్టు ఉత్తర్వులో ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజీ ఒక్కటీ కూడా లేదు. కానీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలకు అనుబంధంగా హాస్టల్స్ కొనసాగుతున్నాయి. వాటికితోడు 4 గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ (జీఎంఆర్) విధానంలో ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు కొనసాగుతున్నాయి. వాటిలో కరీంనగర్‌లో ఎస్సీ బాలికల పాలిటెక్నిక్ కాలేజీ కొనసాగుతుండగా.. గజ్వేల్‌లో ఎస్సీ బాలుర పాలిటెక్నిక్ కాలేజీ, మణుగూరు, ఉట్నూర్‌లో ఎస్టీ బాలుర పాలిటెక్నిక్ కాలేజీలు కొనసాగుతున్నాయి. ఇవి జీఎంఆర్ విధానంలో కొనసాగుతున్నాయి. జీఎంఆర్ విధానంఅంటే.. ఎస్సీ పాలిటెక్నిక్ కాలేజీ అంటే వాటిలో 75 శాతం ఎస్సీ విద్యార్థులుంటారు.. ఈ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ఖర్చులను ఎస్సీ శాఖ నిధుల ద్వారా కొనసాగిస్తారు. అలాగే ఎస్టీ పాలిటెక్నిక్ కాలేజీ అంటే అందులో 75 శాతం మంది విద్యార్థులు ఎస్టీ వారే ఉంటారు. ఈ కాలేజీల నిర్వహణ వ్యయాన్ని గిరిజన సంక్షేమ శాఖ నుంచి భరిస్తారు. కానీ ఇప్పుడు కేసముద్రంలో ప్రారంభించనున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ రెసిడెన్షియల్ కాలేజీలో మాత్రం పూర్తి ఖర్చును విద్యా శాఖ భరిస్తుంది. ఇందులో అడ్మిషన్లు కూడా అన్ని సామాజిక వర్గాల నుంచి తీసుకుంటారు.

అలాగే బాలురు, బాలికలు ఇద్దరికి అడ్మిషన్లు ఇస్తారు. దాంతోపాటు బాలికలకు వేరుగా హాస్టల్ వసతిని.. బాలురకు వేరుగా హాస్టల్ వసతిని ఏర్పాటు చేస్తారు. అంటే ఈ పాలిటెక్నిక్ కాలేజీలో సీటు పొందిన బాలురు, బాలికలు పూర్తిగా అక్కడే రెసిడెన్షియల్ విధానంలో తమ విద్యను కొనసాగిస్తారు. మొత్తం 6 డిప్లమా కోర్సులను ఈ కాలేజీలో ప్రారంభించనున్నారు. ఒక్కో బ్రాంచ్‌లో 60 సీట్లను తీసుకుంటారు. 6 కోర్సుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకోనున్నారు. దీంతోపాటు పటాన్‌చెరువులోనూ కొత్తగా ఈ ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రారంభం కానుంది.

# రాష్ట్రాలను అప్రమత్తంచేసిన కేంద్ర హోంశాఖ

**న్యూఢిల్లీ, మే 9:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో దాయాది నుంచి ముప్పు దృష్ట్యా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్ర హోం శాఖ అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో 1968 సివిల్ డిఫెన్స్ చట్టం ప్రకారం పౌర రక్షణ చర్యలను పెంచాలని కోరింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలు, యూటీలకు కేంద్రం లేఖలు రాసింది. యుద్ధ సమయంలో 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 ఉపయోగించాలని రాష్ట్రాలు, యూటీలకు సూచించింది. ఈ సెక్షన్ ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలను కొనేందుకు అధికారం కల్పించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పౌర రక్షణ చర్యలను పెంచాలి. శత్రువుల దాడుల సమయంలో ప్రజలు, వారి ఆస్తుల రక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టడానికి, కీలకమైన సేవల పనితీరును నిర్ధరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉంది. రాష్ట్రాలు, యూటీలు సెక్షన్ 11ని అమలు చేయాలని కేంద్ర హోంశాఖ లేఖలో పేర్కొంది. జమ్ము, జైసల్మేర్ ప్రాంతాలలో గురువారం రాత్రి పాకిస్థాన్ దళాలు దాడుల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ అప్రమత్త మైంది. ఈ క్రమంలో రాష్ట్రాలు, యూటీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం స్థానిక అధికారులు నిధులను అత్యవసర సమయంలో ఉపయోగించుకునే అధికారం ఉంటుంది. ఈ అధికారాల వల్ల ప్రజలు, ఆస్తులను రక్షించడానికి అవసరమైన ఏవైనా అత్యవసర చర్యలు తీసుకోవచ్చు. శత్రువుల నుంచి ముప్పు, దాడుల సయమంలో ఈ ఆదేశంతో అధికారులు వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, అత్యవసర కొనుగోళ్లు చేయడానికి వీలు పడుతుంది.

**పాక్ పై ఆపరేషన్ సిందూర్**

కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. ఈ క్రమంలో పాక్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై మెరుపుదాడులు చేపట్టింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు చనిపోయారు. ఈక్రమంలో భారత్‌లోని సరిహద్దుజిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడింది. వాటిని ఇండియన్ ఆర్మీ కూల్చివేసింది.

# వీర మరణం

>> మంత్రి బండిసంజయ్ మాట్లాడుతూ జవాన్ మురళీనాయక్ ప్రాణ త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మురళీ వీరమరణాన్ని యావత్‌భారత్ గుర్తుంచుకుంటుందన్నారు.

**సిఎం రేవంత్ నివాళులు**

పాకిస్థాన్ కాల్పులు జరపడంతో జమ్మూ కాశ్మీర్‌లో జవాన్ మురళి నాయక్ వీర మరణం దిగ్భ్రాంతి కలిగించిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ట్విట్టర్ ద్వారా పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.

# పత్రాలు పంపిణీ

>> తర్వాత లబ్ధిదారులకు ట్రైనింగ్ నిర్వహించి పథకాలకు సంబంధించిన గ్రౌండింగ్ చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీధర్, డిప్యూటీ సిఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# బోసిపోయిన అట్టారీ సెక్టార్

## లాహోర్‌కు వెళ్లే మార్గం మూసివేత

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** భారత్, పాక్‌ల మధ్య పహల్గాం ఉగ్రదాడి తరువాత నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ఆపరేషన్ సిందూర్‌తో భారత్ ఎదురుదాడి నేపథ్యంలో రెండు దేశాల మధ్య ఎంతో కీలకమైన అట్టారీ సెక్టార్ అంతా బోసిపోయింది. భారత్ నుంచి పాకిస్తాన్‌లోని లాహోర్‌కు రోడ్డు మార్గాన వెళ్లం దుకు అట్టారీ సెక్టార్ కీలకమైనది. ఇక్కడి నుంచి కేవలం 35 కిలోమీటర్ల దూరంలో పాక్‌లోని ప్రధాన నగరాలలో ఒకటైన లాహోర్ వుంది. ఇరు దేశాల నుంచి నిత్యం వందలాది మంది ఈ సరిహద్దుల గుండా రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో భారత్ పాక్‌ల మధ్య నడిచిన సంజౌత ఎక్స్‌ప్రెస్ రైలు ఈ మార్గం గుండానే నడిచేది. ఇక్కడవున్న అట్టారీ రైల్వే స్టేషన్ కొన్ని నెలలుగా మూసివేశారు. సరిహద్దుకు భారత్ వైపున అట్టారీకిదూరంగా వుండే స్టేషన్ నుంచి పంజాబ్‌లో ని కొన్ని ప్రాంతాలకు రైలు సర్వీసు వుంది. అట్టారీకి అవతలివైపున పాక్ సరిహద్దుల్లో ఎలాంటి రైళ్లు నడవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇరు దేశాల మధ్య చాలాకాలంగా రాకపోకలు వున్నాయి. అయితే పహల్గాం ఉగ్రదాడి, అనంతరం భారత్ చేబట్టిన సైనిక ఆపరేషన్ సిందూర్ దరిమిలా అట్టారీ సెక్టార్ నుంచి రాకపోకలను తాత్కాలికంగా మూసివేశారు. దీంతో రెండు వైపులా ఎవరిని అనుమతించడం లేదు.

## వారం - వర్జ్యం

తేది : 10-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
త్రయోదశి సా.5.30
చిత్త రా.3.15
వర్జ్యం ఉ.9.33-11.21
దు.తె.5.39-ఉ.7.18
శుభసమయం :ఉ.7.50-8.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆత్మయుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**మిథునం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో ఉత్సాహ వంతంగా ఉంటుంది. వస్తు, వస్త్రాల లాభాలు.

**కర్కాటకం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కన్య :** వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో ఒత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** పాతబాకీలు వసూలవుతాయి. పనులలో విజయం సాధిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు మరింత విస్తరిస్తారు. వస్తులాభం.

**ధనుస్సు:** ఉద్యోగాలలో చికాకులు తొలుగుతాయి. సంతానం నాకు నూతన ఉద్యోగ, విద్యావకాశాలు పొందుతారు.

**మకరం:** ఆత్మీయులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి, వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ఉద్యోగాలలో గందరగోళం తొలుగుతుంది. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



పాక్ దాడులతో శుక్రవారం పూంచ్ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలుతున్న ప్రజలు

# చేయూత అందించండి

>> సిందే. ఈ ర్యాలీలో మంత్రులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు, యువత భారీగా పాల్గొన్నారు. పాకిస్థాన్ ఆగడాలకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని, అమాయకులైన వారిని చంపిన ముష్కరులను, వారిని దన్నుగా ఉన్న పాక్ సైన్యానికి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. మన సైన్యంతో పెట్టుకుంటే పాకిస్థాన్ నాశనం తప్పదని ఆయన హెచ్చరించారు. కాగా, భారత్-పాక్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జమ్ములో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్తాన్, పిఒకెలో ఉన్న ఉగ్ర స్థావాలరపై యుద్ధ విమానాలతో దాడులు చేసింది. దీంతో పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వుతోంది. భారత్ సరిహద్దు ప్రాంతాల్లో కాల్పులకు తెగబడుతోంది. డ్రోన్ల సహాయంతో భారత సైనిక స్థావరాలపై దాడి చేసేందుకు ప్రయత్నించింది. అందుకు భారత్ సైతం దాడులను సమర్థవంతంగా తిప్పి కొడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అప్రమత్తం ప్రకటించింది. హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరగనున్న నేపథ్యంలో విదేశాల నుంచి పోటీదారులు చేరుకోవడం మరోవైపు ఆపరేషన్ సిందూర్‌తో ఉద్రిక్తత నెలకొనడంతో ముందస్తు చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించారు.

# ఐపిఎల్ వారం వాయిదా

>> పేర్కొంది. ఐపిఎల్ 2025 న్యూ షెడ్యూల్, వేదికలపై పరిస్థితుల ఆధారంగా సమాచారం అందిస్తామని తెలిపింది. ఐపిఎల్ భాగస్వామ్యులు, ఫ్రాంఛైజీలతో చర్చించిన తర్వాతే ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సెల్ ఈ నిర్ణయం తీసుకుంది. క్లిష్ట పరిస్థితుల్లో బిసిసిఐ దేశం కోసం కచ్చితంగా నిలబడుతుంది. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సైనికుల ధైర్యానికి, సేవకి బిసిసిఐ సెల్యూట్ చేస్తోంది. క్రికెట్‌ని దేశం మొత్తం ఆదరిస్తున్నప్పటికీ.. దేశం తర్వాతే మాకు ఏదైనా. దేశ భద్రతే మాకు చాలా ముఖ్యం. దేశానికి ఏది కావాలో అది చేయడానికి మేము ముందుంటాం అని బిసిసిఐ ప్రెస్‌నోట్‌లో పేర్కొంది. మార్చి 22న ప్రారంభమైన ఐపిఎల్ 2025 మే 25 వరకు కొనసాగాల్సి ఉంది. కానీ భారత్‌పాక్ ఉద్రిక్తతల దృష్ట్యా ప్లే ఆఫ్స్‌కు ముందే ఈ సీజన్ వాయిదా పడింది. వారం రోజులు అని బిసిసిఐ చెబుతున్నప్పటికీ.. అప్పటి పరిస్థితులను బట్టి ఐపిఎల్ నిర్వహించే దానిపై స్పష్టత వస్తుంది. యుద్ధ మేఘాలు ఇలానే ఉంటే ఐపిఎల్ 2025 మరింత వాయిదా పడే అవకాశాలు కూడా ఉన్నాయి. క్రికెట్ విశ్లేషకుల ప్రకారం ఇంగ్లండ్‌ఇండియా టెస్టు సిరీస్ తర్వాత తిరిగి ఐపిఎల్ 2025 కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# 'మిస్ వరల్డ్'కు రెడీ

>> షెడ్యూల్‌తో పాటు మిస్ వరల్డ్ లోగోను సైతం ఖరారు చేసింది. మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా ఈవెలిన్ మోర్లీ ముందుగానే చేరుకుని పోటీల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. అందాల పోటీలంటే అదేదో సరదాకి నిర్వహించేవి కావని, బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేవని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలు, మెడికల్ టూరిజం వంటి వాటిని ప్రపంచానికి చాటేలా కార్యక్రమాన్ని డిజైన్ చేసింది. ఇప్పటికే 111 మంది పోటీదారులు చేరుకున్నారు. కంటెస్టెంట్స్‌ను రెండు గ్రూపులుగా విభజించి వివిధ ప్రాంతాల్లో పర్యటింపజేయనున్నట్లు సర్కారు ప్రకటించింది. అంతర్జాతీయంగా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు మిస్ వరల్డ్ పోటీలు సువర్ణావకాశంగా భావిస్తున్న ప్రభుత్వం, దీని ద్వారా పెట్టుబడులు ఆకర్షించాలని సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్ర అభివృద్ధితో పాటు ఇక్కడ సంస్కృతి సంప్రదాయాలకు పర్యాటక పరంగ ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటేలా 'తెలంగాణ జరూర్ ఆనా' పేరుతో పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. పోటీదారులందరికీ హైదరాబాద్ అందాలు, తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, ప్రముఖ ఆలయాలు, హెరిటేజ్ సైట్లు సిద్ధం చేసింది. తెలంగాణ గ్రోత్ స్టోరీని పరిచయం చేసేలా ప్రత్యేక థీమ్స్, టూరిస్ట్ సర్క్యూట్లు రూపొందించింది. ఇదే సమయంలో దేశంలోని ఢిల్లీ, ముంబాయి, హైదరాబాద్ తదితర ఎయిర్‌పోర్టులలో పోటీదారులకు స్వాగతం తెలుపుతూ కూడా మిస్ వరల్డ్ హోర్డింగ్స్ ఏర్పాటు చేశారు. మిస్ వరల్డ్ కార్యక్రమాలు మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. తర్వాత తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన జరగనుంది. తర్వాత కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారంలో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాలలో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టుగొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారుల ప్రదర్శన ఉంటుంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పుల మోత, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు జరుగుతాయి.

# 'సిందూర్'కు వ్యతిరేకం అంటూ కాంగ్రెస్‌పై దూరదర్శన్‌లో దుష్ప్రచారం

## డిడిపై కాంగ్రెస్ పరువునష్టం దావా: ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే9,ప్రభాతవార్త:** "ఆపరేషన్ సింధూర్"కు వ్యతిరేకం అంటూ కాంగ్రెస్‌పై దూరదర్శన్‌లో దుష్ప్రాచారం చేయడం తగదనిఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన చెందారు. శుక్రవారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ ఇప్పటికి నాలుగు సార్లు పాకిస్థాన్ తో మనకు యుద్ధం జరిగిందని అందులో మూడు సార్లు దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా జరిగినవేనని ఆయన తెలిపారు. ఒక యుద్ధంలో పాకిస్థాన్ రెండుగా విడగొట్టి ఇందిరాగాంధీ బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేసిందిన గుర్తుచేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీని కొంత మంది డామేజ్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఆపరేషన్ సిందూర్ కు వ్యతిరేకమన్నట్లుకేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే దూరదర్శన్ చానల్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖర్గే,ప్రతాప్ సింగ్ ఫోటోలతో ప్రసారం చేశారని ఆవేదన చెందారు. జాతీయ కాంగ్రెస్ పరువునష్టం దావా వేసిందని తెలిపారు.పాకిస్థాన్ పై భారత్ మొదలు పెట్టిన ఉగ్రవాద వ్యతిరేక చర్యలను కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని అన్నారు. దేశ వ్యాప్తంగా త్రివిధ దళాలకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేశాం. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి త్రివిధ దళాలతో ర్యాలీ చేశారు.పార్టీలకు అతీతంగా త్రివిధ దళాలు తీకునే నిర్ణయానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. 1999 వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధం జరిగుంది. కాంగ్రెస్ అన్ని విధాలుగా సహకరించిందని గుర్తుచేశారు. సోఫియా ఖురేషి,యువీక సింగ్ ఇద్దరు మహిళలు యుద్ధంలో పాల్గొన్నారని ఆ ఇద్దరు మహిళలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ ను ఎటాక్ చేయడం దేశం గర్విస్తుందని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు జైరాం రమేష్ పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ ఏడు బిలియన్ డాలర్ల రుణం ఇవ్వకుండా అడ్డుకొన్నారని అన్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం ఐఎంఎఫ్‌లో తీసుకొన్న అప్పుతో అక్కడి ప్రజలపౌష్ఠికాహారం. అభివృద్ధి సంక్షేమం కోసం వినియోగించకుండా ఉగ్రవాదం పోషిస్తుందని తెలిపామని చెప్పారు. కాంగ్రెస్ ఎప్పుడు యుద్ధం సమయంలో భారత ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటుందని ఆయన గుర్తుచేశారు.

# నగరాలే టార్గెట్...పాక్‌పై విరుచుకుపడుతున్న భారత్

**న్యూఢిల్లీ, మే 9:** భారత్ పాకిస్థాన్ మధ్య మళ్లీ భీకర యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధం వచ్చేందుకు పాకిస్థాన్ కారణం అయ్యింది. రాత్రి నుంచి రెండు దేశాల మధ్య ఈ యుద్ధం కొనసాగుతోంది. ఇప్పుడు కూడా కంటిన్యూ అవుతోంది. పాకిస్థాన్ ఇండియాలోని 15 నగరాల్లో దాడులు చేస్తుంటే, భారత్, పాక్ లోని 9 నగరాల్లో దాడులు చేస్తోంది. పాకిస్థాన్ 50కి పైగా డ్రోన్లను భారత్ పైకి ప్రయోగించింది. భారత్ దగ్గర ఎస్ 400 అనే మిస్సైల్ డిఫెన్స్ సిస్టం ఉంది. అందువల్ల దీని ద్వారా భారత్.. పాకిస్థాన్ నుంచి వస్తున్న మిస్సైళ్లను అడ్డుకుంటోంది. అలాగే.. డ్రోన్లను కూడా అడ్డుకొని నాశనం చేస్తోంది. అందువల్ల పాకిస్థాన్ ఏమీ చెయ్యలేని పరిస్థితి ఉంది. ఇప్పటివరకూ ఎవరికీ ప్రాణ నష్టం కలగలేదనీ, ఎక్కడా ఆస్తి నష్టం జరగలేదని భారత రక్షణ శాఖ స్పష్టం చేసింది. దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపిచ్చారు. భారత్ చేస్తున్న దాడులతో పాకిస్థాన్ ఉలిక్కి పడింది. ముఖ్యంగా పాక్ రాజధాని ఇస్లామాబాదులో జరిపిన దాడులతో అక్కడి సైన్యం అలర్ట్ అయ్యింది. ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ని సురక్షిత ప్రాంతంలోకి తీసుకుపోయింది.



శ్రీహరికోట వద్ద భద్రత సిబ్బంది

## ఇస్రో కేంద్రాల వద్ద హైఅలర్ట్

**శ్రీహరికోట (తడ), మే 9, ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్ ఒకవైపు కొన సాగుతుంటే మరోవైపు భారత్ ఇస్రో కేంద్రాల వద్ద హై అలర్ట్ ప్రకటించింది. పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలోని అన్ని ముఖ్యమైన ఇస్రో కేంద్రాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరుతోపాటు అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట, తిరువనంత పురం, అహ్మదాబాద్ తదితర కేంద్రాల్లో భద్రతదళ సంఖ్యను పెంచారు. ప్రతి కేంద్రంలో ముఖ్యమైన ప్రాంతాల్లో స్కానింగ్, వాహన తనిఖీలు మరింత కట్టుదిట్టం చేశారు. దేశ భద్రతను కాపాడేందుకు కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా ఇస్రో కేంద్రాల వద్ద హైఅలర్ట్ ప్రకటించడంతో అక్కడ పనిచేసే ఉద్యోగులు, శాస్త్రవేత్తలు సైతం అప్రమత్తంగా ఉంటున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌పై తప్పుడు ప్రకటనలు చేసేవారిపై టిజిసిఎస్‌బి సీరియస్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల అడ్డాలను ధ్వంసం చేసేందుకు భారత్ చేబట్టిన ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియాలో తప్పు డు ప్రకటనలు చేసేవారిపై కఠినంగా వ్యవహరించాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) నిర్ణయించింది. పహల్గాం ఉగ్రదాడి తరువాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో గల ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట భారీ సైనిక ఆపరేషన్ చేబట్టడం తెలిసిందే. ఈ ఆప ంషన్ ఇప్పటికీ కొనసాగుతుండడం విదితమే. అయితే ఈ ఆపరేషన్ గురించి కొందరు అదేపనిగా తప్పుడు ప్రకటనలు చేస్తూ వాటిని సోషల్ మీడియాలో పోస్టు లు పెడుతుండడంపై టిజిసిఎస్‌బికి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈ తరహా పనులకు పాల్పడే వారికి టిజిసిఎస్‌బి అధికారులు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై తప్పుడు ప్రకటనలు ఎవరు చేసినా సహించేది లేదని టిజిసిఎస్‌బి అధికారులు పేర్కొన్నారు. ఈ తరహా పోస్టులపై ఎవరివద్ద సమాచారం ఉన్నా వెంటనే 8712672222కు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.

## వాట్సప్‌లో ప్రీమియం చెల్లింపులు ప్రారంభించిన ఎల్ఐసి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** ఆధునికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఎల్ఐసి కృషి చేస్తోంది.ఇందులో భాగంగా వినియోగదారుల ప్రీమియం చెల్లింపుల కోసం వాట్స్ బాట్ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపుల సదుపాయాన్ని శుక్రవారం మేనేజింగ్ డైరక్టర్లు ఎం, జగన్నాథ్,తబల్‌ష్‌పాండే, సత్ పాల్ ,దొరస్వామిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రీమియం చెల్లింపులను ఆన్‌లైన ద్వారా చెల్లించేవారు కూడా ఈ వాట్సప్ సౌకర్యం ద్వారా చెల్లింపుల ద్వారా చేసుకోవచ్చున్నారు. రిజిస్టర్ వినియోగదారులు వాట్సప్ నంబర్ 8976862090 నుంచి ఉపయోగించి ప్రీమియం చెల్లింపులు చేసుకోవచ్చని తెలిపారు.తమ కస్టమర్ పోర్టల్లో 2.2 కోట్ల మంది పాలసీదారులు ఉన్నారని, ఆన్‌లైన్ చెల్లింపుల కోసం ప్రతి రోజు 3 లక్షల మంది కస్టమర్‌లు లాగిన్ అవుతున్నట్లు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న వాట్సప్ ద్వారా పాలసీదారులు తమ చెల్లింపులను ఎక్కడ నుంచైన చెల్లించవచ్చని తెలిపారు.ఈ వాట్సప్ చెల్లింపులతో వినియో గదారల చెల్లింపులో ఎటువంటి సమస్యలు ఉండవన్నారు.వినియోగదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సింధు జలాల వివాదంలో ప్రపంచ బ్యాంకు 'సహాయకుడు' మాత్రమే

### వరల్డ్‌బ్యాంక్ చీఫ్ అజయ్ బంగా

**న్యూఢిల్లీ, మే 9:** సింధుజలాల ఒప్పందం, దరిమిలా జలాలను నిలిపివేత అంశంలో ప్రపంచం జోక్యం చేసుకోలేదని, ఈ బ్యాంక్ పాత్ర కేవలం ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్‌బంగా స్పష్టంచేసారు. ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న బంగా ప్రధానిమోడీతో భేటీ అయ్యారు. యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌నున కలిసారు. భారత్‌పాక్ ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం అత్యంతప్రాధాన్యతను సంత రించుకుంది. సింధు దాని



ఉపనదుల జలాలను పంచుకోడానికి ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌లమధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ పాకిస్థాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ సంతకాలుచేసారు. సింధు ఉపనదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్‌కు హక్కులు వచ్చాయి. వీటి సగటు వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులుగా ఉంది. సింధునదితోపాటు పశ్చిమ ఉపనదులైన జీలం చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు వచ్చాయి. 1960లో కుదిరిన ఈ ఒప్పందం నియమనిబంధనలను సమీక్షించాలని భారత్ డిమాండ్‌చేస్తోంది. అయితే ఇందుకు పాక్ వ్యతిరేకిస్తోంది. తాజాగా ఈ ఒప్పందంపై ప్రపంచ బ్యాంక్ జోక్యంచేసుకుని పరిష్కరిస్తుందన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయని, అయితే ఈ జలాల ఒప్పందంపరంగా ప్రపంచ బ్యాంకు పాత్ర కేవలం ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని స్పష్టం చేసారు.

# పిఓకెను ఇండియా పరంచేస్తే శాశ్వత పరిష్కారం

### దాయాది దేశంపై పోరాటానికి నేను సిద్ధం

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇష్టాగోష్టి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను ఇండియా పరంచేస్తే తప్ప, దాయాది దేశంతో సరిహద్దు, ఉగ్రవాద సమస్యలు వంటివి శాశ్వతంగా పరిష్కారం అవుతాయని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ 'యుద్ధం కొనసాగితే పాకిస్థాన్ పతనం అవుతుంది, మూడవ దేశం ఏదీ కూడా యుద్ధం చేయడానికి ముందుకు రాకపోవచ్చు' అని అభిప్రాయపడ్డారు. ఉగ్రవాద నిర్మూలన కోసం పూర్తిస్థాయి యుద్ధం జరిగి, నా అవసరం అనిపిస్తే పాకిస్థాన్‌పై పోరాడుతా అని తెలిపారు. పాకిస్థాన్ జమ్మూపై చేసిన దాడికి ఇండియన్ ఆర్మీ ప్రతిదాడి చేయడం సరైన చర్యగా ఆయన అభివర్ణించారు. గత నెల 22న పాకిస్థాన్ ప్రేరేపిత చర్య చాలా దుర్మార్గం.

మతం పేరు అడిగి చంపడం ఈ ఘటనపై కశ్మీర్‌తో సహా దేశమంతా ఏకతాటిపైకి వచ్చి ఖండించారు. టిఆర్ఎఫ్ అనేది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని ఆయన వివరించారు. పాకిస్థాన్ నిర్వాకానికి బుద్ధి చెప్పడం సరైన చర్య అని, ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాలు, కామికసేన్ డ్రోన్‌లు పని చేశాయి. భారత్ సరి హద్దు నుంచే రాఫెల్ యుద్ధ విమానాలు పని చేశాయి. నేను 16 యేళ్లకే డిఫెన్స్ లోకి వెళ్లాను, అని తన బాల్యాన్ని ఉత్తమ్ గుర్తుచేసుకొన్నారు. 1982లో మిగ్ 21 ఫైటర్ ఫైలెట్‌గా పని చేశానని గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత మిగ్ 23 అత్యాధునిక ఫ్లైట్‌కు కూడా పని చేశా. అది శబ్ద వేగానికి 2.5 రేట్లు ఎక్కువ వేగంతో దూసుకెళ్తుంది. ఉత్తర్ లే, శ్రీనగర్, అమృత్‌సర్‌లో పని చేశానని తన సర్వీసు విశేషాలు మీడియాకు వివరించారు. చాలా చిన్న వయస్సులో 20 యేళ్లకే ఫైటర్ ఫైలెట్‌గా పని చేశానని అన్నారు.

# సాంబా జిల్లాలో ఏడుగురు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, మే 9:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెల కొంది. ఈ ఆపరేషన్ తర్వాత పాక్ కూడా ప్రతీకార చర్యలను స్టార్ట్ చేసింది. భారత్‌పాక్ సరిహద్దులోని నియంత్రణ రేఖ వెంబడి పాక్ పంపిన 50కి పైగా డ్రోన్లను భారత సైన్యం కూల్చి వేసింది. అయితే ఈ తరుణంలో శుక్రవారం తెల్లవారుజామున కొందరు పాక్ ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించినట్టు తెలుస్తోంది. సాంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఏడుగురు ఉగ్రవాదులను బీఎస్ఎఫ్ బలగాలు కాల్చి చంపినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఏడుగురు ఉగ్రవాదులకు జైష్‌ఎమొహమ్మద్ (జెఎం) తో సంబంధం ఉన్నట్లు భద్రతా బలగాలు చెపుతున్నాయి.

గురువారం అర్ధరాత్రి రాత్రి ప్రాంతంలో సాంబా సరిహద్దు సమీపంలో అనుమానాస్పద కదలికలను గుర్తించిన బీఎస్ఎఫ్ దళాలు ఈ చర్యను ప్రారంభిచినట్టు సమా చారం. ఇక శుక్రవారం తెల్లవారు జామున జమ్మూ కశ్మీర్ లోని సాంబా జిల్లాలో ఉన్న అంతర్జాతీయ సరి హద్దు వద్ద ఉగ్రవాదలు చొరబాటు ప్రయ త్నాన్ని భగ్నం చేసి.. ఏడుగురు ఉగ్రవాదులను హత మార్చినట్టు బిఎస్ఎఫ్ తన ఎక్స్ ఖాతాలో



తెలిపింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది.

గురువారం జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లోని భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుకొని పాకిస్తాన్ చేసిన దాడులను భారత సైన్యం తిప్పికొట్టింది. పాకిస్తాన్ నుంచి భారత్‌లోకి దూసుకొచ్చిన సుమారు 50పైగా డ్రోన్లను భారత సైన్యం ధ్వంసం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడుదు జరిపింది. ఈ దాడిలో సుమారు 100 మంది వరకు ఉగ్రవాదులు చనిపోయారు. ఈ దాడి జరిగిన రెండ్రోజుల తర్వాత.. ఈ ఉగ్రవాద చొరబాటు చర్య జరిగినట్టు తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, పుణ్యక్షేత్రాల వద్ద భద్రత పెంపు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి తరువాత పాక్‌లోని టెర్రరిస్టుల అడ్డాలపై దాడులకు భారత్ చేబట్టిన సైనిక ఆపరేషన్ సిందూర్ తదనం తర పరిణామాల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద భద్రతను పటిష్టం చేశారు. ఆపరేష న్ సిందూర్ తరువాత పాకిస్తాన్ సరిహద్దులోని భారత సైనిక స్థావరాలు, విమానాశ్రయాలు, సమీప గ్రామాలను లక్ష్యం చేసుకుని దాడులకు పాల్పడుతుండడం తో ముందు జాగ్రత్త చర్యగా దేశ వ్యాప్తంగా ప్రముఖ నగరాలను కేంద్ర హోం శాఖ అప్రమత్తం చేసింది. కేంద్రం అప్రమత్తం చేసిన నగరాలలో తెలుగు రాష్ట్రాల కు చెందినవి కొన్ని వుండడం గమనార్హం. పాక్ సైనికులకు వెన్నుదన్నుగా ఆ దేశం మద్దతు వున్న ఉగ్రవాదులు దాడులకు పాల్పడే వీలుండ డంతో తెలుగు రాష్ట్రాలలోని బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ప్రము ఖ పుణ్య క్షేత్రాల వద్ద భద్రతను పెంచారు. వాస్తవానికి బస్ స్టేషన్లతోపాటు రైల్వే స్టేషన్లు, విమా నాశ్రయాలు, ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉగ్రవాదులు చాలాకాలం క్రితమే టార్గెట్ చేయడం తెలిసిందే. ఎపి విషయం అలావుంచితే తెలంగాణలోని హైదరాబాద్‌లో పలు మార్లు ఉగ్రదాడులు జరిగిన దాఖలాలు న్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలపై ఉగ్ర వాదులు పలుమార్లు రెక్కీ నిర్వహించిన ఉదం తాలు కూడా వున్నాయి. ఆపరేషన్ సిందూర్ తద నంతర పరిణామాల తరువాత పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు రెచ్చిపోకుండా వుండేందుకు ఇప్పటికే తనిఖీలు చేబట్టిన తెలుగు రాష్ట్రాల పోలీసులు కీలక ప్రాంతాలలో బందోబస్తు పెంచారు. హైదరా బాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయంతో పాటు బేగంపేట్ విమా నాశ్రయం, ఎపిలోని విజయవాడ, వైజాగ్, తిరుపతి విమా నాశ్రయాల వద్ద భద్రతను పెంచారు. ఇక్కడ భద్ర తను ఆయా ప్రాంతాల పోలీసు ఉన్నతా ధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ విమానా శ్రయాల వద్ద సందర్శకుల అనుమతిని కొద్దిరోజుల పాటు రద్దు చేశారు. ప్రయాణీకులు రాకపోకలు సాగించే మార్గాల వద్ద తనిఖీలు ము మ్మరం చేశారు. పేలుడు పదార్థాలను కను గొనేందుకు జాగిలాలను వాడుతున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బ స్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలోనూ ఇదే పద్దతిని అనుసరిస్తున్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో హైఅలర్ట్

### బాంబు బెదరింపు.. క్షుణ్ణంగా తనిఖీలు చేసిన సెక్యూరిటీ అధికారులు

**హైదరాబాద్ (శంషాబాద్) మే 9, ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు హైఅలర్ట్ ప్రకటించారు. మరోవైపు ఎయిర్ పోర్టులో బాంబు అమర్చినట్లు శుక్రవారం మెయిల్ ద్వారా దుండగులు బెదరింపులకు పాల్పడ్డారు. దీనితో అప్రమత్తమైన ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ సిబ్బంది. అధికారులు అప్రమత్తం అయ్యారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయంలో అడుగడుగునా తనిఖీలు నిర్వహించి, అది ఫేక్ బెదరింపు కాల్ అని నిర్ధారించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి సంఘటన అనం తరం భారత్, పాకిస్థాన్ సరిహద్దులో నెలకొన్న ఉద్రిక్తత దృష్ట్యా అన్ని విమా నాశ్రయాల్లో హై అలర్ట్ ప్రకటించారు. దీంతో శంషా బాద్ ఎయిర్ పోర్టులో సైతం హైఅలర్ట్ ప్రక టించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. విమానాల్లో ప్రయా ణించే ప్రయాణికులు తమకు నిర్దేశించిన సమయం కన్నా 3 గంటల ముందు రావాలని సూచించారు.

# పాక్‌కు ఐఎంఎఫ్ రుణం వద్దు

### యుకె విదేశాంగ మంత్రి డేవిడ్ ల్యామితో చర్చలు జరిపిన జైశంకర్

**న్యూఢిల్లీ, మే 9:** ఆపరేషన్ సిందూర్ జోరుగా జరుగుతున్న వేళ కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ యూకె ఫారెన్ మినిస్టర్ డేవిడ్ ల్యామితో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో భారత్ తరఫున ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్ హాజరయ్యారు. ఉగ్రవాదాన్ని పాక్ పెంచి పోషిస్తున్న నేపథ్యంలో దానికి నిధులు ఇవ్వడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు ఆ దేశం టెర్రరిజాన్ని వదులుకోవడానికి కూడా అంత సానుకూలంగా లేదని భారత్ చెబుతోంది. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి, దానికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తదితర విషయాలు బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చకు వచ్చాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను



ఉపసంహరింపచేయాలని ఎంపిలు తమ ప్రభుత్వానికి సూచించారు. సమస్యలను సంప్రదిం పులు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ హమిష్ ఫాక్నర్ పార్లమెంటులో చర్చను ప్రారంభించారు. రెండు దేశాలూ సంయమనం పాటించాలని కోరారు. భారత్, పాక్‌లతో బ్రిటన్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, తాము పహల్గాం ఉగ్రదాడిని నిర్ద్వంద్వంగా ఖండించామని ఫాక్నర్ గుర్తు చేశారు. మరోవైపు దౌత్యపరంగా పాక్‌ను ఎదుర్కోవడానికి భారత్ అన్ని యత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పై అమెరికా సహా మిత్రదేశాలకూ తాజా పరిస్థితిని వివరించింది. నిన్న రాత్రి కూడా కేంద్ర మంత్రి ఎస్.జైశంకర్‌తో అమెరికా సహ మిత్రదేశాలకు తాజా పరిస్థితిని వివరించింది. నిన్న రాత్రి కూడా కేంద్ర మంత్రి ఎస్‌జైశంకర్‌తో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో ఫోన్‌లో చర్చించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదాన్ని సహించబోమని ఆయన పేర్కొన్నారు.

# అన్ని దౌత్యమార్గాలను అన్వేషించాల్సిందే



### ప్రధాని షెహబాజ్‌కు సర్దిచెపుతున్న నవాజ్‌షరీఫ్

**ఇస్లామాబాద్, మే 9:** హహల్గాం ఉగ్రదాడి, ఇందుకు ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయంతో తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులపై పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్పందించారు. ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడడానికి దౌత్య మార్గాలను అన్వేషించాలని తన సోదరుడు, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్‌కు సూచించినట్టు పాక్‌పత్రికలు కథనాలు ప్రచురిం చాయి. మోడీ పేరు కూడా పలకని భయస్తుడు ప్రధాని షెహబాజ్.. ఎంపీ షాహిద్ విమర్శ సింధు జలాల ఒప్పందాన్ని ఇండియా రద్దు చేసిన నేపథ్యంలో తన సోదరుడికి సహకరించేందుకు నవాజ్ షరీఫ్ ఇటీవల లండన్ నుంచి పాకిస్థాన్‌కు చేరుకు న్నారు. పీఎంఎల్ఎన్ సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని దౌత్యమార్గాలను ఉపయో గించుకుని ఇరు అణ్వాయుధ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరిం చాలని, ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడవద్దని షెహబాద్‌ను నవాజ్ కోరినట్టు తెలుస్తోంది. నవాజ్ షరీఫ్ 2023లో భారత్‌తో సత్సంబంధాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్గిల్ యుద్ధానంతరం ఆయన పదవీచ్యుతుడయ్యారు. కార్గిల్ యుద్ధాన్ని తాను వ్యతిరేకించడం వల్లే తనను పదవి నుంచి తప్పిం చారంటూ అప్పట్లో ఆయన వ్యాఖ్యానించారు. పీఎంఎల్ పనితీరు ఎప్పుడూ బాగానే ఉందని, అయితే ప్రతిసారి పదవీచ్యుతిని ఎదుర్కోవలసి వచ్చిందని అన్నారు. 1993, 1999లో మా ప్రభుత్వాన్ని ఎందుకు కూల్చేసారో తెలుసుకో కోవాలనుకుంటున్నారు. కార్గిల్ యుద్ధాన్ని వ్యతిరేకించడమే అందుకు కారణమా అని నవాజ్ ప్రశ్నించారు. 1999 అక్టోబర్‌లో తిరుగు బాటుతో ఆయన ప్రభుత్వం కుప్పకూలింది. 1999లో ఇండియాతో ఒప్పందాన్ని పాకిస్థాన్ ఉల్లంఘించిందని కూడా నవాజ్ గత ఏడాది అంగీకరించారు. 1998 మే 29న పాకిస్థాన్ 5 అణుపరీక్షలు నిర్వహించిందని, ఆ తర్వాత వాజ్‌పేయి ఇక్కడకు రావడం, తమతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని అన్నారు. కానీ, ఆ ఒప్పందాన్ని తాము ఉల్లంఘించామని, అది తమ తప్పిదమేనని అంగీకరించారు. లాహోర్ డిక్లరేషన్ పేరుతో 1999 ఫిబ్రవరి 21న వాజ్‌పేయి, నవాజ్ షరీఫ్ సంతకాలు చేశారు. ఇండియా, పాకిస్థాన్ మధ్య శాంతి, సుస్థిరతను పెంచేందుకు జరిగిన ఒప్పందం ఇది. అయితే, ఒప్పందం జరిగిన కొద్ది కాలానికే పాక్ బలగాలు జమ్మూకశ్మీర్‌లోని కార్గిల్‌లో చొరబడటంతో కార్గిల్ యుద్ధానికి దారితీసింది.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL- II**
**AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**
**O. A. No. 105 of 2025**

Between :
Axis Bank Ltd., .... Applicant ..
And
Mr. Molugu Raveender ........Defendants .

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
Mr. Molugu Raveender, S/o. M Lingaiah Aged about 44 years , Occ : Business R/o. H. No. 8-30/S/45/6/3, Rajashekar Colony Ghatkesar, Hyderabad -500092
Also at:
Mr. Molugu Raveender C/o. S V Papers Office at 1-8-538, Beside Union Bank Lane Chikkadpally, Hyderabad - 500020 .........Defendants .

Please take the summons in the above O.A.No.105/2025 filed by the applicant for recovery of money of Rs.26,82,420/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to **15/07/2025.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and I or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **15/07/2025 -at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined -in your absence.
Given Under my hand and, seal of this Tribunal on this day **01st of May, 2025.**

(By order of the Court)
Signature of the Officer
Authorised to issue Summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II**
**AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**
**O. A. No. 115 of 2025**

Between :
Axis Bank Ltd., ... Applicant ..
And
M/s. Mech Drill Equipments & Anr .........Defendants ...

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. M/s. Mech Drill Equipmefits Rep. by its Managing Partner Mr. J Sudheer Reddy # Plot No. 155, Phase - 2, Cherlapally, Medchal Malkajgiri, Hyderabad - 500051
2. Mr. Jangam Sudheer Reddy S/o. Mahender Reddy Aged About 40 Years, Occ : Business, R/o. Flat No. 302, H. No.7-59/10, Shubodaya Anest Apts, Ravinder Nagar Colony, Habsiguda, Hyderabad - 500007
Also at : Mr. Jangam Sudheer Reddy C/o. Flat No. 505, 5th Floor, A- Block, Modi Paramount, Avenue Shilpa, Nagaram, Hyderabad - 500083 . .....Defendant/s

Please take the summons in the above O.A. No.115/2025 filed by the applicant for recovery of money of Rs.43,04,726/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to **15/07/2025"**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and I or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **15/07/2025 -at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined -in your absence.
Given Under my hand and, seal of this Tribunal on this day **01st of May, 2025.**

(By order of the Court)
Signature of the Officer
Authorised to issue Summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II**
**AT: TRIVENI COMPLEX,**
**1st FLOOR, ABIDS, HYDERABAD**
**O. A. No. 116 of 2025**

Between :
Axis Bank Ltd., ...Applicant ..
And
M/s. Krithika Infra Developers & Anr ....Defendants .

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

**To, 1. M/s. Krithika Infra Developers Rep. by its Managing Partners Mr. Dumavat Srikanth & Mrs. Bhukya Radha** # Door No. 314, 3rd Floor, LPT Market, Near Bus Stop, L B Nagar, Hyderabad - 500070 (Defendant No.1). ...Defendant/s

Please take the summons in the above O.A. No. 116/2025 filed by the applicant for recovery of money of **Rs.69,33,894/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to **15/07/2025.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and I or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **15/07/2025 -at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined -in your absence.
Given Under my hand and, seal of this Tribunal on this day **01st of May, 2025.**

(By order of the Court)
Signature of the Officer
Authorised to issue Summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II**
**AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**
**O. A. No. 169 of 2025**

Between :
Axis Bank Ltd., ... Applicant
And
Mr. Thippani Rajesh & Anr ... Defendants .

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To, 1. Mr. Thippani Rajesh S/o. Rajamallu, Aged about 53 years , Occ : Business R/o. H. No.5-37/7, 1st Floor, Plot No. 53, Road No. 9, KPR Coony, Manikonda, Hyderabad-500089
2. Mrs. Thippani Laxmi W/o. Thippani Rajesh Aged About 41 Years, Occ: Housewife, R/o. H. No.5-37/7, 1st Floor, Plot No. 53, Road No. 9, KPR Colony, Manikonda, Hyderabad - 500089 ...Defendant/s

Please take the summons in the above O.A. No. 169/2025 filed by the applicant for recovery of money of Rs.68,32,997/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 15/07/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and I or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **15/07/2025 -at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined -in your absence.
Given Under my hand and, seal of this Tribunal on this day **01st of May, 2025.**

(By order of the Court)
Signature of the Officer
Authorised to issue Summons

వార్త

తమకు తెలినిదాని తెలుసనే విధంగా వ్యవహరించేవారు తమకు తెలిసిన విషయాల్ని గురించి కూడా తెలినివారుగా పరిగణించబడతారు.

-తిరువళ్లువర్

# సముచిత నిర్ణయం

న్యాయవ్యవస్థకు చెదలు పట్టున్నాయని సందేహం వచ్చినప్పుడల్లా దాని మానమర్యాదలు కాపాడాల్సిన బాధ్యత ఆ వ్యవస్థ అత్యున్నత నిర్వాహకుల మీదనే ఉంటుంది. ఈ మధ్యనే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో పెద్దఎత్తున కరెన్సీ కట్టలు తగులబడిఉండగా పోలీసులకు చిక్కాయి.అది జరిగిన వెంటనే ఆ జడ్జి దోషమెంత? అంత పెద్ద మొత్తంలో అంత డబ్బు ఆయన ఇంట్లోకి ఎలా వచ్చింది? ఎక్కడి నుంచి వచ్చింది? అన్న అంశాలపై దేశమంతటా చర్చనీయాంశమైనా సదరు న్యాయమూర్తిని సస్పెండ్ చేయకుండా కేవలంఅలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయడం పట్ల ఎన్నో అనుమానాలు వ్యక్తమయ్యాయి. సందేహ లబ్ధి కింద సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా వెంటనే తీసుకున్న నిర్ణయాలపై అలహాబాద్ హైకోర్టు బార్‌అసోసియేషన్ సభ్యులు స్పందిస్తూ ఆ బదిలీపై విమర్శలు కూడాచేశారు. తమ హైకోర్టు ఏమీ 'చెత్త బుట్ట' కాదని యశ్వంత్‌వర్మను తమ హైకోర్టుకు పంపవద్దని నిరసన వ్యక్తం చేశారు. అయినా వర్మ అలహాబాద్ హైకోర్టులోనే పనిచేయాల్సి వచ్చింది.ఇలాంటి న్యాయమూర్తులు తమకు వద్దనే వద్దంటూ బార్ అసోసియేషన్ సుప్రీం కొలీజియానికి అభ్యర్థన పంపుకున్న విషయం విదితమే.తాజాగా జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన నగదు కట్టలు అభియోగాలను సుప్రీంకోర్టు కమిటీ ధృవీకరించగా సుప్రీం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా కోరగా దాన్ని వర్మ తిరస్కరించినట్లు సమాచారం. ఈ యేడాది మార్చి 14న వర్మ అధికారిక నివాసంలో అగ్ని ప్రమాదంలో భారీ ఎత్తున నగదు కట్టలు బయటపడ్డాయి. కొందరు బయట వ్యక్తులు అగ్ని మాపక ప్రమాదాన్ని నిరోధించే ప్రయత్నంలో కాలుతున్న నోట్ల కట్టలుకనపడగా పోలీసులకు సమాచారం అందించారు. ఈ అంశంపై ఆదిలోనే సీరియస్ నిర్ణయమేమీ తీసుకోకపోవడం విమర్శలకు గురైనా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నిదానించి ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు, జస్టిస్ అనుశివరామన్‌లతో కమిటీ నియమించింది. 50 మంది సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేసిన అనంతరం న్యాయమూర్తిపై వచ్చిన అభియోగాలను నిర్ధారిస్తూ నివేదిక సమర్పించింది. తనపై వచ్చిన ఆరోపణలను వర్మ ఖండిస్తూనే ఉన్నారు. అభియోగాల నేపథ్యంలో బదిలీ చేసినప్పటికీ వర్మకు బాధ్యతలే కేటాయించలేదు. కాగా కమిటీ నివేదికతోపాటు న్యాయమూర్తి వర్మ సమాధానాన్ని జతపరచి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పంపారు. ఈ అంశంలో ఒక విధానాన్ని అనుసరించడం ద్వారా ప్రధాన న్యాయమూర్తి న్యాయవ్యవస్థ ప్రతిష్టను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు విశదం. నివేదిక తర్వాత సిజెఐ జస్టిస్ యశ్వంత్ వర్మను రాజీనామా కోరగా ఆయన తిరస్కరించారు. నిజానికి చెప్పాలంటే యశ్వంత్‌వర్మ ఉదంతం తర్వాతనే ఒక్కసారిగా హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తిపాస్తుల వివరాలను స్వచ్ఛందంగా సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో నెలరోజుల్లోగా పొందుపరచాలని సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ సమావేశంలో తీర్మానించింది.అంటే విశ్వసనీయత, పారదర్శకతతో కూడిన న్యాయవ్యవస్థను రూపొందించాలన్న తపన నేపథ్యంలోనే ఇదంతా జరిగింది. న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి ప్రక్రియ అంతకు ముందే ఉన్నా మళ్లీ ఆ వెబ్‌సైట్ పునరాగమనం సంతోషదాయకమే.కాగా రెండు రోజుల క్రితమే ఈ మేరకు న్యాయమూర్తులందరూ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరాలు పొందుపరిచారు. రాబడి కన్నా ఆస్తులు ఎక్కువగా ఉన్న సందర్భాల్లో ఇతర ఉద్యోగుల వలె న్యాయమూర్తులు కూడా సంబంధిత విచారణలను ఎదుర్కోవల్సిందే. యశ్వంత్ వర్మ ఇంట్లో కి ఆ నగదు కట్టలు ప్రత్యక్షం వెనుక ప్రస్తుతంమనముందు ఎలాంటి సమాధానాలూ లేకున్నా, సాక్షాత్తూ, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి తాను పరిశీలించిన అంశాలను అవిశ్వాస తీర్మాన ప్రక్రియ కోసం రాష్ట్రపతి, ప్రధానికి ఇచ్చారంటే జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటిలోని నోట్ల కట్టల లోగుట్టు సభ్య సమాజానికి తెలియాల్సిందే. అవి అవిశ్వాస తొలగింపు ప్రక్రియలో కానీ తెలిసే అవకాశం లేదు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య మూలస్తంభాలుగా చెప్పబడే వాటిలో ఒక విశిష్టస్థానంలో ఉంది కనుక అందులోని భాగస్వాములంతా చట్ట,న్యాయ పరిధిలో వ్యవహరించాల్సిందే. లేదంటే వారి మీద ఇలాంటి అభియోగాలే వస్తాయి.వాటిని ఎంతటివారైనా ముందుకొచ్చి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిందే. ఇలాంటి అభియోగాలు వచ్చిన సందర్భాలలో న్యాయమూర్తిగా వైదొలగాలని, లేక స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడం, ఇవేమీ కానప్పుడు అవిశ్వాస తీర్మాన ప్రక్రియ ఒక్కటే శరణ్యమని న్యాయవ్యవస్థ విధి విధానాలు చెబుతున్నాయి. ఇంతక్రితం ఇలాంటివి మూడు సందర్భాల్లో న్యాయమూర్తులు తొలగింపు కోసం అభిశంసన తీర్మానాలు చేపట్టబడినవి. దేశంలో అభిశంసనను ఎదు ర్కొన్న తొలి న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్రా సేన్ కోర్టు రిసీవర్ హోదాలో రూ.33.22 లక్షల దుర్వినియోగం చేశారన్న కమిటీ నివేదికపై అభిశంసన తీర్మానాన్ని ఎదు ర్కొన్నారు. ప్రక్రియ పూర్తికాకుండానే రాజీనామా చేశారు. ఆదాయ వనరులకు మించి ఆస్తుల కూడబెట్టారన్న అభియోగాలపై పి.డి. దినకరన్ 2011లో అభిశంసన ప్రక్రియకు ముందే రాజీనామా చేశారు. 1993లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామస్వామిని ఆర్థిక అక్ర మాలకు పాల్పడ్డారు. ఆరోపణలపై ఆయనను దోషిగా తేల్చారు.అయితే తీర్మానం విఫలమైంది. తర్వాత న్యాయమూర్తిగా కొనసాగారు. వాస్తవాలు బయటకు పూర్తిస్థాయిలో రాకపోవడంతో పరువు దక్కింది.

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తర్వాత తరంవారే ప్రతిభను గౌరవిస్తారు.



కోల్టన్

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే కానీ భయపడి ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### సంయమనం పాటించాలి

వివాహమైన హిందూ స్త్రీలకు సౌభాగ్య చిహ్నమైన నుదుటి మీది కుంకుమరేఖ కనుమరుగయితే జీవితం సముద్రమే. సమాజంలో అందరిలా తలెత్తుకు తిరగలేని పరిస్థితి అది. పెహల్గామ్ దాడిలో ఉగ్రవాదుల ఉన్మాద దాడిలో భర్తలను కోల్పోయిన వారిని పేపర్లలో, టి.వి.లలో చూస్తుంటే హృదయం ద్రవించక మానదు. వీరి సున్నిత హృదయా వేదన ఆపరేషన్ సింధూరమై ఉగ్రమూకలపై అగ్నివర్షం కురిపించి దాదాపు వందమందిని హతమార్చింది మన భారతదేశం. ఈదాడి కేవలం పాక్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలపై మాత్రమే విరుచుకుపడింది.సంయమనం పాటించమనే అమెరికా తమ దేశంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు ఈ సంయమనం పాటించగలి గిందా? గాయమైన వాడికేబాధఏమిటో తెలుస్తుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పాక్‌కు బుద్ధి చెప్పాలి

యుద్ధంచేయవలసిన అవసరం వచ్చినప్పుడు, గెలుస్తామా? ఓడిపోతామా? అని నిశ్చయించుకొని యుద్ధంలోకి దిగరు అనివార్యమైతేనే యుద్ధంలోకి దిగుతారు. యుద్ధం తర్వాత జరిగేది సంధి మాత్రమే. ఆ సంధి ముందుగా చేసుకుంటే యుద్ధం అనివార్యం అవుతుంది.కాశ్మీర్ విషయంలో చూస్తే ఆర్టికల్ 370రద్దుతో పాక్‌ఆక్రమిత కాశ్మీరుతోపాటు కాశ్మీరు అంతా కూడా ఒక సుందరమైన పర్యాటక రంగంగా తీర్చిదిద్ది భారతదేశానికి పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పరిపుష్టి చేకూర్చాలని ప్రధాని మోడీ భావించారు. వారి ఆలోచనలు నూటికి నూరు శాతం నిజం. వారు చేసిన అకృత్యానికి భారతదేశం పాకిస్థాన్ కి బుద్ధి చెప్పవలసి వచ్చింది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### రైళ్ల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి గుంతకల్లు మార్గంలో పగటిపూట చాలా తక్కువసంఖ్యలో రైళ్లునడుస్తున్నాయి. ఈ మార్గంలో ఎక్కువ రైళ్లు నడపవలసిన అవసరం ఉంది. చాలా మంది తరచు తమ పనుల నిమిత్తం విజయవాడకు వెళుతూ ఉంటారు. కావున అధిక రైళ్లు ఈ మార్గంలో నడపాలి. అలాగే పగటిపూట విజయవాడ నుంచి గుంతకల్లుకు ఎక్కువ సంఖ్య రైళ్లు నడుపుటకు చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం అరకొర రైళ్లు నడుపుతున్నారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### మ్యాన్‌హోల్స్ మూతలు పెట్టాలి

దేశంలో అత్యధిక వేగవంతంగా విస్తరిస్తూ ఎన్నో రంగాల్లో ఉపాధి కల్పిస్తున్న నగరాల్లో హైదరాబాద్ ముందు ఉందని చెప్పడంలో అతిశయోక్తికాదు. ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో హైద్రాబాద్ నగరానికి వలసలు పెరిగి జనాభా పెరిగింది. జనాభా తగ్గట్టుగా గృహ వసతి లేక చాలా చోట్ల ఇరుకు గృహాల్లో నివసిస్తున్నారు. ఈ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ జనాభాకు తగినట్లుగా నిర్మించుకోవలసివస్తోంది. నిజాం పాలనలో ఎన్నో తోటలు ఉండి పచ్చని ప్రదేశాలు కలిగిన ఉన్న నగరంగా ప్రసిద్ధిగాంచింది. కొద్దీ పాటి చిరువానకే ప్రజలు తల్లడిల్లుతున్నారు. పల్లపు ప్రాంతాల్లో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం,మురికి కాల్వలమ్యాన్‌హోల్ మూత లూ లేకపోవడంవలన చాలామంది కొట్టుకొనిపోవడం జరిగింది.కావున వర్షాకాలంరాక ముందే డ్రైనేజీలో పూడికతీసి, నీరుత్వరగా వెళ్లిపోయే విధంగా చర్యలు చేబడుతూ, మ్యాన్‌హోల్ మూతలూ ఉంచాలి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### వికలాంగులకు సౌకర్యాలు కల్పించాలి

విద్యాసంస్థలలోని వికలాంగులైన విద్యార్థుల యొక్క మరియు టీచింగ్ స్టాఫ్ అయినాటీచర్స్ మరియు లెక్చరర్స్ సమస్యలను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కొన్నింటికి మినహాయింపులు ఇవ్వాలి. మరికొన్నింటికీ సౌకర్యాలు కల్పించాలి. వికలాంగులైన విద్యార్థులు చదువుకోవడానికి మామూలు విద్యార్థులతో పోటీ పడలేరు. జ్ఞాపకశక్తి తక్కువగా ఉంటుంది.వీరు పరీక్షలు రాయడానికి అరగంట సమయం అధికంగాఉంటుంది. వికలాంగులైన టీచింగ్ స్టాఫ్ రవాణా సౌకర్యాలతో సమయపాలన కొంత వేసులుబాటు ఇవ్వాలి. అంధులు టీచర్ లెక్చరర్స్‌ను చిన్న అక్షరాలు చూడలేరు. విద్యార్థుల సహకారం చాలా అవసరం. రిజల్ట్ కారణంగా కొంతమంది వికలాంగులైన టీచింగ్ స్టాఫ్ పై వివక్షత చూపుతున్నారు. షోకోజ్ నోటీసులు ఇస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

### ఉపాధి హామీని కొనసాగించాలి

ఉపాధి హామీపథకంలో భూమి అభివృద్ధి కార్యక్రమాన్ని కొనసాగించాలి. ఈ పనిని కొనసాగించడం వల్ల ఎక్కువ మందికి ఉపాధి హామీ పని దొరికే అవకాశం ఉంది. సాగు యోగ్యంగా తయారు అయిన తరువాత రైతులు భూమిలో పంటలు వేసుకుంటారు అటు తరవాత కూలీలకు కూడా పని దొరుకుతుంది. ఇంత బృహత్తరమైన పనిని చేయగలిగే పనుల జాబితా నుండి తీసివేయడం దుర్మార్గం.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉరితాడుగా మారుతున్న ఉపాధి

**ప్రజాస్వామ్య పద్ధతిలో రైతులతో ఎన్నిక కావాల్సిన మార్కెట్ పాలక మండళ్లలో నామినేషన్ పద్ధతిల్లో నింపుతున్నారు. కొందరు రాజకీయ నాయకులకు పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. దీంతో అవి రైతుల అభ్యున్నతి కంటే వ్యాపారుల, దళారుల సంక్షేమానికి ఎక్కువ ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేము. ఇలాంటి సమస్యలెన్నో వ్యవసాయమే జీవనాధారంగా బతుకీడుస్తున్న అన్నదాతలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. చివరగా ఒక్కమాట ఎన్ని పథకాలు పెట్టినా సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా, మనిషి బతకడానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన పంటలు అన్నదాతల 'చెమట'పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు.**

దామెర్ల సాయిబాబ

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాత కాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లోఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని వారి అభ్యున్నతికి ఏమి చేయడానికి అయినా వెనుకాడమని రాజకీయ పార్టీల నేతలు ఎంతగా చెబుతున్నా రైతులకు చేయూత నిచ్చేందుకు ఎన్ని కార్యక్రమాలు చేపడుతున్నా వ్యవసాయదారుల పరిస్థితి ఏమాత్రం మారడం లేదు. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటి మానవుడు చేస్తున్న దోపిడీ, మోసాలతో రోజురోజుకు అన్నదాతలు కృంగిపోతున్నారు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నీ కష్టనష్టాలే. పంటల సాగులో పడుతున్న కష్టాల మాట అటుంచి పండించిన పంటలను అమ్ముకోవడంలో కూడా రైతులకు గగనమైపోతున్నది. ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని, ఉత్పత్తులు ఇంటికి చేరితే, 'హమ్మయ్య' అనుకునే రైతులు నేడు అవి అమ్ముకోవడం కాదు కదా చివరికి డబ్బులు చేతికి వచ్చేవరకు ఎన్నో ఇబ్బందుల పాలవుతున్నారు. వాణిజ్యపంటల సాగు ఒక జూదంలా మారిపోయింది. ఈ రాష్ట్రం, ఆ రాష్ట్రం అని కాదు అన్నిరాష్ట్రాల్లోనూ రైతుల పరిస్థితి ఇందుకు విరుద్ధంగా లేదు. అటు ఆర్థికంగానూ, మానసికంగానూ కృంగిపోతున్నారు.విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురుదెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురు దెబ్బతగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశవ్యాప్తంగా రైతులు ఆత్మాభిమానాన్ని చంపుకోలేక తమను ఆదుకునేవారు లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరమార్గం కానరాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు వేలసంఖ్యలో ఆహుతైపోతున్నారు.ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. గత రెండు నెలలుగా తెలుగు రాష్ట్రాలను వదలని వర్షాలు రైతులకు కడగండ్లు తెస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణం కొనసాగుతున్నది. ఒకపక్క మధ్యాహ్నం వరకు తీవ్ర ఎండలతో హాడలెత్తించే వాతావరణం, ఆ తర్వాత సాయంత్రానికి ఈదురుగాలులు, వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో వడగండ్ల వానలు కూడా బీభత్సం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా వరి రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కోట్లాది రూపాయలు విలువచేసే ఆరబోసిన ధాన్యం తడిసిముద్దయిపోతున్నది. ధాన్యం ఆరబోసిన రైతులు సాయంత్రం అవుతున్నదంటే గుండెల్లో దడ మొదలవుతున్నది.తెల్లవారేలోపు ఏ క్షణాన వరుణదేవుడు తన ప్రతాపాన్ని చూపుతాడోననే భయం అన్నదాతలకు కంటి మీద కునుకులేకుండాచేస్తున్నది. మరోకపక్క లారీల కొరత. సంచుల కొరత, ఎప్పుడు కాంటా (తూకం) పెడతారో తెలియని పరిస్థితుల్లో రైతులు పడుతున్న వేదన వర్ణనాతీతం. తడిసిన ధాన్యాన్ని ఆరబోయడం సమస్యగా మారుతున్నది. ఇతర సదుపాయాల మాట దేవుడెరుగు. కనీసం మార్కెట్‌కు తెచ్చిన ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడేందుకు టార్పాలిన్‌లను కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఉంది. ఆరు

ఒక్క మాట

గాలం కష్టం చేసి అంతా తయారు చేసుకొని ధాన్యాన్ని మార్కెట్‌లో అమ్మకానికి కుప్పపోస్తే వర్షానికి అది కంటి ముందే నీటిపాలవుతుంటే తట్టుకోలేకపోతున్నారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని సకాలంలో ధాన్యాన్ని కొనాలని ప్రభుత్వం ఆదేశాలుఇస్తున్నా రకరకాల కారణాలతో పనులు కావడం లేదు. ఒకటి,రెండు రోజులు కాదు. ఇరవై, ముప్పై రోజులు కల్లాల్లో ధాన్యం ఆరబోసి కాపలాగాస్తున్న రైతులున్నారు. ఇక పెనుగాలులతోపాటు కురుస్తున్న అకాల వర్షాల దాటికి మొక్కజొన్న, బొప్పాయి, అరటి, మామిడి తదితర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ప్రధానంగా మామిడి, వరి రైతులకు కోలుకోలేని దెబ్బతగిలిందనే చెప్పొచ్చు. మండువేసవిలో కురుస్తున్న ఈ వర్షాల్లో మొన్న ఆదివారం ఒక్కరోజే ఆంధ్రప్రదేశ్‌లో ఏడుగురు రైతులు పిడుగుపాటుతో మరణించారు. ఇక ఉల్లిరైతుల పరిస్థితి గందరగోళంగా ఉంది. అహర్నిశలు కష్టపడి పండించిన పంటలు ఎలా అమ్ముకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నిన్న, మొన్నటివరకు యాభైనుండి,ఎనభై రూపాయల వరకు అమ్మిన ఉల్లిధర నేడు రైతుల వద్ద పది, పన్నెండు రూపాయల వరకే కొంటున్నారు. ఇందుకు పాలకుల అనాలోచిత విధానాలే కారణమని విమర్శలు వెల్లుబుకుతున్నాయి. ప్రపంచంలో నూటనలభై దేశాల్లో ఉల్లిపంట సాగు చేస్తున్నారు. దిగుబడులో సగం వాటా చైనా, భారత్‌లదే. ప్రపంచంలోని ఐదోవంతు పంట భారత్‌లోనే పండిస్తున్నారు. కానీ ధరలను నియంత్రించడంలోనే కాదు రైతుకు గిట్టుబాటు ధర ఇప్పించడంలో పాలకపెద్దలు విఫలమవుతున్నారు. దళారులదే ఇష్టారాజ్యం అవుతున్నది. మరొకపక్క ప్రపంచంలోనే దిగుబడుల్లో రెండోస్థానంలో ఉన్న భారత్ ఉత్పాదకతలో మాత్రం తొంబైవ స్థానంలో ఉంది. ఐర్లాండ్ హెక్టారుకు 67.33 టన్నులతో అగ్రస్థానంలో ఉంటే మన దేశంలో రైతులు పదిహేను టన్నులకు మించి పండించలేక పోతున్నారు. మరొకపక్క ఉల్లి వినియోగం భారత్‌లో యేడాదియేడాదికి పెరుగుతున్నది. దేశంలో తలసరి వార్షిక ఉల్లి వినియోగం 6.7 కిలోలని జాతీయ ఉల్లి, అల్లం పరిశోధనా సంస్థ గతంలో వెల్లడించింది. అయితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 2050 నాటికి తలసరి వినియోగం 11.6 కిలోలకు పెరగవచ్చునని ఆ సంస్థ అంచనా వేసింది. కానీ పంట విస్తీర్ణం పెంచేందుకు నిర్దిష్టమైన, ప్రణాళికాబద్ధమైన చర్యలేమీ తీసుకోవడం లేదు. అధికార లెక్కల ప్రకారమే అప్పటికి దేశప్రజల అవసరాలు తీరాలంటే దాదాపు మూడు కోట్ల టన్నుల ఉల్లిపాయలను మన రైతులు పండించాలి. ఐరోపా, అమెరికా, దేశాల్లో వచ్చినంత ఉత్పాదకత మనదేశంలో రాకపోవడానికి రెండు ప్రధాన కారణాలున్నాయని మన వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు. దీర్ఘకాలికంగా సాగుచేసే హైబ్రీడ్ వంగడాలను ఆ దేశాల్లో రైతులకు తక్కువ ధరకు అందుతున్నాయి. పైగా ఆధునిక యంత్రాలను వాడడం వల్ల సాగు ఖర్చు కూడా ఆ దేశాల్లో తగ్గుతున్నది. మనదేశంలో అధిక దిగుబడులు ఇచ్చే హైబ్రీడ్ వంగడాలు సాధారణ రైతులకు అందుబాటులో లేవనే చెప్పొచ్చు. ఉన్నా అవి అధిక ధరలకు అమ్ముతున్నారు. ప్రోత్సాహకాలు కూడా అంతంత మాత్రమే. వీటన్నింటికంటే మించి ఉల్లిపాయల హోల్‌సేల్ వ్యాపార కేంద్రంగా ఉన్న మహారాష్ట్రలోని లాసవ్‌గామ్ మార్కెట్లోని ఈ గోల్‌మాల్ అంతా జరుగుతుందనే విమర్శలు చాలాకాలంగా ఉన్నాయి. రైతుల వద్ద ఉల్లి సరుకులున్నప్పుడు ధరలను నియంత్రించడం, ఆ తర్వాత దళారుల చేతిలోకి వెళ్లిన తర్వాత ఇష్టానుసారంగా పెంచుకునేందుకు అవకాశాలు ఇస్తున్నారనే ఆరోపణలు కొట్టివేయలేం. ఉల్లి పంటే కాదు, ఏ పంట ధర తీసుకున్నా రైతుల వద్ద పంటలున్నప్పుడు ధరలు పాతాళలోకానికి పడిపోవడం, అవి ఆ తర్వాత దళారుల చేతుల్లోకి చేరిన పిదప ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో రైతులతో ఎన్నిక కావాల్సిన మార్కెట్ పాలకమండళ్లలో నామినేషన్ పద్ధతిల్లో నింపుతున్నారు. కొందరు రాజకీయ నాయకులకు పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. దీంతో అవి రైతుల అభ్యున్నతి కంటే వ్యాపారుల, దళారుల సంక్షేమానికి ఎక్కువ ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇలాంటి సమస్యలెన్నో వ్యవసాయమే జీవనాధారంగా బతుకీడుస్తున్న అన్నదాతలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. చివరగా ఒక్కమాట ఎన్ని పథకాలు పెట్టినా సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా, మనిషి బతకడానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన పంటలు అన్నదాతల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. •

# పవన శక్తితో కార్బన్ ఉద్గారాల కట్టడి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

గాల్లో మండి శక్తిని ఇవ్వగల పదార్థాన్ని ఇంధనంగా నిర్వచిస్తాం. ఆది మానవుడి నుంచి నేటివరకు బొగ్గు, వంట చెరుకు, పెట్రోల్, డిసిల్, కిరోసిన్. వంట గ్యాసు లాంటి ఘన/ద్రవ/వాయు పదార్థాలను ఇంధనాలుగా వాడుతూ వస్తున్నాం. భూమి పొరల్లోంచి తవ్వి తీసిన బొగ్గు, పెట్రోలియం లాంటి ఉత్పత్తులను శిలాజ ఇంధనాలుగా పిలుస్తున్నాం. నేడు విద్యుత్ వినియోగమే ప్రజల జీవనాధారంగా మారిన వేళ శిలాజ ఇంధనాల కొరతతో పాటు వాటి వాడకం వల్ల జరుగుతున్న పర్యావరణ విధ్వంసం వల్ల తరిగే సాంప్రదాయ పునరుత్పాదకత సాధించలేని శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూనే తరగని, సాంప్రదాయేతర,పునరుత్పాదక శక్తివనరుల పట్ల మానవ ఆలోచనలు వెళ్లవలసిన అగత్యం ఏర్పడింది. నేడు పునరుత్పాదక శక్తి వనరులుగా సౌర,పవన, అలల, జియోథర్మల్, హైడ్రో, బయోమాస్ లాంటివి నిలుస్తున్నాయి. గాలులు వీచినప్పుడు వచ్చే పవనాలతో గాలి మరలను లేదా విండ్ మిల్స్‌ను అమర్చి విద్యుత్తుశక్తిగా మార్చడం అనాదిగా జరుగుతూ వస్తున్నది. నెథర్‌లాండ్స్‌లో ప్రారంభమైన విండ్ మిల్స్ విప్లవం నేడు ప్రపంచ దేశాలన్నింటిలో ప్రవేశిస్తున్నది. పవన శక్తిని ఒడిసి పట్టే సునాయాస విండ్ మిల్స్ లేదా గాలి మరలకు విస్తృత ప్రచారం కలిపించడానికి ప్రతి ఏటా 10 మే రోజున జాతీయ విండ్ మిల్ లేదా గాలి మరల దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. పర్యావరణహిత, గ్రీన్, క్లీన్ ఎనర్జీగా లభిస్తున్న పవన శక్తిని విండ్ మిల్స్ ద్వారా గ్రామీణ, మునిసిపల్, ఇతర విభాగాల్లో విద్యుత్ లేదా ఇతర రూపాల్లో వాడడం కొనసాగుతున్నది. నాటి విండ్ మిల్స్‌కు సాంకేతిక సొబగులు అద్ది అత్యాధునిక విండ్ టర్బైన్స్‌ను కూడా రూపొందించి ముందుకు సాగడం జరుగుతోంది. సహజ పవన గమనాలకు అనుగుణంగా గతిశక్తిని గాలి మరలను అమర్చి పర్యావరణహిత, హరిత, శుద్ధ విద్యుత్తుశక్తిని ఉత్పత్తిచేయడం నేడు సర్వత్రా కనిపిస్తున్న దృశ్యాలు. భూతాపానికి గ్రీన్‌హౌజ్ వాయువుల ఉద్గారకాలను తగ్గించడం, కార్బన్ ఎమిషన్స్‌ను కట్టడి చేయడం, ఖర్చు తక్కువ కావడం, మెయింటెనెన్స్ సులభం కావడం, శక్తి అవసరాలను తీర్చడం, భూభాగానికి సహకరించడం, విండ్ మిల్స్ స్థాపన సులభం కావడం, ఉద్యోగాల కల్పన జరగడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన పునరుత్పాదక పవన శక్తి ఉత్పత్తితోపాటు వాడకాన్ని కూడా ప్రోత్సహించడం నేటి అవసరంగా మారింది. గాలి మరల వాడకంతో వన్యప్రాణుల సహజత్వానికి విఘాతం కలగడం, శబ్దకాలుష్యానికి కారణం కావడం, ఎత్తైన ప్రదేశాల్లో భూమి అనుకూలంగా ఉండడం లాంటి ప్రతికూలాలు ఉన్నప్పటికీ పవన శక్తిని విద్యుత్ రూపంలోకి మార్చడం విధిగాజరగాలి. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం అత్యధిక పవనశక్తిని ఉత్పత్తి చేస్తున్న ఐదుదేశాల్లో జర్మనీ,అమెరికా, డెన్మార్క్, స్పెయిన్, భారత్ ఉన్నాయి. భారత్‌లో పవనశక్తిని అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల జాబితాలో ఏపి, గుజరాత్, కర్ణాటక, ఎంపీ, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడులు ముందున్నాయి. భారత పునరుత్పాదక శక్తి వనరుల మంత్రిత్వశాఖ లక్ష్యాల ప్రకారం 2030 నాటికి 30 జిడబ్ల్యూ పవన శక్తిని ఒడిసి పట్టడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. విండ్ టర్బైన్స్ ద్వారా పవనంలో దాగిన గతి శక్తిని, తొలుత యాంత్రిక శక్తిగా మార్చడం,యాంత్రిక శక్తిని విద్యుత్తు శక్తిగా మార్చడం భారతంలో విస్తృతంగా జరుగుతున్నది. పర్యావరణ హిత, గ్రీన్, క్లీన్, తరగని, పునరుత్పాదక పవన శక్తిని వీడడం వల్ల ప్రత్యక్షంగా కార్బన్ ఉద్గారాలు తగ్గిపోయి ప్రతికూల వాతావరణ మార్పులు అదుపు చేయబడతాయి.సులభంగా, ఉచితంగా, విరివిగా అందుబాటులో ఉన్న పవన శక్తిని విద్యుత్‌గా మార్చడం వల్ల వ్యక్తిగత శక్తి స్వేచ్ఛ లభిస్తుంది. నేడు సోలార్ పవర్ ప్లాంట్ల వలె విండ్ పవర్‌ను వాడడం కూడా బహుళ ప్రచారంలోకి రావాలి. •

# తయారీ రంగ ప్రగతికి 'పీఎల్ఐ' ఓ దిక్సూచి

డి జె మోహన రావు

భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధిని సాధించి, ప్రపంచ తయారీ రంగంలో తనదైన సుస్థిర స్థానాన్ని పొందడానికి దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేయడం అత్యంత ముఖ్యం. ఈలక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం' (పీఎల్ఐ) ఒక వినూత్నమైన, శక్తివంతమైన ముందడుగు. 2020లో ప్రారంభించబడిన ఈ పథకం, కీలక పరిశ్రమలలో ఆవిష్కరణ, సామర్థ్యం, పోటీతత్వాన్ని ప్రోత్సహిస్తూ, భారత దేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా స్థాపించాలనే ప్రభుత్వ వ్యూహానికి మూలస్తంభంగా నిలుస్తోంది. ఇది స్వావలంబన వైపు ఒక వ్యూహాత్మక ముందడుగు. ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, ఫార్మా, ఆటోమొబైల్స్ వంటిరంగాలను లక్ష్యంగా చేసుకుని, అధిక ఉత్పత్తి, పెరుగుతున్న అమ్మకాల ఆధారంగా ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఈ పనితీరు ఆధారిత విధానం దేశీయ, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడమేకాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడానికి పరిశ్రమలను ప్రోత్సహిస్తుంది. ఇది భారత పరిశ్రమలలో నూతన ఉత్తేజాన్ని, పోటీతత్వాన్ని నింపి,'ఆత్మనిర్భర్ భారత్' కలను సాకారం చేసే దిశగా నడిపిస్తోంది. పీఎల్ఐ పథకం వెనుక స్పష్టమైన, దీర్ఘకాలిక లక్ష్యాలున్నాయి. ప్రపంచస్థాయిమౌలిక సదుపాయాలు, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఎగుమతులను ప్రోత్సహించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, లక్షలాది ఉద్యోగఅవకాశాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడం. హైటెక్ పరిశ్రమలలో పెట్టుబడులు, దేశీయ సామర్థ్యాల బలోపేతం, ప్రపంచ పోటీతత్వం పెంపుపై దృష్టి పెడుతుంది. కీలక రంగాలైన ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధన పరికరాలపై దృష్టి సారించడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచస్థాయి ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పం. అమ్మకాల పెరుగుదల ఆధారంగా ప్రోత్సాహకాలివ్వడంవల్ల నాణ్యత, సామర్థ్యంపై కూడా దృష్టి సారించేలా ప్రోత్సహిస్తోంది. 1.97 లక్షల కోట్ల భారీ కేటాయింపులతో పీఎల్ఐ పథకాలు 14 కీలక రంగాలపై దృష్టి సారిస్తాయి. దేశ తయారీ సామర్థ్యం, సాంకేతిక పురోగతి, ప్రపంచ మార్కెట్లలో స్థానాన్ని పెంచడానికి ఈరంగాలను వ్యూహాత్మకంగా ఎంచుకున్నారు. దేశీయ ఉత్పత్తిని బలోపేతం చేయడం, ఎగుమతులను విస్తరించడం, ఆత్మనిర్భర్ భారత్ విస్తృత దార్శనికతకు ఇవి దోహదపడతాయి. ప్రారంభించిన అనతి కాలంలోనే పీఎల్ఐ పథకం ఆశాజనకమైన ఫలితాలనుచూపింది. 1.97 లక్షల కోట్ల భారీ కేటాయింపులకు గాను, ఆగస్టు 2024 నాటికి 1.46 లక్షల కోట్ల వాస్తవ పెట్టుబడులు వచ్చాయి. ఇది త్వరలోనే 2 లక్షల కోట్లు దాటుతుందని అంచనా. ఈ పెట్టుబడులు 12.50 లక్షల కోట్ల అదనపు ఉత్పత్తి లేదా



అమ్మకాలకు దారితీశాయి. సుమారు 9.5 లక్షల ఉద్యోగాలు సృష్టించబడ్డాయి (త్వరలో 12 లక్షలకు పెరుగుతుందని అంచనా). ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల వల్ల ఎగుమతులు 4లక్షల కోట్లను అధిగమించాయి. దేశీయ పరిశ్రమల వేగవంతమైన వృద్ధి, భారతీయ ఉత్పత్తుల ప్రపంచ పోటీతత్వం, ఉద్యోగ కల్పనలో పథకం విజయం స్పష్టంగా కనిపిస్తుంది. మొబైల్ ఫోన్ల తయారీలో విలువ జోడింపు కేవలం మూడేళ్లలో 20శాతానికిపెరిగింది. ప్రభుత్వం 2025-26లో కీలక రంగాలకు బడ్జెట్ కేటాయింపులను భారీగా పెంచింది. (ఎలక్ట్రానిక్స్,ఐటి, హార్డ్‌వేర్, ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్ వంటివి), దేశీయ తయారీని బలోపేతం చేయడంలో నిబద్ధతను చూపింది. తయారీ, ఆర్థిక విస్తరణను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సరళీకృత ఎఫ్డిఐ విధానాన్ని ప్రవేశపెట్టింది. చాలా రంగాలు ఇప్పుడు ఆటోమేటిక్ మార్గంలో 100శాతం ఎఫ్‌డిఐని అనుమతిస్తున్నాయి. 2019-2024 మధ్యబొగ్గు, కాంట్రాక్ట్ తయారీ, భీమా, టెలికాం, అంతరిక్ష రంగాలలో ముఖ్యమైన ఎఫ్‌డిఐ సంస్కరణలు అమలుచేశారు. ఈచర్యలు ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించడం, సామర్థ్యాలను పెంచడం, ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఫలితంగా, తయారీ రంగంలో ఎఫ్‌డిఐ ఇన్‌ఫ్లో 2004-14తో పోలిస్తే 2014-2024 మధ్య69శాతం పెరిగి165 బిలియన్లకు చేరుకుంది. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానం ద్వారా భారత్ ప్రముఖ తయారీ గమ్యస్థానంగా బలోపేతం అవుతోంది. ముఖ్యరంగాలలో పీఎల్ఐ గణనీయమైన విజయాలు సాధించింది. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం నికర దిగుమతిదారు నుండి మొబైల్‌ఫోన్ల నికరఎగుమతిదారుగా మారింది.దేశీయ ఉత్పత్తి, ఎగుమతులు భారీగా పెరిగాయి, ఎఫ్డిఐ254శాతం పెరిగింది.ఫార్మారంగం వాల్యూమ్‌పరంగా మూడవ అతిపెద్ద శక్తిగా ఎదిగింది, ఎగుమతులు ఉత్పత్తిలో 50శాతం వాటా కలిగిఉన్నాయి. బల్క్‌డ్రగ్స్ తయారీద్వారా దిగుమతులపై ఆధారపడటం తగ్గింది. వైద్య పరికరాల సాంకేతిక బదలీతో స్థానికఉత్పత్తి సాధ్యమైంది. ఆటోమోటివ్ పీఎల్ఐ ద్వారా లక్ష్యాన్నిమించి 67,690 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, హైటెక్ ఉత్పత్తుల ఉత్పత్తిని పెంచింది. పున రుత్పాదక శక్తి రంగంలో సౌరఫోటో వోల్టాయిక్ మాడ్యూళ్ల తయారీ సామర్థ్యాన్ని పెంచి,ఉద్యోగాల సృష్టి,దిగుమతుల తగ్గింపులక్ష్యంగా పెట్టుకుంది (రెండవవిడత 65గిగావాట్స్). టెలికాం ఉత్పత్తులలో 60శాతందిగుమతి ప్రత్యామ్నాయాన్ని సాధించింది. భారత్‌ను 4జి, 5జి పరికరాల ప్రధాన ఎగుమతిదారుగా మార్చింది. డ్రోన్ రంగం టర్నోవర్ ఏడురెట్లు పెరిగి, పెట్టుబడులు, ఉద్యోగ సృష్టితో ప్రపంచ అగ్రగామిగా నిలిచింది. పీఎల్ఐ పథకం విజయవంతంగా ఉన్నప్పటికీ,ప్రగతిని నిలకడగా కొనసాగించడానికి కొన్నిఅంశాలపైదృష్టిపెట్టాలి.ప్రోత్సాహకాల పంపిణీ వేగవంతంగా, పారదర్శకంగా జరగాలి. ప్రయోజనాలు పెద్ద కంపెనీలకే కాకుండా,ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన సూక్ష్మ,చిన్న, మధ్యతరహా సంస్థలకు అందాలి. అంతర్జాతీయ మార్కెట్లలో'మేడ్ ఇన్ ఇండియా'కు గుర్తింపు కోసం నాణ్యతా ప్రమాణాలపై రాజీపడకూడదు. తయారీ కేంద్రంగా కాకుండా, ఆవిష్కరణల కేంద్రంగా ఎదగడానికి పరిశోధనా అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. •

# ఎనిమిది పాక్ క్షిపణులు కూల్చివేత

## దాయాది దాడియత్నాలను తిప్పికొట్టిన భారత్



**న్యూఢిల్లీ, మే 9:** భారత్ చేతిలో పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు ఎదురైంది. ఉగ్రశిబిరాలపై దాడులకు ప్రతిగా డ్రోన్లు, క్షిపణులు, యుద్ధవిమానాలతో దాడికి పాక్ చేసిన ప్రయత్నాన్ని భారత బలగాలు తిప్పికొట్టాయి. విమానాశ్రయం, సైనిక కేంద్రాలే లక్ష్యంగా ప్రయోగించిన డ్రోన్లు, ఆరు యుద్ధవిమానాలను భారత సైన్యం నేలమట్టం చేసింది. పాక్ ప్రయోగించిన 8 క్షిపణులను నేలకూల్చింది. ఒక పాక్ పైలెట్‌ను పట్టుకుంది. భారత్‌వైపు ఎలాంటి నష్టం జరగలేదని రక్షణశాఖ ప్రకటించింది. గురువారం రాత్రి క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలతో భారత్‌లో సరిహద్దు రాష్ట్రాలైన జమ్ముకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌లో దాడులు చేసేందుకు విఫలయత్నం చేసింది. జమ్ము విమానాశ్రయంతో పాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. దాదాపు 35నిమిషాల పాటు పాక్ చేసిన దాడులను భారత్ బలగాలు అత్యంత సమర్థంగా తిప్పికొట్టింది. జమ్ము, ఉధంపూర్, అఖ్నూర్, పూంఛ్,రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్, పంజాబ్‌లోని పఠాన్‌కోట్, జలంధర్ లక్ష్యంగా పాక్ డ్రోన్లు ప్రయోగించింది. సత్వారా, సాంబా, ఆర్‌ఎస్ పురాల్లో క్షిపణి దాడులకు పాకిస్థాన్ ప్రయత్నించింది. జమ్ము విమానాశ్రయం సహా పలు కీలక ప్రాంతాలవైపు డ్రోన్లు వచ్చాయి. ఆ సమయంలో ఆయా ప్రాంతాల్లో భారీ ఎతున సైరన్లు మోగాయి. వెంటనే ప్రజలంతా తమ ఇళ్లలోకి వెళ్లిపోయారు. దుకాణాలను మూసివేశారు. భారత గగనతల రక్షణ వ్యవస్థ డ్రోన్లు,క్షిపణులనుకూల్చేసింది. పోఖ్రాన్ ఆర్మీ స్టేషన్‌పై డ్రోన్ల దాడికి పాక్ యత్నించగా భారత్ అడ్డుకుంది. జలంధర్‌లో పాక్ డ్రోన్లను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా అడ్డుకుంది. ఉధంపూర్ లో పాకిస్థాన్ డ్రోన్లను భారత వైమానిక దళం అడ్డుకున్నప్పుడు పేలుళ్ల వినిపించాయి. జైసల్మేర్‌లోనూ భారత వైమానిక దళం డ్రోన్లను అడ్డుకుంది. ఆ సమయంలో స్థానికులకు పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఆకాశంలో ప్రకాశంవంతమైన కాంతి కనిపించినట్లు చెప్పారు. పాకిస్థాన్‌కు చెందిన ఒక ఎఫ్16, రెండు జేఎఫ్17 సహా 6 యుద్ధ విమానాలను భారత సైన్యం కూల్చేసింది. ఎఫ్16 పైలట్ మన సైన్యానికి చిక్కాడు. అఖ్నూర్‌లో ఎస్400 రక్షణ వ్యవస్థ ఎఫ్16 విమానాన్ని కూల్చేసింది. జమ్ము యూనివర్సిటీకి సమీపంలో 2 పాక్ డ్రోన్లను భారత్ ధ్వంసంచేసింది. జమ్మూలో పలు సైనిక కేంద్రాలున్నాయి. విమానాశ్రయం వద్ద భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులను భారత్ అడ్డుకుని కూల్చివేయడం వల్లే పేలుళ్ల వినబడి ఉండొచ్చని సమాచారం. పాక్ దాడులు చేసిన సమయంలో రాజస్థాన్‌లోని బికనీర్,పంజాబ్‌లోని జలంధర్‌లో బ్లాక్ అవుట్ విధించారు. కిస్త్వార్, అఖ్నూర్, సాంబా, జమ్ము, అమృత్‌సర్, జలంధర్ లలోనూ బ్లాక్ అవుట్ అమలు చేశారు. శ్రీనగర్, రాజౌరీలోనూ అదే పరిస్థితి నెలకొంది. ఆ ప్రాంతాల్లో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరాను నిలిపేశారు. పాక్ దాడులకు భారత్ అంతే తీవ్రంగా స్పందించింది. భీకరమైన ఎదురుదాడులకు దిగింది. పాక్‌లోని మరో రెండు వైమానిక రక్షణ వ్యవస్థలను కూల్చివేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సర్గోధా, ఫైసలాబాద్ లోని రక్షణ వ్యవస్థలను కూల్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్ వాయు రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసినట్లు భారత సైనిక వర్గాలు కూడా వివరించాయి. పాక్ పంజాబ్ ప్రావిన్సులోని గగనతల ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అవాక్స్‌ను భారత్ ధ్వంసం చేసింది. లాహోర్‌లో గురువారం పేలుళ్లు వినిపించాయి. వాల్టన్ ఎయిర్‌పోర్టు సమీపంలోని గోపాల్ నగర్, నసీరాబాద్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ శబ్దాలు వినిపించడం వల్ల సైరన్ల మోత మోగింది. భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పొగ కమ్ముకున్న దృశ్యాలు కనిపించాయి. సియాల్‌కోట్, లాహోర్ విమానాశ్రయాల్లో విమానాలను రద్దుచేశారు. ఈ పేలుళ్ల వినిపించిన ప్రాంతాల పక్కనే పాక్ ఆర్మీ కంటోన్మెంట్ ఉంది. 5 నుంచి 6 అడుగుల డ్రోన్ కూలిపోవడం కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని స్థానిక అధికారులు వెల్లడించారు. కరాచీలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. జమ్ము, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లను పాక్ డ్రోన్లు, క్షిపణులు లక్ష్యంగా చేసుకున్నాయని రక్షణశాఖ ప్రకటించింది. వెంటనే వాటిని నిర్వీర్యం చేశామని తెలిపింది. ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని రక్షణశాఖ అధికార ప్రతినిధి గురువారం రాత్రి తెలిపింది. దేశ సార్వభౌమత్వం, ప్రజల భద్రత పరిరక్షణకు పూర్తి సిద్ధంగా ఉన్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. మరోవైపు దాడి చేసి భంగపడిన పాకిస్థాన్ సరిహద్దుల్లోని భారత సైనిక కేంద్రాలను పేల్చేశామని అసత్యాలు వల్లెవేసింది. పాకిస్థాన్ సమాచారశాఖ మంత్రి అత్తావుల్లా తరార్ మీడియా సంస్థలకు ఈ విషయం తెలిపారు. 40 నుంచి 50 మంది భారత సైనికులు చనిపో యారని వివరించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. అన్ని డ్రోన్లను అడ్డుకున్నామని స్పష్టంచేసింది. ఎలాంటి నష్టం జరగలేదని వివరించింది.



## టెరిటోరియల్ ఆర్మీని కూడా

# రంగంలోకి దించండి

## ఆర్మీ చీఫ్‌కు విశేష అధికారాలు

**న్యూఢిల్లీ, మే 9:** పాకిస్థాన్ పన్నాగాలకు చెక్ పెట్టేందుకు భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్ర ప్రభుత్వం మరిన్ని అధికారులను కట్టబెట్టింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించడంతో దాయాది దేశం మరో కుతంత్రానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాక్ ఎత్తులను చిత్తు చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. టెరిటోరియల్ ఆర్మీలోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు ఆర్మీ చీఫ్‌కు అధికారం కల్పించింది కేంద్రం. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది. ఇప్పటి వరకు టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది పలు సందర్భాల్లో యుద్ధాల్లో పాల్గొన్నారు. 1962, 1965, 1971ల్లో జరిగిన యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సేవ కార్యక్రమాలు చేశారు. ఇటీవల కేరళలో వరదలు వచ్చిన సేవలు అందించిన మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారే. ధోనీ, సచిన్, అనురాగ్, ఆ జాబితాలో మోహన్ లాల్‌తోపాటు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, భారత మాజీ దిగ్గజం కపిల్ దేవ్, బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్, అథ్లెట్ అభినవ్ బింద్రా సహా పలువురు సెలబ్రిటీలు టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. అయితే కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు క్యాంటీన్, మెడికల్,ఎల్‌టీ అలవెన్సులు అందిస్తుంది కేంద్ర ప్రభుత్వం. టెరిటోరియల్ ఆర్మీ గురించి ఒక్క చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్ అనిచెప్పవచ్చు. ఇందులోని వారికి అధి కారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఉం టుంది. వారంతా బయట తమ పనులు చేసు కుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. ప్రస్తుతం దాదాపు 50వేలమంది వరకు అలా ఉన్నట్లు సమాచారం. ఈ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ట పురస్కారాలను అందుకున్నారు.



# మా పిఎం పిరికివాడు..

## భారత్‌తో ఎలా పోరాడగలం?: పాకిస్థాన్ ఎంపి షాహిద్ అహ్మద్

**ఇస్లామాబాద్, మే 9:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన భారత్ పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దాయాది దేశం.. భారత్‌పై దాడులకు విఫలయత్నం చేస్తోంది. పాక్ దాడులను భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. గగనతల రక్షణ వ్యవస్థలనూ ధ్వంసం చేశాయి. ఈ పరిణామాలతో పలువురు పాక్ ప్రజలు, రాజకీయ నాయకులు అక్కడి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పాక్‌కు చెందిన తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ ఎంపి షాహిద్ అహ్మద్ ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ తమ ప్రధాని పిరికివాడని, భారత ప్రధాని నరేంద్రమోడీ పేరు పలకడానికి కూడా ఆయన భయపడుతున్నారని అన్నారు. టిప్పు సుల్తాన్ చెప్పిన కోట్‌ను ప్రస్తావిస్తూ సింహాల సైన్యాన్ని నక్క నడిపిస్తే, అవి యుద్ధంలో పోరాడలేక ఓడిపోతాయని అన్నారు. అదేవి ధంగా సరిహద్దుల్లో ఉన్న తమ సైనికులు ధైర్యంగా భారత్‌తో పోరాడాలనుకున్నా దేశ ప్రధానికే ధైర్యం లేనప్పుడు వాళ్లు ముందడుగు ఎలా వేయగలరని ప్రశ్నించారు. భారత్ దాడి చేసినప్పటి నుంచి ఆ దేశానికి వ్యతిరేకంగా పాక్ ప్రధాని ఒక్క ప్రకటన కూడా చేయలేదని ఎంపి షాహిద్ అహ్మద్ దుయ్యబట్టారు. ఇటువంటి పరిస్థితుల్లో సరిహద్దులో నిలబడి ఉన్న పాకిస్థాన్ సైనికులకు ప్రభుత్వం ఏం ఆదేశాలు ఇస్తుందని నిలదీశారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవా దంపై పోరు తలపెట్టిన భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు పాకిస్థాన్ గురువారం రాత్రి దాడులకు దిగింది. అందులో భాగంగా జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్‌లను ప్రయోగించింది. అయితే, భారత సైన్యం వాటిని సమర్థంగా తిప్పికొట్టింది. ఉధంపూర్, సాంబా, జమ్మూ,అఖ్నూర్, నగ్రోటా, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో పాక్ దాడి చేసిన 50 డ్రోన్లను భారత ఆర్మీ కూల్చేసింది.



# మేం జోక్యం చేసుకోం

## భారత్-పాక్ ఉద్రిక్తతలపై యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్

**వాషింగ్టన్, మే 9:** భారత్-పాకిస్థాన్ మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణలో తాము జోక్యం చేసుకోబోమని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తేల్చి చెప్పారు. ఫాక్స్ న్యూస్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'రెండు అణుశక్తి దేశాలు ఘర్షణ పడుతూ భారీ సంక్షోభం వైపు రావడంపై మేము ఆందోళన చెందుతున్నాం. వీలైనంత తొందరగా పరిస్థితులు శాంతించాలని కోరుకుం టున్నాం. పాకిస్థాన్‌పై భారత్‌కు కొన్ని ఫిర్యాదు లున్నాయి. న్యూఢిల్లీ చర్యలకు పాక్ స్పంది స్తోంది. పరిస్థితులు తగ్గుముఖం పట్టేలా చేయాలని మేము వీరిని ప్రోత్సహించగలం. కానీ, యుద్ధంలో మాత్రం తలదూర్చం. అది మా పని కాదు. అమెరికాతో దానికి ఏమాత్రం సంబంధం లేదు' అని వాన్స్ వెల్లడించారు.

'భారత్, పాక్ ఆయుధాలు వదిలేయాలని అమెరికా చెప్పదు. కానీ, దీనికి ఉన్న ఏకైక మార్గం చర్చల ద్వారా సమస్యలను పరిష్కరిం చుకోవడం. అది ప్రాంతీయ సంక్షోభానికి దారితీయకుండా చూసుకోవడం' అని వాన్స్ అన్నారు. గురువారం రాత్రి భారత్-పాక్ మధ్య ఘర్షణ పతాక స్థాయికి చేరింది. దీంతో పొరుగు దేశంలో నుంచి భారత్‌పైకి వచ్చిన దాదాపు 50 డ్రోన్లను సైన్యం కూల్చివేసింది.

మరోవైపు భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి టామీ బ్రూస్ స్పందించారు. 'ప్రస్తుత ఉద్రిక్తతలు మరింత పెరగకూడదన్నారు. ఇరు దేశాల మధ్య ఈ పరిస్థితి కొన్ని దశాబ్దాలుగా ఉంది. ఉగ్రదాడి తర్వాత మనం చూస్తున్నది ఆశ్చర్యమేమీ కాదు. కాకపోతే ఇవి మరింత పెరగకూడదు. చర్చలు జరగడానికి కమ్యూనికేషన్లు చాలా ముఖ్యం. అంతేకానీ, నిశ్శబ్దంగా ఉండకూడదు. అమెరికా ఇప్పటికే గత రెండురోజుల నుంచి ఇరు దేశాల్లో వివిధ స్థాయి నాయకులతో మాట్లాడుతోంది. ఇక పాకి స్థాన్ పహల్గాం దాడిపై స్వతంత్ర దర్యాప్తును కోరుతోంది. మేము ఉగ్ర కుట్రదారులను చట్టం ఎదుటకు తెచ్చి శిక్షించాలని కోరుతున్నాం' అని బ్రూస్ వెల్లడించారు.

# ఛండీఘర్, జమ్ములో సైరన్ల మోత

### తీవ్ర స్థాయికి చేరిన ఉద్రిక్తత



**చండీఘర్, మే 9:** భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. సరిహద్దు జిల్లాలపై పాక్ వైపు నుంచి ముప్పు పొంచి ఉండటం వల్ల అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే చండీగఢ్‌లో వైమానికదళం శుక్రవారం సైరన్లు మోగించి హెచ్చరిక జారీ చేసింది. దాడులు జరిగి అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. బాల్కనీల్లోకి కూడా రావొద్దని స్పష్టం చేసింది. అటు జమ్ములోనూ శుక్రవారం ఉదయం సైరన్లు మోగాయి. ఈ తెల్లవారుజామున 4.15 గంటల ప్రాంతంలో పేలుడు శబ్దాలు వినిపించినట్లు సమాచారం. దీంతో ఆ నగరాన్ని బ్లాక్‌అవుట్ చేశారు. సరిహద్దు జిల్లాల్లో పాకిస్థాన్ నుంచి వస్తోన్న డ్రోన్లను భారత బలగాలు సమర్థంగా కూల్చేస్తున్నాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఓ హోటల్ ప్రాంగణంలో పాక్ డ్రోన్ శకలాలు లభ్యమయ్యాయి. అధికారులు ఆ శకలాలను పరిశీలిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో ఈ దాడి జరిగింది. బీఎస్‌ఎఫ్ క్యాంప్‌ను లక్ష్యంగా చేసుకొని డ్రోన్‌ను పంపగా, భద్రతా బలగాలు కూల్చేశాయి. మరో వైపు దేశవ్యాప్తంగా జరగాల్సిన సీఏ పరీక్షలు వాయిదా పడ్డాయి. భారత్‌పాక్ నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరీక్షల వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ప్రకటించింది. మే 9 నుంచి 14 వరకు జరగాల్సిన సీఏ ఇంటర్మీడియట్, ఫైనల్, పోస్ట్ క్వాలిఫికేషన్ పరీక్షలు వాయిదా పడ్డాయని, ఈ షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. దీనికి సంబంధించిన సమాచారం కోసం పరీక్షకు నమోదు చేసుకున్న అభ్యర్థులు ఐసీఏఐ వెబ్‌సైట్‌లో అధికారిక నోటీసును తనిఖీ చేసుకోవాలని సూచించింది. మునుపటి షెడ్యూల్ ప్రకారం దితి పరీక్షలు మే 2నుంచి 14 వరకు జరగాల్సి ఉంది. గ్రూప్ 1 అభ్యర్థులకు సిఎ ఇంటర్ పరీక్ష మే 3, 5, 7 తేదీల్లో, గ్రూప్ 2 పరీక్షలు మే 9, 11, 14 తేదీల్లో జరగాల్సి ఉంది. గ్రూప్ 1తుది పరీక్ష మే 2, 4,6 తేదీల్లో నిర్వహించగా, గ్రూప్ 2పరీక్ష మే 8,10,13 తేదీలలో జరగాలి.




# భారత్‌పై పాక్ సైబర్ దాడులు

## డాన్స్ ఆఫ్‌ది హిల్లరీ కొత్త వైరస్‌తో ప్రయోగం

**న్యూఢిల్లీ, మే 9:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం రోజు అర్ధరాత్రి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై క్షిపణి దాడులు చేసింది. ఈ ఘటనలో 100 మంది ఉగ్రవాదులు హతమవ్వగా ఆ దేశం సైతం భారత్‌పై ప్రతీకార చర్యలకు దిగింది. ఓవైపు ఎల్ఓసీ వెంట కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే దాడులకు పాల్పడుతోంది. అలాగే భారత్‌ను ఎలాగైనా దెబ్బ కొట్టాలనే ఉద్దేశంతో సరికొత్త సోషల్ వైరస్‌ను వ్యాప్తి చేస్తోంది. ముఖ్యంగా డ్యాన్స్ ఆఫ్ ద హిల్లరీ అనే వైరస్‌ను భారత ప్రజలపైకి ప్రయోగిస్తోంది. అయితే ఇదొక సైబర్ దాడి కాగా.. ఇది ఎక్కడ కనిపించినా దీన్ని క్లిక్ చేయొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు తీసుకుంటోంది. ఓవైపు దౌత్యపరంగా దాయాది దేశానికి చుక్కలు చూపిస్తూనే మరోవైపు మెరుపు దాడులు చేసింది. ఉగ్రస్థావరాలే లక్ష్యంగా క్షిపణి దాడులు చేయగా ఆ దేశం సైతం ప్రతిచర్యలకు పాల్పడుతుంది. ఎల్ఓసీ వెంట కాల్పులు జరుపుతూ, క్షిపణి దాడులు చేస్తూ దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుండగా భారత్ ఆర్మీ సైతం వాటికి దీటుగా బదులిస్తోంది. మరోవైపు సరికొత్త సోషల్ వైరస్‌ను వ్యాప్తి చేస్తూ భారత ప్రజలకు చుక్కలు చూపించేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా డ్యాన్స్ ఆఫ్ ద హిల్లరీ అనే వైరస్‌ను తాజాగా పాక్ భారత ప్రజలపైకి ప్రయోగిస్తోంది. అయితే ఇదొక సైబర్ దాడి కాగా ఇది ఎక్కడ కనిపించినా దీన్ని క్లిక్ చేయొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ దాయాది దేశం సైబర్ దాడికి ప్రయత్నిస్తోందని చెబుతున్నాయి. ముఖ్యంగా డ్యాన్స్ ఆఫ్ ద హిల్లరీ అనే వైరస్‌ను వ్యాప్తి చేస్తున్నట్లు వివరించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఈమెయిల్, టెలిగ్రామ్ వంటి యాప్లలో ఇది వ్యాప్తి అవుతుండగా దీనికి సంబంధించిన లింక్ ఎక్కడ కనిపించినా దాన్ని క్లిక్ చేయొద్దని వివరిస్తు న్నాయి. దీనిపై క్లిక్ చేస్తే ఫోన్, ల్యాప్‌టాప్ లలో ఉన్న డేటా సహా బ్యాంకు వివరాలు వంటివి కూడా హ్యాక్‌కు గురవుతాయని పేర్కొం టున్నాయి. రహస్య సమాచారాన్ని దొంగిలిం చడానికి, డిజిటల్ పరికరాలను దెబ్బ తీయడం కోసం ఈ వైరస్ రూపొందించారు. పాకిస్థాన్‌కు చెందిన సైబర్ నేరగాళ్లు తయారు చేసిన ఈ వైరస్ హానికరమైన మాల్వేర్ అని తెలుస్తోంది. ఫోన్లలో ఏవైనా ఫైల్స్ ఓపెన్ చేయడానికి వినియోగదారులు ప్రయత్నిస్తుంటే ఈ వీడియో, లింక్ కనిపిస్తుంది. పొరపాటున దీన్ని క్లిక్ చేశారంటే క్షణాల్లోనే వైరస్‌ను మీ ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లో ఇన్‌స్టాల్ చేస్తుంది. ఆపై హ్యాకర్లకు మీ ఫోన్‌పై పూర్తి నియంత్రణను అందజేస్తుంది. ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లో ఈ వైరస్ ఇన్‌స్టాల్ అయిందంటే బ్యాంకింగ్ పాస్‌వర్డులు, వ్యక్తిగత సమాచారన్ని హ్యాకర్లకు అందజేస్తుంది. రహస్యమైన ఫైళ్లను కూడా యాక్సెస్ చేసి లీక్ చేయగల్గుతుంది. అలాగే మీ పరికారలను స్లో చేయడం, క్రాష్ చేయడం వంటివి కూడా చేస్తుంది. ఫోన్లు, కంప్యూటర్లు వేటిలో అయినా సరే ఈ వైరస్ ఇన్‌స్టాల్ అయితే హ్యాకర్లు ఏమైనా చేయగల్గుతారు. మీ పరికరాలను మీ ఆధీనంలోంచి సులువుగా వారి ఆధీనంలోకి తీసుకుంటారు. యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కీలక భద్రతా సమావేశాలు జరిపిన అమిత్ షా



**న్యూఢిల్లీ, మే 9:** ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా , డైరెక్టర్ జనరల్ ఆఫ్ బిఎస్‌ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సిఐఎస్‌ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. చొరబాటు ఘటనలు చోటుచేసుకుంటున్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మనదేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బిఎస్‌ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవా దులు చేసిన ప్రయత్నాలను బిఎస్ ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవా దులను మట్టుపెట్టినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

# రుణాల కోసం పాకిస్థాన్ వెంపర్లాట

## 'ఎక్స్' ఖాతా హ్యాక్ అంటూ బుకాయింపు

**ఇస్లామాబాద్, మే 9:** భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్ పాకిస్థాన్‌పై తీవ్రంగానే పడింది. దీంతో పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. భారత్‌పై దుర్మార్గపు దాడులకు పాల్పడుతూ ఆర్థికంగా మరింత కిందికి దిగ జారిపోయింది. వాటి నుంచి బయటపడేందుకు అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాల కోసం వెంపర్లాడుతోంది. తమకు ఆర్థిక సాయం చేయాలని సోషల్ మీడియా వేదికగా పోస్టుపెట్టింది. ఇందులో భారత్‌పై అక్కసు వెళ్లగక్కడంతో నెట్టింట విపరీతంగా విమర్శలు ఎదుర్కొంది. దీంతో తాము రుణాల కోసం ఏ పోస్టు చేయలేదని తమ 'ఎక్స్' ఖాతా హ్యాక్ అయిందని ప్రకటించడం గమనార్హం. దానిని సమర్థించుకొనేందుకు 'ఫ్యాక్ట్ చెక్' చేసినట్లు ఆ దేశ సమాచార శాఖ ఓ పోస్టు చేసింది. **పాకిస్థాన్‌కు రుణాలు ఇవ్వొద్దు: భారత్** పాకిస్థాన్‌కు అంతర్జాతీయ సంస్థల నుంచి ఎలాంటి రుణాలు రాకుం డా అడ్డుకొనేందుకు భారత్ తీవ్రంగా ప్రయ త్నిస్తోందని కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే భారత్ విధానం ఏమిటో విదేశాంగ కార్యదర్శి విక్రంమిస్రీ స్పష్టతఇచ్చారు. అంతర్జాతీయ మానిటరీఫండ్ (ఐఎంఎఫ్)తో భేటీ కానున్న నేప థ్యంలో పాక్'పోస్టులు' ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# మహిళా అధికారుల స్థైర్యాన్ని దెబ్బతీయకండి

## కేంద్రానికి సుప్రీం బెంచ్ చురకలు

**న్యూఢిల్లీ, మే 9:** స్వల్పసేవా కమిషన్ కింద ఎంపికయిన మహిళా ఆర్మీ అధికారులకు శాశ్వత కమిషన్ నిరాకరించడంపై దాఖలయిన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించింది. వారి స్థైర్యాన్ని దెబ్బతీయవద్దంటూ భారత్ పాక్ ఉద్రిక్త పరిస్థితులను పరోక్షంగా ప్రస్తావించింది. ప్రస్తుతానికి సర్వీసునుంచి విడుదలచేయొద్దని కేంద్రాన్ని ఆదేశించింది. వారు చాలా తెలివైన అధికారులని, మీరు వారి సేవలనువేరేచోట ఉపయోగించుకోవచ్చుని, ఇది కోర్టుచుట్టూ తిరగాల్సిన సమయం కాదని, దేశానికి సేవచేయడానికి వారికంటూ మంచి స్థానం ఉందని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. విచారణలో కేంద్రం



తరపున అడిషనల్ సొలిసిటర్‌జనరల్‌ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. వారిని షార్ట్ సర్వీస్ నుంచి విడుదల చేయడానికి సంబంధించి ఎలాంటి స్టే ఉత్తర్వులు ఇవ్వవద్దని కోర్టును కోరారు. భారత సైన్యానికి యువ అధికారులు అవసరమని, ప్రతి ఏటా 250 మందిసిబ్బందికి మాత్రమే శాశ్వతకమిషన్ మంజూరు చేస్తున్నా రన్నారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఆపరేషన్ సింధూర్‌గురించి మీడియాకు తెలిపిన ఇద్దరు మహిళా అధికారుల్లో ఒకరైన కల్నల్ సోఫియా ఖురేషిగురించి ప్రస్తావించారు. ఇదే విషయంలో సోఫియా గతంలోసుప్రీంకోర్టును ఆశ్రయించారని ఇపుడు ఆమె దేశాన్ని గర్వపడేలా చేస్తున్నా రన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్నకోర్టు తదుపరి విచారణవరకూ పిటిషన్లు వేసిన అధికారులను విడుదలచేయవద్దని ఆదేశాలు జారీచేసింది. ఆర్మీలో తమకూ శాశ్వత కమిషన్ అవకాశం కల్పిం చాలని మహిళా సైనిక అధికారులు కొన్నేళ్లపాటు న్యాయపోరాటం చేసారు. ఆ సందర్భంగాకల్నల్‌సోఫియా విజయపరంపర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. ఆమె సేవలను చూపుతూ మహిళలు ఆర్మీలో శాశ్వతకమిషన్‌కు అర్హులేనంటూ 2020 ఫిబ్రవరి 17న ఇచ్చిన తీర్పులో స్పష్టంచేసింది. అప్పటివరకూ ఆర్మీలో మహిళా అధికారుల సేవలను షార్ట్ సర్వీస్ కమిషన్‌కే పరిమితం చేసారు. మహిళల శారీరక స్వభావాన్ని సామాజిక జీవన వాతావరణాన్ని సాకుగా చూపిస్తూ వారికి శాశ్వత కమిషన్ నిరాకరి స్తున్నారు. ఈ వాదనలను సమర్థిం చలేమని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

# ఎన్‌ఇపి అమలు కోసం ఏరాష్ట్రాన్ని బలవంతపెట్టలేం..

## తమిళ వ్యక్తి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, మే 9:** జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 అమలుచేయాలని ఏ రాష్ట్రాన్ని బలవంతం చేయలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్‌ఈపీని అమలు చేసేలా తమిళనాడు రాష్ట్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ జీఎస్ మణి దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత ధర్మాసనం శుక్రవారం కొట్టివేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ఏ రాష్ట్రాన్ని కూడా ఎన్‌ఈపీని స్వీకరించాలని సుప్రీంకోర్టు కచ్చితంగా చెప్పలేదని జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వివరించింది. రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం 2020ని స్వీకరించాలా, వద్దా అనేది సంకటమైన సమస్య. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ద్వారా సుప్రీంకోర్టు పౌరుల హక్కులను పరిరక్షించడానికి ఆదేశాలు జారీ చేయవచ్చు. జాతీయ విద్యా విధానం 2020 వంటి విధానాన్ని స్వీకరించమని నేరుగా చెప్పలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, జాతీయ విద్యా విధానానికి సంబంధించి రాష్ట్రం తీసుకునే ఏదైనా చర్య ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తే కోర్టు తప్పకుండా జోక్యం చేసుకుంటుందని వెల్లడించింది. అయితే, జాతీయ విద్యా విధానానికి సంబంధించి రాష్ట్రం తీసుకునే ఏదైనా చర్య ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తే కోర్టు తప్పకుండా జోక్యం చేసుకుంటుందని వెల్లడించింది. ఈ సందర్భంగా పిటిషనర్‌ను ఉద్దేశించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు ఎవరు? జాతీయ విద్యా విధానంతో మీకు సంబంధం ఏమిటి? ఈ విషయంలో ఎందుకు ఆసక్తి చూపుతున్నారని కోర్టు పిటిషనర్‌ను అడిగింది. తాను తమిళనాడుకు చెందినవాడినని, ఇప్పుడు దిల్లీలో ఉంటున్నట్లు పిటిషనర్ కోర్టుకు తెలిపారు. తమిళనాడు పాఠశాలల్లో హిందీ బోధించకపోవడం వల్ల హిందీని సులభంగా నేర్చుకోలేకపోతున్నానని ఆయన అన్నారు. పిటిషనర్ తమిళనాడుకు చెందినవాడు కావొచ్చని, అయినప్పటికీ అతను దిల్లీలో నివసిస్తున్నారని, ఇక్కడ హిందీ నేర్చు కోవచ్చని జస్టిస్ పార్ధివాలా అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రం తీసుకునే ఏదైనా చర్య ఎన్‌ఈపీకి వ్యతిరేకంగా ఉంటే, కోర్టు జోక్యం చేసుకోవచ్చని కోర్టు చెప్పంది. అయితే ఈ పిటీషన్ లో అలాంటిదేమీ కనిపించలేదని వివరించింది. రాష్ట్రంలో ఎన్‌ఈపీని అమలు చేయబోమని ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెప్పారు. త్రిభాషా సూత్రం ప్రకారం హిందీని రుద్దే ప్రయత్నమని ఆయన అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ సం.DB/BNG/03/2025-26/6, తేది: 08.05.2025, యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి భువనగిరి, (R&B) డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి భువనగిరి (R&B) డివిజన్‌లో రూ.48.00 లక్షలు, అంచనా విలువ (అరు) 6 బిల్డింగ్ ప్యాకేజ్ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండర్‌దారులు టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.in నుండి 12.05.2025 ఉ.11.00 గం. నుండి ఆపై డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 26.05.2025 మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), డివిజన్: యాదాద్రి భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా
DIPR.No.1657-PP/CL/Advt/1/2025-26, తేది: 09.05.2025

# తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాలు దేశానికి దిశానిర్దేశం

## బెంగళూరు సదస్సులో విడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు, అనుసరిస్తున్న విధానాలు దేశానికి దిశానిర్దేశం చేస్తున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. సామాజిక న్యాయంతో పాటు ఇతర అంశాల్లో తెలంగాణ మాడల్‌ను కేంద్ర ప్రభుత్వం కూడా అనుసరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. బెంగళూరు వేదికగా శుక్రవారం జరిగిన 'ది హిందూ హడిల్-2025' కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. పెట్టుబడుల కోసం ప్రపంచ దేశాలు చైనా ప్లస్ వన్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో దానిని అందిపుచ్చుకోవాలన్న ఆలోచనతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని వాటిని సమగ్రంగా తెలియజేశారు.

మారుతున్న పరిస్థితులకు అను గుణంగా తమ ప్రభుత్వం విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనా రంగాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా అనేక వినూత్న ప్రణాళికలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రపంచ దేశాల్లోని అగ్రగామి నగరాలతో పోటీ పడాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే నెట్ జీరో సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. దేశంలోనే మొట్టమొదటిదిగా ఫ్యూచర్ సిటీకి రూపకల్పన చేశాం. ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను రద్దు చేశామన్నారు.. 360 కి.మీ మేరకు రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించడమే కాకుండా తెలంగాణలో ప్రాంతాల వారిగా పారిశ్రామికీకరణకు సన్నద్ధమయ్యామని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు లోపలి పరిధిలో పారిశ్రామిక పార్కులు, ఐటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆటోమొబైల్ ఇండస్ట్రీ, ఇతర పరిశ్రమలను ఆకర్షించే విధంగా మౌలిక సదుపాయాల కల్పించాలన్నదే ప్రయత్నం. డ్రైపోర్టు నిర్మాణం వంటి అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశామన్నారు. రాష్ట్రానికి 2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించాం, ఇవన్నీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చుతాయన్నారు. మా ప్రభుత్వం సహేతుకమైన ప్రణాళికలతో పెట్టుబడులను ఆకర్షించేందుకు, పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, ఇతర రంగాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుంద న్నారు. ప్రతి అంశాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలన్నదే ప్రయత్నం. ఇటీవల జపాన్ దేశ పర్యటన సందర్భంగా తెలుసుకున్న విషయాల మేరకు ఆ దేశానికి అవసరమైన మానవ వనరులను సమకూర్చడానికి వీలుగా తెలంగాణలో జపనీస్ భాషను నేర్పించాలని సంకల్పించామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉద్యోగ, రాజకీయ సర్వే దేశానికి ఒక మోడల్‌గా నిలిచింది. ఈ సర్వే సమాజాన్ని మరింత సమర్థవంతంగా గుర్తించి సేవలు అందించడంలో దోహదపడుతుందన్నారు. ఇది కేవలం బీసీల కోసమే కాదు. ఈ సర్వే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ ప్రజలకూ ఉపయోగపడుతుందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మాడల్‌ను అమలు చేయాలి. ఈ రకంగా అనేక కోణాల్లో తెలంగాణ రైజింగ్ మొదలైందన్నారు. తెలంగాణలోని వేర్వేరు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐసొలేషన్ గా సాగుతున్న విద్యను ఇంటిగ్రేట్ చేయడం ద్వారా పిల్లల్లో సోషలైజేషన్ ప్రక్రియకు చేపట్టాం, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఒక కీలకమైన నిర్ణయమన్నారు. జనాభాలో దాదాపు 60 శాతమున్న వ్యవసాయ కుటుంబాలకు అండగా ఉండేందుకు అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 25 లక్షలకు పైగా రైతులకు 21,617 కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేశాం. రైతులకు ఏటా 12 వేలు ఇన్ పుట్ సబ్సిడీగా ఇస్తున్నాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.

దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసే రాష్ట్రం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం. అలాగే 67 లక్షల సభ్యులున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తిని అవకాశం, పాఠశాలల నిర్వహణ, యూనిఫామ్ వంటి బాధ్యతలన్నీ వారికే అప్పగించాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 59 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగ యువతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.. స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలోని 105 ఐటీఐలను ఏటీసీలుగా మార్చుతున్నాం. ఇవన్నీ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి మార్గాలను చూపించడంలో భాగంగా చేపట్టామన్నారు డీలిమిటేషన్‌కు మేము వ్యతిరేకం కాదు. కానీ ముందు కేంద్ర ప్రభుత్వం ఆ ప్రక్రియకు సంబంధించి అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపి అందుకు ప్రాతిపదికను స్పష్టంగా వెల్లడించాలి. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం కావాలన్నదే మా డిమాండ్. అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రాలను శిక్షించకూడదు. ఇది సామాజిక, రాజకీయ న్యాయానికి సంబంధించిన అంశం. అందుకే చర్చ జరగాలని అడుగుతున్నామని చెప్పారు.

### సైనికులకు అందరం మద్దతు తెలపాలి

ఈ కార్యక్రమంలో తొలుత ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మొదటగా నేను భారతీయ సైన్యానికి సెల్యూట్ చేస్తున్నాను. దేశాన్ని రక్షించడంలో అహర్ని శలు కృషి చేస్తున్నారు. దేశ రక్షణ కోసం నిరంతరం కాపలాకాస్తోంది. ఈ సమయంలో అందరం సైనికులకు మద్దతు తెలపాలి అని పిలుపునిచ్చారు

# మురళి త్యాగం వెలకట్టలేనిది

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ నివాళి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ త్యాగం, ధైర్యం మరువలేనిది, వెలకట్టలేనిదని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో నివాళులు అర్పించారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళీ నాయక్ మృతి ఆయన కుటుంబ సభ్యులకు తీరనిలోటని మహేష్ కుమార్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీనాయక్ యుద్ధభూమిలో మరణించడాన్న వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన పేర్కొన్నారు. మురళీనాయక్ తల్లిదండ్రులు కోరినట్లు జిల్లా కేంద్రంలో, గోరంట్లలో కల్లితాండలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసి భారతమాత రక్షణకోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో నిలిచేందుకు స్ఫూర్తి పొందాలని ఆయన కోరారు. వీర మరణం పొందిన మురళీ నాయక్ కి నివాళులు అర్పిస్తున్నానని పేర్కొన్నారు మురళీ నాయక్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని తెలిపారు. మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నా అని ఆయన పేర్కొన్నారు.

## సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్

# ఒకరోజు వేతనం విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 9 :** దేశ భద్రతకు అంకితమైన మన సైనిక బలగాలు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న సందర్భంలో, వారి సేవా నిరతికి ఉడతా భక్తిగా తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ ఒక రోజు వేతనం విరాళంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వం, మార్గదర్శనంలో, తమ ఒకరోజు వేతనాన్ని నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళంగా ఇవ్వనుంది. దేశభక్తిని ప్రేరణగా చేసుకుని, సైనికుల పట్ల గౌరవ భావంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రమోహన్, జనరల్ సెక్రటరీ ఏ. భాస్కరరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వానికి ఈ మేరకు అధికారికంగా లేఖను అందించనున్నట్లు వారు తెలిపారు.

# భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో సిఏ పరీక్షలు వాయిదా

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** భారత్-పాక్ మధ్య ఏర్పడిన ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో జరగాల్సిన చార్టెడ్ అకౌంటెంట్స్ (సిఏ)పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ నెల 14 వరకు జరగాల్సిన పరీక్షలను ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసిఏఐ) వాయిదా వేసింది. భారత్, పాక్ దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ నెల 9 నుంచి 14 వరకు జరగాల్సిన సిఏ పరీక్షలన్నింటినీ వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని ఐసిఏఐ ఒక ప్రకటనలో పేర్కొంది.

# రూ. 41 లక్షల గంజాయి పట్టివేత

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** గంజాయి డ్రగ్స్ నియంత్రణ లో భాగంగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. భద్రాచలం ప్రాంతంలోని గోదావరి ఇసుక ర్యాంప్ సమీపంలో అనుమానంగా వెళుతున్నటువంటి కారును తనిఖీలు నిర్వహించగా అందులో 75 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ రమేష్ తెలిపారు. ఒరిస్సా నుంచి రాజస్థాన్‌కు అక్రమంగా తరలిపోతున్న ఈ గంజాయిని శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం దాడి చేసి పట్టుకున్నారు. గంజాయి, కారుతో కలిపి రూ. 41 లక్ష విలువ ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. గంజాయిని తీసుకు వెళుతున్నటువంటి రాజస్థాన్ కు చెందిన అనిల్ కుమార్ శర్మ ముఖేష్ కుమార్ దేవ్‌లను అరెస్ట్ చేశారు. పాల్వంచకు చెందిన దుర్గాప్రసాద్ గంజాయి సరఫరా చేశాడని నిందితులు విచారణలో వెల్లడించారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# 17 నెలల పాలనలో రూ.17లు విడుదల చేయలేదు!

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుంటే తీవ్రపరిణామాలు

## ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఫీజుల బకాయిలు చెల్లించక పోవడంతో రాష్ట్రంలోని అన్నీ డిగ్రీ కాలేజీల వార్షిక పరీక్షలు కాలేజీ యాజమాన్యాలు బహిష్కరిస్తున్నా ముఖ్యమంత్రి అసలు పట్టించు కోవడంలేదు. దీంతో విద్యార్థులు ఒక విలువైన సంవత్సరాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన రాసిన లేఖను మీడియాకు విడుదల చేస్తూ..డిగ్రీ కళాశాలలకు సుమారు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచడంలో పడింది. కొత్త ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లో ఫీజు రియింటర్స్‌మెంట్ కింద 17 రూపాయలు కూడా విడుదల చేయలేదని విమర్శించారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం అన్యాయం.'ప్రస్తుతం అన్నీ యూనివర్సిటీల్లోని విద్యార్థుల డిగ్రీ పరీక్షను కాలేజీ యాజమాన్యాలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ యేడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికి సెలవులు ప్రకటించారు. పరీక్షలు బహిష్కరిస్తున్నారు. పరీక్షలు బహిష్కరించడం కాలేజీ మూసివేయడం విద్యాశాఖ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇది ఒక రకంగా ప్రభుత్వం ఫెయిల్ అయినట్టు లెక్క. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం సరైందికాదు' అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కట్టాలని విద్యార్థులపై వత్తిడి తెస్తున్నా ఫీజులు కట్టకపోతే హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. పరీక్షల్లో పాసైన వారికి సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చే విధంగా, పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే కోర్సు పూర్తి అయిన వారికి సర్టిఫికేట్లు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయాలి.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.జి.చిన్నారెడ్డి, దివ్య.

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 221

**హైదరాబాద్ (బేగంపేట) మే 9, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 221 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 64 దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 10, రెవెన్యూ శాఖకు సంబంధించి 26 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 10, ఇందిరమ్మ ఇళ్ల కోసం 64, ప్రవాసీ ప్రజావాణికి 1 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 46 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణికి పెద్దఎత్తున తరలివచ్చిన ల్యాబ్ టెక్నిషియన్స్ తమ సమస్యలను వివరించగా వాటిని సంబంధిత అధికారులతో చిన్నారెడ్డి ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## నెలాఖరులోగా ప్రెస్ అకాడమీ భవన్ ప్రారంభిస్తాం

## రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



శుక్రవారం నాంపల్లిలోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాంపల్లిలోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలైన జర్నలిస్టులకు, వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు.

మండల, నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలియజేయడంలో ఎంతోమంది జర్నలిస్టులు ఆణి ముత్యాలుగా పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితమైనవాళ్లు ఎంతోమంది ఉన్నారన్నారు.

గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్నచిన్న మరమ్మతులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామన్నారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీ ఖర్చు పెడుతుందని, జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1 లక్షతోపాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3 వేల పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల కింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000లను గరిష్టంగా ఇద్దరికి అందిస్తామన్నారు. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ. 8,98,39,000లు ఆర్థిక సహాయం అందించామన్నారు.

ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అంది స్తున్నారని, గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేర వేస్తున్నారన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్న లిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రేపు ఎప్‌సెట్-2025 ఫలితాలు

## ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025 పరీక్షల ఫలితాలు రేపు(ఆదివారం) విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం తన నివాసంలో విడుదల చేయనున్నారు. ఎప్ సెట్-2025కి 3,06,796 మంది దరఖాస్తు చేయగా.. వారిలో సుమారు 94 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. ఎప్ సెట్‌లో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదిల్లో నిర్వహించగా.. మే 2 నుంచి 4 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించారు. ఎప్‌సెట్‌కి 3,06,796 మంది దరఖాస్తు చేసుకున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీకి 86,493 దరఖాస్తులు రాగా.. ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులు... రెండింటికి 254 దరఖాస్తులు వచ్చాయి. ఏప్రిల్ 29, 30 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరుగగా.. 112 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మే 2 నుంచి 4 వరకు జరిగిన ఇంజనీరింగ్ పరీక్షలకు 124 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఎప్ సెట్ ప్రాథమిక కీని ఈ నెల 4న విడుదల చేయగా.. ఈ నెల 7 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. ఇందుకు సంబంధించిన అభ్యంతరాలపై నిపుణుల కమిటీ శుక్రవారం సమావేశమై.. అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్ కీని ఎప్ సెట్-2025 కమిటీకి సమర్పిం చింది. శుక్రవారం సమావేశమైన ఎప్ సెట్ కమిటీ ఆదివారం ఫలితాలను విడుదల చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న నేపథ్యంలో ఫలితాలను సీఎం స్వయంగా తన నివాసంలో విడుదల చేయడానికి అంగీకరించడంతో ఆదివారం ఫలితాలను విడుదల చేయాలని కమిటీ నిర్ణయించింది. ఆదివారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ఎప్ సెట్ -2025 ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌ను ఎప్పటి నుంచి నిర్వహిస్తారో కూడా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# 6 నెలలు కాల్పుల విరమణ

## మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్

**చర్ల, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజాసంఘాలు, మెజార్టీ రాజకీయ పార్టీలు కలిసి మావోయిస్టు పార్టీకు, ప్రభుత్వానికి నడుమ శాంతి చర్చలు జరపాలనే డిమాండ్‌ను ప్రముఖంగా చేస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని మా నుంచి 6 నెలల వరకు కాల్పుల విరమణను పాటిస్తున్నామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ శుక్రవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. గత కొంతకాలంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)కు, ప్రభుత్వానికి నడుమ శాంతి చర్చలు జరపాలనే డిమాండ్‌ను మొదట తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించారని, దానిలో భాగంగా శాంతి చర్చల కమిటీ ఏర్పడిందని, దేశ వ్యాప్తంగా కొన్ని వందల సంఘాలు, వ్యక్తులు, ప్రముఖులు, పార్టీలు ఇదే డిమాండ్‌ను చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ చర్చల విషయాన్ని పార్టీ అంతర్గతంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారని, సీపీఐ కగార్ ఆపరేషన్‌ను రద్దు చేసి శాంతి చర్చలు జరపాలని ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందని, ఈ కార్యక్రమాలలో మిగతా వామపక్ష పార్టీలన్ని పాల్గొన్నాయని, బీఆర్ఎస్ పార్టీ కూడా తమ రజితోత్సవ సభలో శాంతి చర్చలు జరపాలని తీర్మానం చేసిందని, కొద్ది రోజుల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా శాంతి చర్చలు పరపాలనే డిమాండ్‌ను చేశారని, మాజీ సిఎం కేసీఆర్‌కూడా ఇదే డిమాండ్‌ను ప్రస్తావించారని, బీఆర్ఎస్ నాయకురాలు కవిత కూడా ఇదే డిమాండ్‌ను చేశారని, ఇది హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో ఇంకా అనేకమంది మేధా వులు, ప్రముఖులు ఇదే విషయం మీద ప్రచా రం చేస్తున్నారని, అన్ని వామపక్ష పార్టీలు ఇదే డిమాండ్ మీద పెద్దఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారని, చర్చల ప్రక్రియ అనేది రాష్ట్రంలోను, దేశంలోను ఒక ప్రజాస్వామిక వాతావరణాన్ని తీసుకువచ్చే ప్రయత్నంగా అర్థం చేసుకోవాలని, ఈ ప్రయత్నాలకు సానుకూలతను కలిగించేందుకు మా నుంచి కాల్పుల విరమణను ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయండి

## విశ్వహిందూ పరిషత్ డిమాండ్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** భారత్-పాక్‌ల మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. శత్రుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్,టర్కీ,కెనడా వంటి దేశాల ప్రతినిధులతో అందాల పోటీలు ఎలా నిర్వహిస్తారని విహెచ్‌పి జాతీయ స్పోక్స్ పర్సన్ డాక్టర్ రావి నూతల శశిధర్ శుక్రవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. హైదరాబాద్‌లో రక్షణ రంగం సంస్థల చుట్టూ(డిఆర్‌డిఓ,డిఆర్‌డిఎల్) నివాసాలు ఏర్పాటు చేసుకున్న చేసుకున్న అక్రమ చొరబాటుదారులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసి వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు.

# మనదేశ పోరాటం.. న్యాయపోరాటం

## అందాలపోటీలు వాయిదా వేయండి

## తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 9, ప్రభాతవార్త:** పాకిస్థాన్‌పై మనదేశం చేస్తున్న పోరాటం న్యాయపోరాటమని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భారత జవాన్లు నిర్వహిస్తున్న ఆపరేసన్ సంధూర్‌కు సంఘీభావంగా శుక్రవారం సాయంత్రం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు చౌరస్తా నుండి అశోక్‌నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరై కవిత మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాల మీద మనం యుద్ధం చేస్తూ ఉంటే పాకిస్తాన్ మన సివిల్ ఎయిర్‌ఫోర్స్ మీద దాడి చేస్తున్నారని ఆరోపించారు. మన భారతదేశ సైనికులకు అండగా ప్రతి రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలో సంఘీభావ ర్యాలీలు జరగాలని, దేశంకి, సైనికులకు తోడుగా మనం కూడా నిలబడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకవైపు యుద్ధం జరుగుతూ ఉంటే మరోవైపు మిస్‌వరల్డ్ పోటీలు జరపటం సరికాదని, ఐపీఎల్ ఎలాగైతే వాయిదా వేశారో అదే విధంగా అందాల పోటీలను కూడా వాయిదా వేయాలని ఆమె సూచించారు. ఒక వైపు యుద్ధం జరుగుతూ, ప్రపంచ దేశాలన్నీ మనకు అండగా నిలుస్తున్నాయని, ఇటువంటి సమయంలో మనం కూడా విజ్ఞత ప్రదర్శించి, అందాల పోటీలు వాయాల్సిన అవసరం ఉందని అన్నారు. మేనిఫెస్టో హామీలను అమలుచేయమని ప్రజలు కోరుతూ ఉంటే, ఆ హామీలు నెరవేర్చలేని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలన చేతకాకపోతే, ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవటం చేతకాకపోతే రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చకుండా, తక్షణమే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ , బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జాగృతి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సైనికులకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహిస్తున్న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



# ఆర్‌టిఐ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా జి.చంద్రశేఖర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా డా. జి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. రాజ్‌భవన్ దర్బార్‌హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జి.చంద్రశేఖర్ రెడ్డిచే రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణ రావు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, రాష్ట్ర రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, డీజీపీ జితేందర్, రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుమిదిని, విజిలెన్స్ కమీషనర్ ఎంజి గోపాల్, సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాస రాజు, మాణిక్ రాజ్, శ్రీనివాసులు, రాజ్ భవన్ కార్యదర్శి దాన కిషోర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మహేష్ దత్ ఎక్కా, సీనియర్ ఐఏఎస్ అధికారులు రఘునందన్ రావు, బుద్ధ ప్రకాష్, వినయ్‌కృష్ణారెడ్డి, అడిషనల్ డిజి మహేష్ భగవత్ తదితరులు హాజరయ్యారు. డా. చంద్రశేఖర్‌రెడ్డి ఈ పదవిలో మూడు సంవత్సరాలపాటు లేదా 65 యేళ్ల వరకు ఉంటారు.

# నక్సలైట్లకు మద్దతు ఇస్తారా?

## నా భర్త ఆశయాలను సాధిస్తానంటే అర్థమేమిటి?

## మంత్రి సీతక్కపై బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్ తీవ్రఆగ్రహం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ములుగు జిల్లాలో నక్సలైట్ల పేల్చిన మందుపాతర బారినపడి అమరులైన పోలీసులకి శ్రద్ధాంజలి అర్పించిన సందర్భంగా మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం? అంటూ బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ ప్రశ్నించారు. మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలు బాధ్యతాయుతమైన నాయకురాలిగా చిత్తశుద్ధితో చేసిన చర్యేనా? లేదంటే ఒకవైపు నక్సలైట్లకు పరోక్షంగా మద్దతు తెలుపుతూ, మరోవైపు మౌనం పాటించి ప్రజల్ని మభ్యపెట్టే నాటకమా? అన్నారు. ఇటీవల ఆమె భర్త సంస్మరణ సభలో నా భర్త ఆశయాలను సాధిస్తాను అన్న మంత్రి వ్యాఖ్యలు నక్సలైట్లకు మద్దతు ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వం మీదే ప్రజల్లో అపోహలు కలిగించేలా ఉన్నాయని అన్నారు. ఒక బాధ్యతాయుతమైన మంత్రి ఇలా మాట్లాడటం ఏమిటి? ఇది పూర్తిగా ద్వంద్వ వైఖరి. ఒకవైపు కాగార్ ఆపరేషన్ వద్దు, శాంతి చర్చలు జరగాలి అని చెప్పన్న మంత్రి మరోవైపు అమాయకులైన పోలీసుల ప్రాణాలను తీస్తున్న నక్సలైట్ల ఘాతుకాలపై నోరు విప్పడంలేదన్నారు.

మీరు ప్రభుత్వ మంత్రి కాదా? లేక నక్సలైట్ల దూతలా వ్యవహరిస్తున్నారా? అన్నారు. ములుగు ప్రాంతంలో జరుగుతున్న భారీ స్థాయిలో ఇసుక దందాలు, ఆదివాసీల భూముల దండగ, అధికార దుర్వినియోగం లాంటి దుర్నీతులకు మీరు చీఫ్ పాలకురాలిగా మారారు అన్నారు. ఆదివాసీ హక్కులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తిగా మీరు మౌనంగా ఉండటం అనుమానాస్పదంగా ఉందన్నారు. పోలీసుల ప్రాణాలు తీసే విధంగా ప్రణాళికలు రచించే నక్సలైట్లను సమర్థించడమన్నది దేశద్రోహానికి సమానమని, పోలీసుల అమరత్వాన్ని విస్మరించిన ప్రభుత్వాన్ని, నక్సలైట్లకు మద్దతు ఇచ్చే మంత్రిని ప్రజలు ఏదోరోజు న్యాయస్థానం ముందు నిలబెడతారన్నారు.

# సర్వే విభాగం ఇక మరింత బలోపేతం

## త్వరలో అందుబాటులోకి 5వేల మంది సర్వేయర్లు

## శిక్షణకు 17వ తేదీలో దరఖాస్తు చేసుకోవాలి

## రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి, రాష్ట్రంలో భూములకు సంబంధించి అనేక పంచాయతీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో సర్వే, సెటిల్‌మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నా మని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాప్‌ను జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 402 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఒకవైపు లైసెన్స్ సర్వేయర్లను తీసుకోవడం, మరోవైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులు భర్తీ చేయడం ఇంకొవైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

శుక్రవారం సచివాలయంలో సర్వే, సెటిల్‌మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలం, పట్టణంలో భూవిస్తరణ, భూ లావా దేవీలను బట్టి రాష్ట్రవ్యాప్తంగా 5వేల మంది లైసెన్స్ సర్వేయర్లను తీసుకో నున్నట్లు వెల్లడించారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హత గలిగిన అభ్యర్థుల నుండి ఈ నెల 17 వ తేది వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక సబ్జెక్టుగా ఉండి, కనీసం 60 మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుంచి డ్రాఫ్ట్స్ మన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన విద్యార్హత కలిగి ఉండాలన్నారు. శిక్షణ ఫీజు ఓసీ అభ్యర్థులకు రూ.10వేలు, బిసిఅభ్యర్థులకు రూ.5వేలు, ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు రూ.2500 చెల్లించాల్సి ఉంటుం దన్నారు. ఎంపిక అయిన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో 50 పని



దినాలలో తెలంగాణ అకాడమీ (ల్యాండ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్) ఆధ్వ ర్యంలో శిక్షణ ఇస్తామన్నారు. ఈ మొత్తం ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి వీలైనంత త్వరగా లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, కమిషనర్ ఆఫ్ సర్వే, సెటిల్‌మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖ జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్ఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.మకరందు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ లక్ష్యంగా కార్యాచరణ

## జిల్లా కేంద్రంలో విద్యుత్ సామగ్రి స్టోర్


## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పెరుగుతున్న భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా రానున్న వచ్చే ఐదేళ్లకు కార్యాచరణను రూపొందించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత కెపాసిటీ 20883 మెగావాట్లు కాగా, మొత్తం కాంట్రాక్ట్ కెపాసిటీ తో కలిపి 26183 మెగా వాట్లుగా ఉన్నదన్నారు. 2030 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 24215 మెగావాట్లకు చేరుతుందని సిఇఎ అంచనా వేసిందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది గరిష్ట డిమాండ్‌లో 9.8 శాతం పెరిగిందన్నారు. దీంతో ఈ సారి రాష్ట్రంలో అత్యధిక డిమాండ్ 16877 మెగావాట్లకు చేరుకుంటుందని అంచనా వేసిందని వివరించారు. కానీ రాష్ట్రంలో వాస్తవంగా గరిష్ట డిమాండ్ 17162 మెగావాట్లుగా రికార్డు అయ్యిందన్నారు. అలాగే ప్రస్తుతం 389 గా వున్న ఇహెచ్‌టి సబ్ స్టేషన్లను 2030 నాటికి అదనంగా 122 నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తెలంగాణలోని సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ గతేడాదితో పోల్చుకుంటే 33.69 శాతం పెరిగిందన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో 7913 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థం గల ప్లాంట్లు ఉన్నాయని, 2030 నాటికి 19874 మెగావాట్లకు చేరేలా చర్యలు తీసుకున్నామన్నారు. దీనికి తోడు, తెలంగాణ క్లీన్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా డిస్ట్రిబ్యూటెడ్ రేనేవబుల్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్, జియో థర్మల్, నిజు ఛార్జర్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి విభాగాల్లో సైతం రాణించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని 23 గ్రామాలు, రెండు మండలాలను పూర్తిగా సౌర విద్యుద్దీకరణ మోడల్ గ్రామాలుగా రూపొందించనున్నామన్నారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలను పూర్తిగా సోలరైజేషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. రాష్ట్రం పలు అంతర్జాతీయ సంస్థలకు ప్రముఖ గమ్యస్థానంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థల కార్యాచరణరే తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. దీనికి తోడు ప్రతి జిల్లా కేంద్రంలో ఒక విద్యుత్ స్టోర్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఐఏఎస్, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, వరుణ్‌రెడ్డి, రెడ్ కో ఎండి అనిల తదితరులు పాల్గొన్నారు.

# గ్రేహౌండ్స్ జవాన్ సందీప్ మృతికి ప్రముఖుల శ్రద్ధాంజలి

## అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

## పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్, ఎంపి, కలెక్టర్, సిపి



సందీప్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పిస్తున్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**ఘట్‌కేసర్, మే 9, ప్రభాతవార్త:** మావోయిస్టులు పేల్చిన మందుపాతరలో వీర మరణం పొందిన గ్రేహౌండ్స్ జవాన్ తిక్క సందీప్ అంత్య క్రియలు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. తెలంగాణ-చత్తీస్‌గఢ్ ఔసరిహద్దులో మావో యి స్టులు జరిపిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఘట్‌కే సర్‌కు చెందిన జవాన్ తిక్క సందీప్ అసువులు బాయగా చెందగా పలువురు నివాళులు అర్పిం చారు. ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, రాచకొండ సీపీ సుధీర్‌బాబులు మృతుని ఇంటికి చేరుకొని సందీప్ భౌతికఖాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. సందీప్ కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం శాంతి నెలకొల్పడానికి చేస్తున్న ప్రయత్నంలో పోలీసులు ప్రాణాలు కోల్పోడం భాధాకరమన్నారు. సందీప్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అంబేద్కర్ నగర్‌కు చెందిన మున్సిపల్ పారిశుద్య కార్మికురాలు తిక్క శోభ పెద్దకుమారుడు సందీప్ పోలీస్ ఉద్యోగం సంపాదించి ఎలైట్ ఫోర్స్ గ్రేహౌండ్స్‌లో జూనియర్ కమాండోగా విధులు నిర్వహిస్తున్నారు. ములు గు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం తడపాలగుట్ట అటవీ ప్రాంతంలో జల్లెడ పడుతున్న గ్రేహౌండ్స్ బృందం మావోయిస్టులు అమర్చిన ఐఇడి పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు సందీప్, శ్రీధర్, పవన్‌కళ్యాణ్ ప్రాణాలు కోల్పోయారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన తిక్క సందీప్ మావోయిస్టుల జరిపిన పేలుడులో మృతిచెందగా పలువురు ప్రముఖుల, పోలీసు బలగాలు, బంధు వులు, మిత్రుల, పట్టణ వాసుల అశ్రునయనాల మధ్య శుక్రవారం ఘట్‌కేసర్‌లో అంత్య క్రియలు పూర్తయ్యాయి. స్మశానవాటిక వద్ద పోలీసులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపి గౌరవవందనం సమర్పించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని అక్కడి నుంచి అంతిమ యాత్రలో సందీప్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేరుకొని సందీప్ చితిపై పూలు వేసి నివాళులు అర్పించారు. ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్లు పరుశురాం, రాజువర్మ, శ్రీనివాస్ తదితరులు సందీప్ పాడే మోసి జోహార్లు అర్పించారు.

# దత్తాత్రేయ జీవితం యువ రాజకీయ నాయకులకు ప్రేరణ

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్




శుక్రవారం న్యూఢిల్లీలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ హిందీ అనువాదం జనతాకీ కహానీ, మేరీ ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** యువ రాజకీయ నాయకులకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ జీవితం ప్రేరణ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ హిందీ అనువాదం జనతాకీ కహానీ, మేరీ ఆత్మకథ పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిహార్ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, హరియాణ ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, జి.కిషన్‌రెడ్డి, అర్జున్‌రామ్ మేఘ్వాల్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లా డుతూ తెలుగు రాష్ట్రాల్లో కుల, మతాలకు అతీతంగా అందరూ దత్తాత్రేయను అభిమాని స్తారన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్‌తో ప్రస్థానాన్ని మొదలు పెట్టి బిజెపిలో వివిధ బాధ్యతలను నిర్వర్తించి ఎంపిగా, కేంద్రమంత్రిగా ప్రస్తుతం గవర్నర్‌గా అంచెలంచెలుగా ఎదిగిన వారి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజపేయి నేతృత్వంలో కేంద్రమంత్రిగా బండారు దత్తాత్రేయ పని చేశారని అన్నారు. ఆ తర్వాత మోడీ కేబినెట్లోనూ మంత్రిగా పనిచేశారు. దత్తాత్రేయ జీవితం యువ రాజకీయ నాయకులకు ప్రేరణ. నా రాజకీయ జీవితం కూడా దత్తాత్రేయ చేతుల మీదుగా ప్రారంభమైందన్నారు. ఆయన నాలుగు సార్లు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి నేను ఇప్పుడు ఎంపిగా ఉన్నానని అన్నారు.

చేయిపట్టుకుని రాజకీయాలు నేర్పించారని, ఇది నాకు గర్వకారణంగా ఉందన్నారు. సేవాభారతి ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మురికివాడల అభ్యున్నతికి వారు చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. ఎమర్జెన్సీ సమయంలోనూ ఎన్నో సంఘర్షణలను ఎదుర్కొన్నారు. కానీ ఏనాడూ తన సిద్ధాంతాన్ని వీడలేదు. వారి జీవితంలోని వివిధ దశల్లో గడించిన అపార అనుభవాన్ని పుస్తకరూపంలోకి తీసుకురావడం నిజంగా అభినందనీయం. దత్తాత్రేయ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణ కేవలం రాజకీయ నాయకులకే కాదు దేశ యువతకు ఆదర్శం. యువత ఆయన జీవితం నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు అన్నారు.



# పిఒకెలో పాక్ కీలక బంకర్‌ను ధ్వంసం చేసిన భారత్

**న్యూఢిల్లీ, మే 9:** సామాన్య పౌరులను టార్గెట్ చేస్తున్న పాక్‌కు భారత ఆర్మీ తాజాగా గట్టి షాకిచ్చింది. పీఓకేలో ఉన్న ఓ బంకర్‌ను ధ్వంసం చేసింది. ఈ బంకర్ కేంద్రంగా పాకిస్థాన్ జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో దాడులకు దిగుతున్నట్టు సమాచారం. వాస్తవాధీన రేఖకు ఆవలివైపున పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న బంకర్‌ను నేటి ఉదయం సుమారు 5.44 గంటల సమయంలో భారత దళాలు ధ్వంసం చేశాయి. భారీ పేలుడుతో ఒక్కసారిగా రేగిన మంటల్లో పడి బంకర్ తుత్తునియలైన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ బంకర్ ధ్వంసంతో పాక్‌కు భారత్ గట్టిబుద్ధి చెప్పిందని నిపుణులు చెబుతున్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని భారత్ స్పష్టం చేసిందని అంటున్నారు. వాస్తవాధీన రేఖతో పాటు అంతర్జాతీయ సరిహద్దు వెంబడి గురువారం రాత్రి భారత్ సుమారు 50 పాక్ డ్రోన్లను కూల్చివేసింది. భారత్‌లోని వివిధ ప్రాంతాలపై స్వార్మ్ డ్రోన్లు పంపించేందుకు పాక్ విఫలయత్నం చేసిన తరువాత భారత్ కౌంటర్ డ్రోన్ ఆపరేషన్ పెద్ద ఎత్తున చేపట్టినట్టు తెలుస్తోంది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ సరిహద్దు వెంబడి భారీ ఎత్తున మిసైల్ వ్యవస్థలను మోహరించాయి. ఏప్రిల్ 22 పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించి పాక్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఇక తాజా పత్రికా సమావేశంలో పాక్ దుర్నీతిని భారత్ మరోసారి ఎండగట్టింది. ఆధ్యాత్మిక, మతపరమైన నిర్మాణాలు, విద్యాసంస్థలను కూడా పాక్ టార్గెట్ చేసుకుంటోందని కేంద్ర ప్రభుత్వం ఆధారాలతో సహా పేర్కొంది. పౌర విమానాల మాటున దాడులకు యత్నిస్తోందని మండిపడింది.

# నిమ్స్ ప్రతిష్టకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

## అంతర్గత కలహాలపై మంత్రి సీరియస్

## వార్తలో వచ్చిన కథనం నేపథ్యంలో నిమ్స్‌పై సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** నిజామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్)లో జరుగు తున్న అంతర్గత కలహాలపై వార్త దినపత్రికలో వచ్చిన వార్తా కథనంపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సీరియస్‌గా స్పందించారు. అసలు నిమ్స్‌లో ఏమి జరుగుతుందంటూ సమీక్షను నిర్వహించారు. నిమ్స్ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్టు తెలిసింది. గ్రూపులు లేకుండా అందరూ కలిసి ఐక్యంగా సంస్థ అభివృద్ధికి సమష్టిగా ముందుకు సాగాలని సూచించారు. నిమ్స్‌పై మంత్రి శుక్రవారం సచివాలయంలో సమీక్షను నిర్వహించారు. సెక్రటేరియట్‌లో జరిగిన సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, ఆర్థికశాఖ డిప్యూటీ సెక్రటరీ శైలజ, నిమ్స్ డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్ పాల్గొన్నారు. సమావేశంలో నిమ్స్-2024 ప్రగతి నివేదికను మంత్రికి డైరెక్టర్ బీరప్ప అందజేశారు. ఆరోగ్యశ్రీ పేషెంట్లకు చికిత్స అందించినందుకుగానూ, నిమ్స్‌కు ఆరోగ్యశ్రీ నుంచి వచ్చే డబ్బుల్లో 35 శాతం ఇకపై డాక్టర్లకు, వైద్య సిబ్బందికి అందించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలకు శుక్రవారం సచివాలయంలో జరిగిన నిమ్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024-25లో నిమ్స్ పేషెంట్లకు అందించిన సేవల వివరాలతో కూడిన నివేదికను బీరప్ప మంత్రికి అందజేశారు. 2023 కంటే 2024లో అవుట్ పేషెంట్ల సంఖ్య 12.6 శాతం పెరిగిందని బీరప్ప మంత్రికి చెప్పారు. ఆరోగ్యశ్రీ కింద అడ్మిట్ అయిన పేషెంట్ల సంఖ్య 22.4 శాతం పెరిగిందని.. నిమ్స్‌లో చికిత్స కోసం 2024లో 11 వేల మంది పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఎల్‌వోసీల ద్వారా చికిత్స అందించామన్నారు. 2023లో కేవలం 5800 మందికి మాత్రమే ఎల్‌వోసీ కింద చికిత్స అందించామని బీరప్ప తెలిపారు. గతేడాది కాలంలో నిమ్స్‌లో సుమారు 350 రొబొటిక్ సర్జరీలు చేశామన్నారు. నిమ్స్‌లో పేషెంట్ల సంఖ్య పెరుగుతున్నందున ఇందుకు అనుగుణంగా డాక్టర్లు, స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకునేందుకు అనుమతించాలని మంత్రిని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప కోరారు. దీంతో సుమారు 800లకు పైగా పోస్టుల భర్తీకి మంత్రి అనుమతి ఇచ్చారు. అందులో డాక్టర్లు, నర్సులు సహా అన్ని రకాల పోస్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా నిమ్స్ కొత్త బిల్డింగుల నిర్మాణ పనులపై మంత్రి ఆరా తీశారు. భవనాల నిర్మాణ పనుల ప్రగతిని మంత్రికి అధికారులు వివరించారు. మంత్రి మాట్లాడుతూ క్వాలిటీలో కాంప్రమైజ్ అవకుండా, వీలైనంత వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులపై త్వరలోనే పూర్తి స్థాయిలో సమీక్ష చేస్తానన్నారు. నిమ్స్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని, సుదూర ప్రాంతాల నుంచి చికిత్స కోసం వస్తుంటారని వారి నమ్మకాన్ని నిలబెడుతూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, సిబ్బందికి మంత్రి అభినందనలు



తెలిపారు. ఎమర్జెన్సీ విభాగం నుంచి వీలైనంత త్వరగా సంబంధిత వార్డుకు పేషెంట్లను షిఫ్ట్ చేయాలని.. తద్వారా ఎమర్జెన్సీలో వచ్చిన ఇతర పేషెంట్లకు బెడ్ ఇవ్వడం సులువు అవుతుందన్నారు. పేషెంట్లకు ఎక్కువసేపు అంబులెన్స్‌లో ఉంచొద్దని, రాగానే లోపలకు తీసుకో వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అంతర్గత కలహాలతో నిమ్స్ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకుం టామని మంత్రి హెచ్చరించారు. వార్త పత్రికలో శుక్రవారం ప్రచురితమైన వార్తాకథనంలో నిజాలు చెప్పారని.. గ్రూప్‌లు వద్దని మంత్రి హెచ్చరించారు.

# సరస్వతి పుష్కరాలకు అధికారులను నియమించిన పంచాయతీరాజ్ శాఖ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** సరస్వతీ పుష్కరాల కోసం ప్రత్యేక అధికారులను నియమించిన పంచాయతీరాజ్ శాసరస్వతీ పుష్కరాల పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణ కోసం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీ శాఖ ప్రత్యేక అధికారులను నియమించింది. నలుగురు డిపిఓలు, నలుగురు డి ఎల్ పి ఓ లు, 14 మంది ఎంపీడీవోలు, 28 మంది ఎంపీఓ లు..మొత్తం 50 మంది అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. వీరంతా జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్కు రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాల్లో పేర్కొంది. ఈ అధికారులంతా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సరస్వతి పుష్కరాల్లో ఎక్కడ ఎలాంటి పారిశుధ్య లోపం తలెత్తకుండా కింది స్థాయి సిబ్బందిని సమన్వయ పరుస్తారు.

# యుజిసి నెట్-2025కి దరఖాస్తు గడువు పెంపు

## మే 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్న ఎన్‌టిఎ

హైదరాబాద్, మే 09, ప్రభాతవార్తః దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో జూనియర్ రీసెర్చ్‌ఫెలోషిప్(జేఆర్ఎఫ్), అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల భర్తీతోపాటు పిహెచ్‌డీ చేయడానికి అర్హత సాధించడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్) దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించారు. ఈ నెల 12 వరకు దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) తెలిపింది. మే 7 వరకు ఉన్న గడువును అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు పొడిగించారు. మొత్తం 85 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించనుంది. దరఖాస్తులను ఈ నెల 12 వరకు స్వీకరించడానికి.. ఫీజు చెల్లించడానికి ఈ నెల 13 వరకు అవకాశం కల్పించారు. ఈ నెల 14, 15 తేదిల్లో దరఖాస్తుల్లోన తప్పులను సరిచేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూన్ 21 నుంచి 30 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. జులైలో ఫలితాలను విడుదల చేయనున్నారు. జనరల్ అభ్యర్థులు రూ. 1150 ఫీజు చెల్లించాల్సి ఉండగా.. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఎన్‌సీఎల్ అభ్యర్థులు రూ. 600, ఎస్సీ, ఎస్టీ, పిడబ్ల్యూడి అభ్యర్థులు రూ. 325 చెల్లించాలని ఎన్‌టీఏ పేర్కొంది.

# తుర్కియే డ్రోన్లతో పాక్ భారీ దాడులు

## భారత్‌తో శత్రుత్వం కారణంగా పాక్, బంగ్లాకు డ్రోన్లు సరఫరా



పాక్ ప్రయోగిస్తున్న టర్కీ నిర్మిత బైరెక్టర్ టిబి 2 డ్రోన్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి తరువాత పాక్‌లో నక్కివున్న ఉగ్రమూకలను ఏరివేసేందుకు భారత్ చేబట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఎదు ర్కొనేందుకు దాయాది దేశం ప్రయోగిస్తున్న టర్కీ నిర్మిత బైరెక్టర్ టిబి 2 రకం డ్రోన్లు ఇండియాకు చికాకు కలిగిస్తున్నాయి. గుజరాత్ నుంచి జమ్మూ కాశ్మీర్ వ రకు 1100 కిలోమీటర్లకు పైగా వున్న సరిహద్దుల వెంట భారత్ సైనిక పోస్టులు, గ్రామాలపై పాక్ ప్రయోగిస్తున్న బైరెక్టర్ టిబి 2 డ్రోన్లను భారత సైనికులు కూల్చివేస్తున్నా పలుచోట్ల భారీగా ఆస్తినష్టం జరిగిందని సైన్యం వెల్లడించింది. ఇంతకు పాక్ వద్ద వున్న టర్కీ నిర్మిత బైరెక్టర్ డ్రోన్ల గురించి ఓసారి పరిశీలిస్తే వీ టిలో అనేక ప్రత్యేకతలు వున్నాయి. వాస్తవానికి టర్కీ తయారు చేసిన ఈ డ్రోన్లు ఐదేళ్ల క్రితం అజర్‌బైజాన్, ఉజ్బెకిస్తాన్‌ల మధ్య జరిగిన సరిహద్దు ఘర్షణల స మయంలో బాగా ప్రాచుర్యం పొందాయి. అప్పట్లో అజర్‌బైజాన్‌కు వీటిని టర్కీ సరఫరా చేసింది. తక్కువ ధరకు ఈ డ్రోన్లను అధునాతనంగా కిలో నుంచి 45 కిలోల బరువు గల పేలుడు పదార్థాలను తీసుకువెళ్లే సామర్థ్యం కలిగే విధంగా తయారు చేసిన ఘనత టర్కీదేనని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. యుద్ధ రంగంలో డ్రోన్ల వినియోగం అనేది ఇటీవల కాలంలోనే అందుబాటులో వచ్చింది. అజర్‌బైజాన్, ఉజ్బెకిస్తాన్‌ల యుద్ధం సమయంలో వీటి ప్రత్యేకతలు అందరికి తెలిసి వచ్చాయి. దీని తరువాత టర్కీ డ్రోన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. అనంతరం దాయాది దేశం పాక్ టర్కీ డ్రోన్లను కొనసాగింది. మూడేళ్ల క్రితం జమ్మూ కాశ్మీర్ సరిహద్దులో మిలటరీ స్థావరంపై ఇవే డ్రోన్లను ఉగ్రవాదులు ప్రయోగించి కొంతమేర నష్టం కలిగించారు. భారత్‌తో వున్న శత్రుత్వం కారనంగా టర్కీ వీ టిని పాక్‌కు విరివిగా అందజేస్తోంది. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్ కూడా వీటిని కొని భారత సరిహద్దుల్లో భారీగా మొహరించింది. ఇక ఆపరేషన్ సిందూర్ తరు వాత పాక్ భారత్‌పై వరుసగా ప్రయోగిస్తున్న డ్రోన్లు టర్కీలో తయారైనవే. వీటిని టర్కీలోని బైకర్ అనే కంపెనీ తయారు చేయడంతో ఈ డ్రోకు బైరెక్టర్ టిబి 2 అని పేరును ఖరారు చేశారు. గతంలో భారత్‌తో టర్కీ మంచి సంబంధాలు కలిగి వుండేది. అయితే ఐదేళ్ల క్రితం జమ్మూ కాశ్మీర్ విషయంలో పాక్‌కు అనుకూల ంగా టర్కీ వ్యాఖ్యలు చేయడం, దీనిని భారత్ ఖండించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు చెడిపోయాయి. దీని తరువాత టర్కీ పాక్‌తో దోస్తీ చేస్తూ డ్రోన్ల ను ఇవ్వసాగింది. ఇక టర్కీ దేశం తాను తయారు చేస్తున్న అధునాతన డ్రోన్ల ద్వారా ఏటా రెండు బిలియన్ల డాలర్ల ఆదాయాన్ని సంపాదిస్తోంది. ప్రపంచంలో నే అతి పెద్ద యుఎవి ఎగుమతిదారుగా టర్కీకి పేరుంది. బైరెక్టర్ టిబి2 యుసిఎవి డ్రోన్ల కోసం 34 దేశాలతో వీటిని తయారు చేస్తున్న బైకార్ కంపెనీ ఒప్పం దం చేసుకుంది. దీని తరువాత రెండవ రకం ఉకావ్ డ్రోన్ల కోసం మరో 11 దేశాలతో ఒప్పందం చేసుకుంది. పాక్ వాడుతున్న బైరాక్టర్ టిబి 2 రకం డ్రోన్లు భా రీగా పేలుడు పదార్థాలను తరలిస్తూ లక్ష్యాల వైపు వస్తుండగా వీటిని భారత సైన్యం గాలిలోనే పేల్చేస్తున్నాయి. డ్రోన్ల కొనుగోలులో భారత్ ఇటీవలే ఫ్రాన్స్‌తోఒప్పందం చేసుకుని పాక్ ప్రయోగిస్తున్న డ్రోన్లను కూల్చేస్తోంది. అయితే కొన్నిమాత్రం నష్టాలను కలిగిస్తున్నాయి.



టర్కీ తయారు చేసిన మానవరహిత జెట్ విమానం

### మానవరహిత ఫైటర్‌జెట్ కిజిలెల్కా తయారు చేసిన టర్కీ

ఇదిలా వుండగా డ్రోన్ల తయారీలో అగ్రభాగాన వున్న టర్కీ తాజాగా మరో అడుగు ముందుకేసి ఏకంగా మానవరహిత ఫైటర్ జెట్ విమానాన్ని తయారు చేసింది. దీనికి కిజిలెల్కాగా నామకరణం చేసింది. పూర్తిగా స్వదేశీ టెక్నాలజితో రూపొందించిన ఈ ఫైటర్ జెట్ అన్ని పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకుందని ఆ దేశ రక్షణ శాఖ ప్రకటించింది. వీటిని కొనుగోలు చేసేందుకు పాక్ రెడీ అవుతుండగా భారత రక్షణ రంగ నిపుణులు రక్షణ శాఖను అప్రమత్తం చేశారు. టర్కీ తయారు చేసిన మానవరహిత ఫైటర్ జెట్‌లు పాక్‌కు చేరకముందే వీటికి విరుగుడు కనుగొనాలని నిపుణులు కోరుతున్నారు.

# ఎపి మద్యం కుంభకోణం కేసులో నిందితులకు సిట్ నోటీసులు

**విజయవాడ, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు పెంచింది. హైదరాబాద్ లో ఈ కేసు నిందితులైన కృష్ణమోహన్ రెడ్డి ధనుంజయరెడ్డి బాలాజీ గోవిందప్ప నివాసాలు, కార్యాలయాలకు వెళ్లిన సిట్ అధికారులు అక్కడ నోటీసులు జారీ చేశారు. మే 11వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణ కోసం విజయవాడలోని సిట్ కార్యాలయానికి రావాలని తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో దాదాపు రూ.3200 కోట్లకు పైగా ముడుపుల రూపంలో చేతులు మారాయన్న ఆరోపణలపై సిట్ ప్రాథమిక ఆధారాలు సేకరించింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీదర్ రెడ్డితోపాటు మరికొందరి స్టేట్‌మెంట్ల ఆధారంగా సిట్ సమాచారం సేకరించింది. పాలసీ రూపకల్పన ఏ స్థాయిలో ఏ అధికారిని నియమించాలనే విషయంలో దనుంజయరెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ చెబుతోంది. మద్యంపాలసీ రూపకల్పన సరఫరాదారుల నుంచి ముడుపుల వసూళ్ల ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో వీరి పాత్ర ఉందని భావిస్తోంది. పర్సంటేజ్‌ల గురించి చర్చించేందుకు ధనుంజయరెడ్డి కృష్ణమోహన్‌రెడ్డి మద్యం కంపెనీ యజమానులతో హైదరాబాద్ తాడేపల్లిలో పలుమార్లు సమావేశం అయ్యారని వసూలు చేసిన సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని సిట్ దర్యాప్తులో ఆధారాలు సేకరించింది. ఆ సొమ్ము షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని సిట్ దర్యాప్తులో ఆధారాలు సేకరించింది. ఆ సొమ్ము అంతిమంగా ఎవరి ఖాతాకు చేరిందనే విషయం దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# ‘థగ్ లైఫ్’ ఆడియో లాంచ్ వాయిదా



ఉలగనాయగన్ కమల్ హాసన్, విజనరీ డైరెక్టర్ మణిరత్నం మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ థగ్ లైఫ్. భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా సిద్ధమవుతోంది. జూన్ 5న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో మే 16న భారీస్థాయిలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించాలని టీమ్ భావించింది. అయితే, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ఈ వేడుక వాయిదా వేసినట్లు చిత్ర బృందం తెలియ జేసింది. ఈ మేరకు కమల్‌హాసన్ ఆర్ట్ కెన్ వెయిట్‌ఇండియా కమ్స్ ఫస్ట్ అంటూ స్టేట్‌మెంట్ రిలీజ్ చేశారు. మన దేశ సరిహద్దుల్లో చోటు చేసుకున్న పరిణామాలు, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మే 16న నిర్వహించాల్సిన థగ్ లైఫ్ ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నాము. మన దేశాన్ని రక్షించడంలో మన సైనికులు అప్రతిహత ధైర్యంతో ముందుండి పోరాడుతున్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని భావిస్తున్నాం. ఇది సంఘీభావానికి సమయమని నమ్ముతున్నాను. కొత్త తేదీని త్వరలో సముచితమైన సమయంలో ప్రకటిస్తాం. ఈ సమయంలో మన దేశాన్ని కాపాడుతూ అప్రమత్తంగా ఉన్న మన సైనికుల గురించి మనం ఆలోచించాలి. పౌరులుగా మనం సంయమనంతో, సంఘీ భావంతో స్పందించాలి అని కమల్ హాసన్ తెలియ జేశారు.

# ‘కర్మణ్యేవాధికారస్తే’ ట్రైలర్ రిలీజ్

బ్రహ్మాజీ, శత్రు, మాస్టర్ మహేంద్రన్ కీలక పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ కర్మణ్యేవాదికారస్తే. క్రైం ఇన్వెస్టిగేషన్ జానర్‌లో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ నేడు(గురువారం) రిలీజైంది. 2.38 నిమిషాలు ఉన్న ఈ ట్రైలర్లో ఫైట్స్, గన్ ఫైరింగ్, రొమాన్స్, థ్రిలింగ్ వంటి సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మూవీ ట్రైలర్లో బీజీఎమ్ హైలెట్గా నిలుస్తోంది. ఈ సినిమాలో ముఖ్యపాత్రల్లో బ్రహ్మాజీ, శత్రు,బెనర్జీ తదితరులు కనిపించనున్నారు. క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ ఉషస్విని ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. అమర్ దీప్ చల్లపల్లి డైరెక్టర్‌గా చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ప్రభు ముఖ్య అతిథిగా హాజరై టీమ్‌కి విషెస్ చెప్పారు. హీరో మాస్టర్ మహేంద్ర మాట్లాడుతూ, నాకు సినిమా చేయటం అంటే చాలా ఇష్టం. కానీ ఏదో ఒక కేరక్టర్ చేశాం అని అన్నట్లుగా కాకుండా మంచి కథలు చేయాలని నాకు అనిపిస్తుంది. అలా అనుకుంటున్న టైంలోనే ఈ సినిమాని నాకు చెప్పారు డైరెక్టర్. ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా వుంటుంది. ఫస్ట్ హాఫ్ ఒక బాడీ లాంగ్వేజ్ ఉంటుంది, సెకండ్ హాఫ్‌లో ఒక బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. నాకు సినిమా తప్ప ఇంకా ఏమి తెలియదు. నాలాగా సినిమానే ప్రపంచం అనుకునే వాళ్ళకి ఇలాంటి ఒక డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ దొరకడం చాలా కష్టం. సినిమా మీద వున్న నమ్మకంతో ప్రొడ్యూసర్ గారు ఈ సినిమాను ముందుకు తీసుకువెళ్లారు. బ్రహ్మాజీని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగాను. ఈ సినిమాలో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. థ్యాంక్ యూ అన్నారు. బెనర్జీ మాట్లాడుతూ, ‘కర్మణ్యే వాదికారిస్తే అనేది ఒక పాజిటివ్ అండ్ పవర్ ఫుల్ ఎమోషనల్ టైటిల్. టైటిల్‌తోనే ఫస్ట్ పాజిటివ్ వైబ్ కనిపించింది, ఆ తర్వాత ఇప్పుడు పోస్టర్స్ చూస్తుంటే మరింత పెరిగింది. బ్రహ్మాజీ, శత్రు, మహేంద్ర అండ్ హీరోయిన్స్ వీళ్ళందరూ కూడా చాలా బాగా చేశారు. ట్రైలర్ చాలా బాగుంది. ట్రైలర్ చూస్తుంటే ఈ సినిమాలో ఇన్ డెప్త్ స్టోరీ ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ సినిమాలో కొత్త వాళ్ళు చేశారా లేదా పాత వాళ్ళు చేశారా అనేది కాకుండా ఎంత బాగా చేశారు అనేది ఈ సినిమాలో కనిపిస్తుంది. సినీ ఇండస్ట్రీలో కొత్త జనరేషన్ వాళ్లు చాలా చక్కగా ప్రోగ్రెసివ్‌గా చేస్తున్నారు. కరోనా తరువాత సినిమాలు థియేటర్ వరకు వెళ్లడం కష్టమైపోతుంది అలానే సినిమాలు చచ్చి పోతున్నాయి. కొన్ని సినిమాలు మాత్రం చిన్నవి పెద్దవి అన్న తేడా లేకుండా మంచి సక్సెస్‌ని అందుకుంటున్నాయి. ఈ సినిమా కూడా అలాగే సక్సెస్ అవుతుంది అని నేను అనుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్ అని అన్నారు. హీరోయిన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా మిత్రులకు చాలా థ్యాంక్స్. ఈ స్టేజ్ నాకు చాలా స్పెషల్ ఎందుకంటే ఇది నా ఫస్ట్ డెబ్యూ సినిమా. నన్ను నమ్మి నామీద నమ్మకంతో ఇలాంటి ఒక చాలెంజింగ్ రోల్ ఇచ్చినందుకు డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ ఇద్దరికీ చాలా థాంక్స్. మహేందర్‌తో కలిసి నటించడం చాలా బాగుంది. మా సినిమాని అందరూ సపోర్ట్ చేయాలి ఎందుకంటే ఒక మంచి సినిమా నీముందుకు తీసుకువస్తున్నాం. ట్రైలర్ కూడా చాలా బాగుంది సో ప్లీజ్ సపోర్ట్ అవర్ ఫిలిం అని అన్నారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా ఒక విషయం గురించి మాట్లాడుకోవాలి. అదే ఆపరేషన్ సింధూర్.. ఇలాంటి ఒక స్పెషల్ రోజున పాత్రికేయ మిత్రులను కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంటుంది. శత్రువులు ఎక్కడో ఉండరు మన చుట్టూనే మన ఇంట్లోనే ఉంటారు అని ఒక చక్కటి కాన్సెప్ట్‌తో డైరెక్టర్ ఈ సినిమాని మన ముందుకు తీసుకు వస్తున్నారు. ఈసినిమా స్టార్ట్ చేసిన కొత్తలో సినిమా మీద ఒపీనియన్ చాలా తక్కువగా ఉండేది కానీ రోజురోజుకీ షూటింగ్ టైంలో ఈ కంటెంట్ చూస్తే చాలా ఆశ్చర్యంకలిగింది. కంటెంట్ ఏంటి ఇంత బాగుంది అనిపించింది. ఇందులో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. క్లైమాక్స్ చాలా అద్భుతంగా డిజైన్‌చేశారు. డైరెక్టర్‌అండ్‌ప్రొడ్యూసర్ ఇద్దరు కూడా ఎంతో ఫ్యాషన్ ఉన్న వ్యక్తులు.



# ‘శుభం’లో నన్ను ఆదరించినందుకు థాంక్స్

ప్రముఖ కథానాయిక సమంత నిర్మాతగా మారుతూ నిర్మించిన తొలిచిత్రం శుభం. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయపథంలోకి దూసుకెళుతోంది. ఈ చిత్రంలో ముఖ్య పాత్రదారుల్లో ఒకరిగా నటించిన గవిరెడ్డి శ్రీనివాస రావు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ, శుభం చిత్రం ఘనవిజయం సాధించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ముఖ్యంగా సినిమాతో పాటు అన్ని పాత్రలను ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా నా పాత్రను కూడా ఆడియన్స్ బాగా ఆదరిస్తున్నారు. ప్రతి ఒక్కరూ నా పాత్ర గురించి మాట్లాడుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉంది. నా పాత్రతో అందరూ కనెక్ట్ అవుతున్నారు. బాగా ఎంజాయ్ చేస్తున్నారు. త్వరలోనే ప్రతి థియేటర్‌కు వెళ్లి ప్రేక్షకులను నా యూనిట్‌తో పాటు కలవబోతున్నాను. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన సమంతకి, దర్శకుడికి నా ధన్యవాదాలు. భవిష్యత్‌లో ప్రేక్షకులను మరిన్ని మంచి పాత్రలతో అలరిస్తాను అన్నారు.



# ఒకప్పటి హీరో ఇప్పుడు బుల్లితెరకు ఫేమస్

సాధారణంగా సినీరంగంలో ఒకరికి ఒకరు బంధువులు అవుతారని వింటుంటాం. ఒకే ఫ్యామిలీకి చెందిన పలువురు ప్రముఖులు ఇండస్ట్రీలో తమకంటూ సెపరేట్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. కొందరు హీరోహీరోయిన్లుగా.. మరికొందరు సహాయ నటులుగా స్థిరపడితే.. ఇంకొందరు సింగర్స్ అవుతుంటారు. కానీ ఈ స్టా మధ్య ఉండే బంధుత్వం గురించి ఎప్పుడూ బయటకు రాదు. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఒకరికి ఒకరు బంధువులు అవుతున్నారని తెలిసి నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు. ఇప్పుడు బుల్లితెరపై వరుస సీరియల్స్ ద్వారా ప్రేక్షకులను అలరిస్తున్నారు సాయి కిరణ్. కానీ ఒకప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరో.. హీరోగానే సినీప్రయాణం స్టార్ట్ చేసిన సాయి కిరణ్ ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారారు. ప్రస్తుతం సీరియల్స్ లో తండ్రి, మామ పాత్రలు పోషిస్తున్నారు. కానీ మీకు తెలుసా.. సాయి కిరణ్ ప్రముఖ సింగర్ సుశీలమ్మకు దగ్గరి బంధువు అంట. ఈ విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు సాయి కిరణ్. తరుణ్ నటించిన నువ్వే కావాలి సినిమాతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత ప్రేమించు మూవీతో నటుడిగా మంచి మార్కులు కొట్టేశాడు. తెలుగులో పలు చిత్రాల్లో నటిస్తూ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ కనిపించాడు. ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరమైన సాయి కిరణ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో సీరియల్స్ చేస్తున్నాడు. గతేడాది తన తోటి నటిని రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. సాయి కిరణ్ తండ్రి రామకృష్ణ ఇండస్ట్రీలో ఫేమస్ సింగర్. పి. సుశీలమ్మ సాయి కిరణ్‌కు నానమ్మ వరుస అవుతుందట. తన తండ్రికి సుశీలమ్మ పిన్ని అని.. అలా తనకు నానమ్మ అవుతుందని చెప్పుకొచ్చాడు సాయి కిరణ్. గుప్పెడంత మనసు సీరియల్లో మహేంద్ర పాత్రతో మరింత ఫేమస్ అయ్యాడు.





# ‘శక్తిమతి’ మోషన్ పోస్టర్ విడుదల

ప్రొడ్యూసర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, 1947 నుండి ఒక లైన్ తీసుకొని డెవలప్ చేసి నాకు చెప్పారు, మా డైరెక్టర్ రామకృష్ణ, అది నాకు నచ్చి సినిమా తీశాను. ఈ జనరేషన్ వాళ్ళు తప్పకుండా చూడాల్సిన సినిమా. ఆగస్టులో మీ ముందుకు రాబో తుంది. డైరెక్టర్ డి. రామకృష్ణ మాట్లాడుతూ, మా గురువు వి.వి. వినాయక్ చేతుల మీదుగా మోషన్ పోస్టర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. మా ప్రొడ్యూసర్ వెంకటేష్ గౌడ్, సినిమాని కాంప్రమైజ్ కాకుండా తీశారు. ప్రజెంట్ సంగీత యువ సంచలనం భీమ్స్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. భాను మాస్టర్ చక్కటి కొరియోగ్రఫీ ఇచ్చారు. ఇందులో దాదాపు 30 నిమిషాలు విఎఫ్ఎక్స్ ఉంది, దాని వల్ల మాకు చాలా టైమ్ పట్టింది, ప్రస్తుతం డబ్బింగ్ పనిలో ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ మొత్తం ఫినిష్ చేసుకొని ఆగస్టులో మీ ముందుకు వస్తున్నందుకు ఆనందంగా ఉంది. మీ అందరూ మమ్మల్ని ఆదరిస్తారు అని కోరుకుంటున్నాము అన్నారు.

హెబ్బా పటేల్, సుమన్, శ్రావణ్,శ్రీధర్ తదితరులు నటించిన ఈ చిత్రానికి నిర్మాత: వెంకటేష్ గౌడ్



ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పి.రమణ రెడ్డి
సంగీతం: భీమ్స్
లిరిక్స్: కె కల్పన మాణిక్
కెమెరా: కె చిట్టి బాబు, ఆర్ట్ డైరెక్టర్: మూర్తి
పి ఆర్ ఓ: బి. వీరబాబు
ఎడిటర్: పి.రామకృష్ణ
స్టోరీ స్క్రీన్ ప్లే డైరెక్షన్: డీ: రామకృష్ణ.

# కంగన ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్

నేషనల్ అవార్డు విన్నర్ కంగనా రనౌత్ టాలెంట్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఎన్నో సినిమాలతో నటిగా తనను తాను ప్రూవ్ చేసుకున్న కంగనా నుంచి రీసెంట్‌గా ఆడియన్స్‌ను ఇంప్రెస్ చేసే సినిమాలేవీ రాలేదు. ఎమర్జెన్సీ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమా చేస్తే ఆ సినిమా కంగనా ఆశలపై నీళ్లు చల్లింది. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీగా ఈ సినిమాలో కంగనా కనిపించింది. ఈ సినిమాలో కంగనా నటనకు మంచి ప్రశంసలు వచ్చినప్పటికీ సినిమా మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఆ సినిమా తర్వాత కంగన నుంచి మరో సినిమా వచ్చింది లేదు. అయితే ఇప్పుడు కంగన ఓ హాలీవుడ్ సినిమాలో నటిస్తుందని తెలుస్తోంది. బ్లెస్డ్ బి ది ఈవిల్ అనే హాలీవుడ్ సినిమాలో కంగన ఛాన్స్ అందుకున్నట్టు సమాచారం. హార్రర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో కంగన టైలర్ పోజీ, స్కార్లెట్ రోజ్ స్టాలోన్ తో కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. లయన్ మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఈ సమ్మర్‌లోనే న్యూయార్క్‌లో మొదలవనుంది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం యూఎస్‌ఏలోనే జరుగుతుందట. గతంలో టైలింగ్ పాండ్, న్యూ మీ సినిమాలకు దర్శకత్వం వహించిన అనురాగ్ రుద్ర ఈ బ్లెస్డ్ బి ది ఈవిల్ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా కోసం పలువురు టాప్ టెక్నీషియన్లు పని చేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్న కంగన కొత్తగా ఏ బాలీవుడ్ సినిమానూ ఒప్పుకుంది లేదు.







# మైత్రీ మూవీ మేకర్స్ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్


ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్‌లో ఓ సినిమా రూపొందుతోంది. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. మే 15న రామ్ పోతినేని పుట్టినరోజు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన కొత్త సినిమా టైటిల్ అధికారికంగా అనౌన్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఇందులో సాగర్ పాత్రలో రామ్ పోతినేని, మహాలక్ష్మి పాత్రలో భాగ్యశ్రీ బోర్సే కనిపించనున్నారు. రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ఇతర తారాగణం. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: సిద్ధార్థ్ నూని, మ్యూజిక్: వివేక్ మెర్విన్, సీఈవో: చెర్రీ, ప్రొడక్షన్ హౌస్: మైత్రి మూవీ మేకర్స్, ప్రొడ్యూసర్స్: నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్, కథ, కథనం, దర్శకత్వం: మహేష్ బాబు పి.



# ‘వీడీ 14’ కొత్త పోస్టర్ లాంచ్

హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్స్ మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్ కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ వీడీ 14. ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యంతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుంది. విజయ్ సరసన రశ్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌తో శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో ధ్యానముద్రలో ఉన్న విజయ్ దేవరకొండ స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది. బ్రిటీష్ పాలన కాలం నేపథ్యంగా వచ్చిన చిత్రాల్లో ఇప్పటిదాకా ఎవరూ తెరకెక్కించని కథాంశంతో వీడీ 14 ఒక పవర్ ఫుల్ మూవీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించబోతున్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్ధ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందుతోంది.

నటీనటులు: విజయ్ దేవరకొండ, తదితరులు
టెక్నికల్ టీమ్: పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), బ్యానర్స్: మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్,
నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్. రచన, దర్శకత్వం: రాహుల్ సంకృత్యన్.



# పాతవే.. కొత్తగా !



ఏట్ ఇష్టపడి కొనుక్కున్న జీన్స్.. రెండుమూడు ఉతుకులకే రంగు మారిపోతుంటాయి. తెలుపు డ్రెస్సులూ, చీరలూ అంతే, నిర్వహణ లోపం వల్ల పసుపు రంగులోకి వస్తుంది. మరి వీటన్నింటికి కొత్త లుక్ ఇవ్వడానికి ఇప్పుడంతా డై చేస్తున్నారు. ఒకే తరహా డైయింగ్‌లో కొత్తదనం ఏముంటుంది? వీటిలో చాలా రకాలు ఉన్నాయి. అవేంటంటే.. డైలాగనుకునే దుస్తుల్ని ఓ పద్ధతి, అక్కడక్కడ గట్టిగా ముడుపులు వేయాలి. తర్వాత రంగునీటిలో ముంచి తీయాలి. దీనివల్ల వస్త్రం అంతా ఒకే రంగు రాకుండా... గుండ్రంగా అక్కడక్కడ డిజైన్లు వస్తాయి. దీన్ని 'టై అండ్ డై' అంటారు. .. మల్టీ కలర్స్‌ను ఇష్టపడుతున్నారిప్పటి తరం అమ్మాయిలు. అలాంటి వాళ్లు... రెండు మీకు రంగుల్ని కలిపి... దుస్తులకు పైభాగం అంతా ఒకటి... కింద ఇంకోటి వేస్తే సరి. మల్టీకలర్ దుప్పటా లేదా టాప్ సులువుగా తయారవుతుంది. దీన్ని 'ఓంబ్రే డై' అంటారట. మనకు నచ్చిన డిజైన్లను... చెక్కపై చెక్కించుకుని స్టాంప్స్ ఫ్యాబ్రిక్‌పై ముద్రించినా, బ్రష్ లేదా కుంచెతో నచ్చిన ఆకారాల్ని గీసిన కొత్త లుక్ మీ సొంతమవుతుంది. దీన్ని 'బ్రష్ లేదా బ్లాక్స్ డై' అంటారు. దుస్తులను మడిచి... దానికి క్లిప్పులూ, రబ్బర్ బ్యాండ్ల సహాయంతో బిగుతుగా కట్టి ఉంచాలి. □

# ముత్యమంత మొటిమే కదా?



**అందంగా మెరిసే ముఖంపై చిన్న మొటిమ వచ్చినా అమ్మాయిలకు ముచ్చెమటలు పోస్తాయి. ఇందుకు హార్మోన్ల ప్రభావంతో పాటు అధిక జిడ్డు, దుమ్మూధూళీ, ఆహారపుటలవాట్లు.. వంటి ఎన్నో కారణాలు.** అలాగని వీటిని తగ్గించుకోవడానికి ఖరీదైన క్రీములు వాడుతున్నారా? అవేం అక్కర్లేదు..ఇంట్లోని పదార్థాలతో ఈ చిట్కాలు పాటించి చూడండి.

✦దాల్చిన చెక్కలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలకు కారణమైన బ్యాక్టీరియాని చంపేస్తాయి. రెండు చెంచాలు తేనె, కాసిన్ని పాలు, చెంచా దాల్చిన చెక్కపొడి కలుపుకోవాలి. దీన్ని ముఖానికి పూతలా వేసి పావు గంట తరవాత గోరువెచ్చని నీళ్లతో ఇలా చేయడంవల్ల మొటిమలు తగ్గడమే కాదు, మచ్చలూ పోతాయి. ✦ జిడ్డుని తొలగించి మొటిమలు రాకుండా బొప్పాయి అడ్డుకుంటుంది. బాగా పండిన బొప్పాయి గుజ్జులో పంచదార, పెరుగు కలిపిముఖానికి రాసి మృదువుగా మర్దన చేయాలి. అపై గోరువెచ్చని నీళ్లతో కడిగేసుకోవాలి. రెండు చెంచాల నారింజ తొక్కల పొడికి తగినన్ని పాలు చేర్చి ముఖానికి రాసి ఇరవై నిమిషాల తరవాత కడిగేయాలి. వీటితో మొటిమలు తగ్గడమే కాదు చర్మం కొత్త మెరుపుతో కనిపిస్తుంది. ✦ కలబంద గుజ్జులో కాస్త నిమ్మరసం తేనె కలిపి రోజూ రాసి ఆరనివ్వండి ఇలా పదిహేను రోజులు చేస్తే క్రమంగా మొటిమలు తగ్గుముఖం పడతాయి. □

# ఆమె సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు



**'ప్యాడ్‌మ్యాన్'గా పేరొందిన అరుణాచలం మురుగనాథమ్ గురించి మనం విన్నాం. తమ ప్రయత్నాలతో నెలసరిని సౌకర్యంగా మార్చిన 'ప్యాడ్ విమెన్'లూ కొందరున్నారు. అయితే ఈ 'ప్యాడ్ గ్రాండ్‌మా' రూటే సెపరేటు! ఎలాంటి సామాజిక సమస్యైనా చేయి చేయి కలిపినప్పుడే మార్పు సాధ్యమని నమ్మిన ఆమె. తాను ప్రారంభించిన నెలసరి యజ్ఞంలో దేవవ్యాప్తంగా ఎంతోమందిని భాగస్వాముల్ని చేసింది.** తన ఎన్జీవో ద్వారా వివిధ రాష్ట్రాల్లో సహజసిద్ధమైన నెలసరి ఉత్పత్తుల తయారీ కేంద్రాల్ని ప్రారంభించి.. అక్కడి మహిళలకు ఉపాధి కల్పించడమే కాదు.. నెలసరి సమయంలో ఆరోగ్యంగా, సౌకర్యంగా ఉండేలా కృషి చేస్తోంది. అంతేకాదు.. నెలసరిపై ఈ సమాజంలో ఉన్న అపోహల్ని, మూసధోరణుల్ని బద్దలుకొట్టేందుకు పాటుపడుతోంది. ఈ దశాబ్దాల ప్రయత్నమే ఇటీవలే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక 'ప్రైడ్ ఆఫ్ ఎన్ఐడీ' అవార్డు అందుకునేలా చేసింది. ఈ నేపథ్యంలో ఈ 'ప్యాడ్ దాదీ' గురించి తెలుసుకుందాం..

**నానమ్మ తీరు నచ్చేది కాదు! .......**

కర్ణాటకకు చెందిన సంప్రదాయ కుటుంబంలో పుట్టిపెరిగింది లక్ష్మి. ఆమె కుటుంబంలో పట్టింపులు, నమ్మకాలు ఎక్కువ. చిన్నతనంలో ఎక్కువగా నానమ్మ దగ్గరే ఉన్న ఆమె.. అక్కడే పుష్పవతి అయింది. అయితే రుతుచక్రం, నెలసరి, ఈ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఈ విషయాలేవీ అప్పటికి ఆమెకు తెలియవు. ఏ సందేహమొచ్చినా తన బామ్మను అడిగేది. ఆమె పాత కాలపు వ్యక్తి కావడంతో నెలసరికి సంబంధించి అనేక మూఢ నమ్మకాలు ఉండేవి.. అవి తనకు నచ్చేవి కావు అంటోంది. లక్ష్మి.

'నాటి తరానికి చెందిన మా నానమ్మ నెలసరి సమయంలో నాకు బోలెడన్ని ఆంక్షలు పెట్టేది. ఈ పని చేయకూడదు, ఈ వస్తువు ముట్టుకోకూడదు.. అని చెబుతుండేది. పొరపాటున ఈ విషయంలో ఏదైనా సందేహం వచ్చి అడిగినా ఆమె చెప్పే సమాధానంతో నా మనసు మరింత ఆందోళనకు గురయ్యేది. మహిళల జీవితంలో నెలసరి అనేది సహజంగా చోటు చేసుకునేదే ఇదే మూసధోరణిలో ఉండిపోవాలను కోలేదు. సౌకర్యంగా ఆస్వాదించేలా చేయాలనుకున్నా. ఈ ఆలోచనే పెద్దయ్యాక నెలసరిపై పోరాటం చేసేందుకు, ఈ అంశంపై అవగాహన పెంచేందుకు దోహదం చేసింది. అంటూ తన ఫస్ట్ పిరియడ్ అనుభవాల్ని నెమరు వేసుకుంది లక్ష్మి.

'నెలసరి విషయంలో ఇప్పుడిప్పుడే సమాజంలో సానుకూల మార్పులొస్తున్నా.. కొన్ని దశాబ్దాలకు పూర్వం పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉండేవి. ప్రతి మహిళ జీవితంలో ఇది సహజంగా జరిగే ప్రక్రియే అయినా దీన్నో సమస్యగా చూసేవారంతా! ఇలాంటి ఆలోచనల్లో మార్పు తీసుకొచ్చేందుకు తొలుత పెయింట్ బ్రష్ పట్టుకున్నా. మహిళల ప్రత్యుత్పత్తి వ్యవస్థ, నెలసరి, ప్రెగ్నెన్సీ, అబార్షన్లు, ప్రసవం.. తదితర అంశాలపై బొమ్మలు గీసి.. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన తరగతులు ఏర్పాటుచేసి ఈ బొమ్మల్ని చూపిస్తూ వాళ్లలో అవగాహన కల్పించా. ఇలా దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ 2000లో ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నా. 2001లో తన ఫ్రెండ్‌తో కలిసి స్వచ్ఛంద సంస్థను నెలకొల్పింది.

**అదే మా ప్యాడ్ ప్రత్యేకత....** నెలసరిపై అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణహిత శ్యానిటరీ ఉత్పత్తుల్ని తయారుచేయడం ఈ ఎన్జీవో ముఖ్యోద్దేశం. మొదట్లో నాడా తరహా రీయూజబుల్ శ్యానిటరీ ప్యాడ్స్‌ని రూపొందించాం. ఈ తర్వాత మహిళల అవసరాల దృష్ట్యా డిజైన్‌లో పలు మార్పులు చేర్పుల చేశాం. మహిళల సౌకర్యార్థం ప్యాడ్ డిజైన్‌కు తుది రూపొచ్చాక 2011 ప్రాజెక్ట్ ఉగార్ పేరుతో ప్రత్యేక ఇనీషియేటివ్‌ని ప్రారభించాం. దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక తయారీ యూనిట్లను ఏర్పాటుచేసి.. అక్కడి స్వయం సహాయక బృందాల సహకారంతో ఈ రీయూజబుల్ ప్యాడ్ల ఉత్పత్తిని పెంచాం. ఎలాంటి రసాయనాలు వాడకుండా పూర్తి స్థాయిలో కాటన్ మెటీరియల్‌తో రూపొందించిన ఈ ప్యాడ్లను 'ఉగర్ ప్యాడ్స్' పేరుతో గ్రామీణ ప్రాంతాల మహిళలకు అందించడం మొదలుపెట్టాం. దీనికి మంచి స్పందన రావడంతో ఇదే డిజైన్‌ను అనుసరించి పలు సంస్థలు, ఎన్జీవోలు సహజసిద్ధమైన రీయూజబుల్ ప్యాడ్లను రూపొందించడం మొదలుపెట్టాయి.



అలాగని వాళ్లు మా డిజైన్‌ను వాడుకోవడంపై ఎలాంటి చట్టపరమైన పరిమితులు పెట్టలేదు. ఎందుకంటే ఇలాగైనా రీయూజబుల్ ప్యాడ్స్ దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణ మహిళలకు చేరువవుతాయన్నది మా ఆలోచన'. అంటోన్న లక్ష్మి.. ఆయా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు, స్వయం సహాయక బృందాల్లో పనిచేసే మహిళలకు ఈ న్యాచురల్ ప్యాడ్స్ తయారీపై అవగాహన కల్పిస్తున్నారు.

**'ప్యాడ్ గ్రాండ్‌మా'గా :...** ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో అక్కడి స్వచ్ఛంద సంస్థలతో మమేకమై.. ప్యాడ్ల తయారీ యూనిట్లను ఏర్పాటుచేస్తూ.. వేలాది మంది గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోన్న లక్ష్మి..

ఈ న్యాచురల్ ప్యాడ్‌లను లక్షల మందికి చేరువ చేస్తున్నారు. ఇక తన ఎన్జీవో వేదికగా 'వికల్ప్ డిజైన్' స్టూడియోను ప్రారంభించి.. వివిధ ప్రాంతాలకు చెందిన డిజైనింగ్ విద్యార్థుల ప్యాడ్ల తయారీని నేర్పుతున్నారు. అంతేకాదు.. పురుషులకూ ఆయా అంశాలను అవగాహన పెంచుతున్నారామె. ఇలా అటు సహజసిద్ధమైన శ్యానిటరీ ప్యాడ్‌లను మహిళలకు చేరువ చేసే బొమ్మల రూపంలో సంబంధిత అవగాహన కల్పిస్తున్న లక్ష్మి.. ప్రపంచవ్యాప్తంగా నెలసరి పేదరికంపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థలోనూ స్ఫూర్తి నింపుతోంది. ఈ క్రమంలోనే వారూ లక్ష్మి తరహాలోనే బొమ్మల రూపంలో పిరియడ్స్‌పై అవగాహన కల్పిస్తుండడం విశేషం. ఈ నెలసరిని ప్రతి మహిళకు అనుకూలంగా మార్చేందుకు కృషి చేస్తూ సమాజంలో మారు తున్న లక్ష్మి 'ప్యాడ్ గ్రాండ్‌మా'గానూ పేరు పొందారు. ఆమె సేవలకు గుర్తింపుగా పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి. ఇటీవలే ప్రతిష్టాత్మక 'ప్రైడ్ ఆఫ్ ఎన్ఐడి' అవార్డునూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదు అందుకున్నారీ ప్యాడ్ దాదీ. □

# వదులు దుస్తులే ఫ్యాషన్



బయట ఎండలు దంచేస్తున్నాయ్. ఈ ఉక్కబోతకు వదులు దుస్తుల్లో ఉండే సౌకర్యం.. దేన్లోనూ ఉండదు కదా! మరి బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు టాప్‌లూ, లెగ్గింగ్‌లూ ఒంటికి బిగుతుగా అనిపించవు! పైగా శుభకార్యాలు ఏమైనా వచ్చినా పట్టు చీరలూ, ఓణీలాంటివి ఈ సీజన్‌లో అసౌకర్యంగా ఉంటాయి. ఇలాంటప్పుడు కఫ్తాన్ దుస్తులే ఫ్యాషన్. రకరకాల డిజైన్లలో, వదులుగా, సౌకర్యంగా ఉండే ఈ కఫ్తాన్ ఫ్యాషన్ ఎప్పటికీ ట్రెండే. అందుకే నేటితరం అమ్మాయిలు అటు ఇష్టం. ఇటు సౌకర్యానికే తగ్గట్టు వీటికే ఓటేస్తున్నారు. ట్రెండీగా, ఫ్యాషనబుల్‌గా కనిపించాలనుకుంటే వింటేజ్ స్టైల్, కొంచెం పాష్‌గా, అధునాతనంగా మెరవాలనుకున్నప్పుడు మ్యాక్సీను ఎంచుకుంటే సరి. గ్లామర్‌గా కనిపించాలనుకున్నప్పుడు ఆఫ్ షోల్డర్ డిజైన్ సరిగ్గా నప్పుతుంది. మీరు కనుక కొంచెం ఎత్తు తక్కువ. ఉంటే, అలాంటప్పుడు మిడీ కఫ్తాన్ డ్రెస్ ఉత్తమ ఎంపిక షార్ట్ డ్రెస్‌లో మీరు ఎత్తుగా కనిపిస్తారు.





ఫ్యాషనబుల్ గానూ, ఆకర్షణీయంగానూ ఉంటారు. ఒకవేళ అందంగా, ట్రెండీగా కనిపించానుకుంటే అబ్‌స్ట్రాక్ట్ డిజైన్ కఫ్తాన్ గౌను వేసుకుంటే సరి





# రెడ్ రోవర్ ఆట!



పిల్లలు రెండు బృందాలుగా ఏర్పడాలి. ఒకరి చేతులు ఒకరు పట్టుకుని వరుసలో నిలబడాలి. వారికి ఎదురుగా రెండో బృందమూ అలానే నిల్చోవాలి. అయితే రెండింటి మధ్య 20 అడుగులు దూరం ఉండాలి. మొదటి టీమ్ నుంచి ఎవరో ఒక 'రెడ్ రోవర్ రెడ్ రోవర్ లెట్ రామ్ (ఏదో ఒక పేరు) ఓవర్ అని అరవాలి. పిలిచిన వ్యక్తి వచ్చి రెండో టీమ్‌లో చేతుల జతను విడగొట్టాలి. అలా వాళ్లు ఆ చైన్‌ను బ్రేక్ చేయగలిగితే ఓడిపోయిన టీమ్ నుంచిఒకర్నివాళ్ల గ్రూపులోకి తెచ్చుకోవచ్చు. అలా చేయలేకపోతే వాళ్లే ఆ గ్రూపులో చేరాల్సి ఉంటుంది. అలా చివరికి ఒకరుమిగిలేదాకా ఆడుకుంటూ ఉండాలి. ఈ ఆట పిల్లల్లో ఉత్సాహాన్నీ ఐకమత్యాన్నీ పెంచుతుంది. □

# సప్త క్షయ వ్యాధి సంక్రమణ

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఒక వ్యక్తికి చిన్నగా, నెమ్మదిగా పెరిగే ఏరోబిక్ బాసిల్లే అయిన మైకోబాక్టీరియమ్ ట్యూబర్క్యులోసిస్ సంక్రమించినపుడు ఎటువంటి లక్షణాల్ని కల్గి ఉండరు. మరియు క్షయని వ్యాప్తి చేయలేరు. అయితే వారు చికిత్స పొందకపోతే భవిష్యత్‌లో వ్యాధి బారిన పడడమో లేదా వ్యాప్తి చెందించడంలో తోడ్పడుతారు. ఆక్టివ్ క్షయ వ్యాధి ఉన్న వ్యక్తి నుండి మాత్రమే టిబి బ్యాక్టీరియా వ్యాపిస్తుంది. దీన్నే ఇన్‌ఆక్టివ్ క్షయ, క్రియరహిత క్షయ, ఎటిబిఐ, గుప్త క్షయవ్యాధి సంక్రమణ అని అంటారు. ఎల్‌టిబి అనేది ఒక వ్యక్తికి సరైన తర్వాత సంభవించే క్లినికల్ సిండ్రోమ్ అనీ చెప్పాలి. వీరు వ్యాధిని ప్రసారం చేయరు ప్రజారోగ్యానికి హాని కల్గించరు. 40% మంది ప్రాథమిక క్రియశీల క్షయవ్యాధితో, 60% మంది సప్త సంరక్షణను అభివృద్ధి చేస్తున్నారు. ప్రపంచ జనాభాలో నాల్గవ వంతు ప్రజలు సప్తక్షయ వ్యాధితో బాధ పడుతున్నారు. ఇది వ్యాధి యొక్క క్లినికల్ లక్షణాలు కల్గి ఉండక మైక్రోబాక్టీరియల్ ఆంటిజెన్‌కు రోగ నిరోధక సున్నితత్వం కల్గి ఉంటుంది. ఇది ఒక లక్షణం లేని స్థితి. ఆరోగ్యకరమైన వ్యక్తులు కూడా జీవితకాలం సప్తక్షయవ్యాధిని కల్గి ఉంటారు. ఇది నిద్రాణంగా ఉందా లేదా చురుకుగా మారుతుందా అనేది హోస్ట్ యొక్క ప్రతిఘటన మరియు సూక్ష్మ జీవుల ఎరులెన్స్ మధ్య సమతుల్యం బట్టి చికిత్స లేకుండానే సంక్రమణ పరిష్కరించ బడుతుందా అని నిర్ణయిస్తుంది. ప్రపంచ జనాభాలో 1/3 ప్రజలు సప్తక్షయ వ్యాధితో బాధపడుతున్నారు. ప్రతిసెకనుకు ఒక కేసు నమోదు అవుతుంది. ప్రతి 10మందిలో ఒకరు మాత్రమే క్రియాశీల క్షయని అభివృద్ధి చేస్తారు. ఆసియా, ఆఫ్రికాలో 80% యుఎస్‌లో 5-10% పాజిటివ్‌గా ఉన్నారు. డయాబెటిక్ రోగుల్లో ఇది ఆక్టివ్ క్షయగా 18% మారుతుంది. హెచ్ఐవి రోగుల్లో 10% సప్తక్షయ వ్యాధి ప్రతి సంవత్సరం ఆక్టివ్ క్షయగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. యుస్‌లో 13 మిలియన్ల మంది గుప్త క్షయవ్యాధిని కల్గి ఉన్నారు. సప్తక్షయ వ్యాధి సంక్రమణ ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిని అభివృద్ధి చేయకపోయినా, చికిత్స లేకుండా 5-10% సోకిన వ్యక్తులు వారి జీవితకాలంలో క్షయవ్యాధిని అభివృద్ధి చేస్తారు. క్షయ ఇన్ఫెక్షన్ సోకిన 2-8 వారాల్లో మాక్రోఫేజెస్ 'ప్రత్యేక రోగ నిరోధక కణాలు) టి.బి. బాసిల్లె చుట్టూ చేరి అవరోధ కవచాన్ని ఏర్పరచడంతో ఇది నియంత్రణలో ఉంటుంది. దీన్నే సప్త క్షయ ఇన్ఫెక్షన్ అంటారు. ఇది కొన్ని సంవత్సరాల వరకు (40-50సం॥) జీవించగలదు. ఒక వ్యక్తి తెలియకుండానే సప్త క్షయవ్యాధిని కల్గి ఉంటాడు. ఆక్టివ్ క్షయవ్యాధి ఉన్న వ్యక్తి నుండి మాత్రమే టిబి బ్యాక్టీరియా వ్యాపిస్తుంది. ఒకటికి సప్త క్షయవ్యాధి ఉంటే వారికి ఆక్టివ్ అంటువ్యాధైన క్షయవ్యాధి ఉండదు. ఇది ఆక్టివ్ క్షయగా మారాలంటే బ్యాక్టీరియా చురుకుగా మారాలి. ఆక్టివ్ టి.బి.తో వ్యాధి లక్షణాలుంటేనే పరిక్షిస్తారు. అయితే క్షయవ్యాధి ఎప్పుడూ ఊపిరితిత్తుల్లో స్థిర పడదు. క్షయవ్యాధి వ్యాప్తి మెదడు, కిడ్నీలు, కీళ్ళు వంటి ఇతర అవయవాల్లో చేరే అవకాశం ఉంది. ఎల్‌టి.బి. వ్యాధి ఉన్న వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇది మైక్రోబ్యాక్టీరియమ్ కాంప్లెక్స్ ఆంటిజెన్‌లకు నిర్దిష్ట రోగనిరోధక ప్రతిస్పందనను గుర్తించడం ద్వారా నిర్వహించబడుతుంది. 10% మందిలో టిబిఐ క్రియశీల టి.బి. వ్యాధికి కారణమవుతుంది. ఇది మెక్సిక్ ఫిలిఫైన్స్, వియత్నం, ఇండియా, చైనా, హైతీలో ఎక్కువగా కన్పిస్తుంది. భారతదేశంలో 40% సప్తక్షయ వ్యాధిగ్రస్తులుంటే 21-48% మంది యుక్తవయస్కులే ఉండడం గమనార్హం. □

# హనుమ సుగుణాలు



హనుమ మాతృభక్తి పరాయణుడు, మనం ఆ సుగుణాన్ని అలవరచుకుంటే వృద్ధాశ్రమాలే ఉండవు. పావని ప్రభుభక్తిపరుడు. ప్రభువంటే రాజు, యజమాని, హనుమకి ప్రభువు సుగ్రీవుడు, సుగ్రీ వాజ్ఞకు తిరుగులేదు. సీతజాడ కనిపెట్టమని ఆదేశించగా.. ఆంజనేయుడు సముద్రాన్ని దాటి, సీతమ్మ జాడ కని పెట్టాడు. అటు రామకార్యాన్ని, ఇటు రాజాజ్ఞను నెరవేర్చాడు. ఆ కార్యదీక్షను, ధైర్యసాహసాలను అలవరచుకోవాలి. ఆంజనేయ స్వామి-స్వామిభక్తి ప్రపూర్ణుడు. స్వామి అంటే ఎవరు? సాక్షాత్తు శ్రీరాముడు. తన వినయం, విధేయత, భక్తి, సేవలతో స్వామిని అలరించాడు. ఆంజనేయుడిపట్ల అంత నమ్మకం ఉన్నందునే తన అంగులీకాన్ని ఇచ్చి పంపాడు రాముడు. అతడే కార్యసాధకుడన్న మహావిశ్వాసం రాముడిది. అడుగడుగునా ఎదురైన ఆటంకాల్నన్నిటినీ అధిగమించాడు. సీతా మహాసాధ్విని కలిసి, ఆనవాలును చూపాడు. ఆ తల్లిని ఓదార్చాడు. తిరిగి రాముని చేరుకుని, ధైర్యం చెప్పి, రావణ సంహారంలో ఎన్నో విధాల సహకరించాడు. సీతారాములను కలిపాడు. అంతేనా వారిని తన హృదయంలో స్థిరపరచుకున్న భక్తాగ్రేసరుడు అంజనీ పుత్రుడు. పరోపకారానికి, లోకశ్రేయస్సుకి మరో రూపం ఆంజనేయుడు. లక్ష్మణుని బతికించడానికి ఏకంగా సంజీవని పర్వతాన్నే పెకలించుకుని వచ్చాడు. దుష్టసంహారం చేసి, జగత్తుకు ఎనలేని మేలు చేకూర్చాడు. నిత్యం రామనామ స్మరణతో భూలోకాన్నే పునీతం చేశాడు. రామభక్త హనుమంతుని ఆరాధనతో ఇన్నీ సద్గుణాలు అలవడతాయి. □

ఆధ్యాత్మికం

# ఆకర్షిస్తున్న డుకన్ డైట్



**బరువు తగ్గడానికి మనలో చాలామంది ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటాం కదా! వాటిలో** ఎక్కువమంది ఆకర్షిస్తోంది డుకన్ డైట్. ఎందరో తారలు దీన్ని ప్రయత్నించడంతో మనవాళ్ల చూపూ దీనిపై పడింది. ఇంతకీ ఏమిటీ డైట్? ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్.. ఈ డైట్ ప్రధాన సూత్రం. ఇంకా ఇది నాలుగు దశల్లోనూ సాగుతుంది. అవేంటంటే.. ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్స్.. ఈ డైట్ ప్రధాన సూత్రం, ఇంకా ఇదినాలుగు దశల్లోనూ సాగుతుంది, అవేంటంటే.

**అటాక్ ఫేజ్:** ఇది వారం రోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్ ప్రొటీన్‌కే ప్రాధాన్యమివ్వాలి. అంటే స్కిన్‌లెస్ చికెన్, గుడ్లు, చేప, సోయాలతో పాటు కొవ్వులేని పాలు, పెరుగు, చీజ్ వంటివి తినొచ్చు. రోజులో నూనె స్పూనుకి మించకూడదు. కూర గాయలు, పండ్లు, కొవ్వులు, చక్కెరలను అసలు దగ్గరికి రానివ్వకూడదు. అందుకే స్పూను వరకూ ఓట్ బ్రాన్ తొనొచ్చు. వీటితోపాటు రోజూ 8 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగాలి.

**క్రూయిజ్ ఫేజ్:** ఇది 12 నెలల వరకూ ఉంటుది. ఈ సమయంలో పిండి పదార్థాలు లేని కాయగూరలు, ఆకుకూరలు, దుంపలు, మష్రూమ్స్, ఉల్లి, బ్రకలీ, క్యాలీఫ్లవర్ వంటి వాటిని ప్రాధాన్యమివ్వాలి. ఒకరోజు లీన్ ప్రొటీన్ డైట్ తీసుకుంటే మరోరోజు కాయగూరలను తీసుకోవాలి. ఓట్ బ్రౌన్, రెండు స్పూన్ల నూనెనీ తీసుకోవచ్చు. పండ్లు, బంగాళదుంప, మొక్కజొన్న, గోధుమ, వరి, బార్లీ, మిల్లెట్లు, చక్కెర వంటివి తినకూడదు.

**కన్సాలిడేషన్ ఫేజ్:** బరువు తగ్గడం మొదలుయ్యాక ఇది ప్రారంభమవుతుంది. అరకేజీ తగ్గిన ప్రతిసారి దీన్ని పాటించాలి. ఇది అయిదురోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్‌ప్రొటీన్లు, పిండిపదార్థాలు లేనికాయగూరలతోపాటు కార్బోహైడేట్స్ కొవ్వు ఉన్న పదార్థాలు, ఒక పండునీ తీసుకోవచ్చు. ఒకరోజు రైస్, నిచ్చన ఆహారాలు తీసుకోవచ్చు. రెండు స్పూన్ల ఓట్ బ్రాన్ రోజూ తప్పనిసరి అయితే తీపిపదార్థాలు, అరటి, ద్రాక్ష, చెర్రీస్‌కి అనుమతి ఉండదు. ఈ సమయంలో రోజూ కనీసపం 25 నిమిషాలు ఏదైనా వ్యాయామం తప్పనిసరి.

**స్టెబిలైజేషన్ ఫేజ్:** కోరుకున్నంత బరువు తగ్గగానే క్రూయిజ్ ఫేజ్‌ని పక్కన పెట్టి, ఈ దశ కొనసాగిస్తూ వెళ్లొచ్చు. ఇక్కడ మరీ నోరు కట్టుకోవాల్సిన పని ఉండదు. లీన్ ప్రొటీన్లను వారానికోసారి తీసుకోవచ్చు. వారంలో 2-3 సార్లు అన్నం, తీపి పదార్థాలు, రోజూ పండ్లు, కాయగూరలు తినొచ్చు. అయితే రోజూ 3 స్పూన్ల ఓట్ బ్రాన్ తప్పనిసరి. నచ్చినవన్నీ తినమన్నారు దాని ఇష్టానుసారం లాగిస్తే బరువు పెరుగుతారు. □

# సొరకాయ చెక్కు పాటోలి

ఒక కప్పు శనగపప్పు నానపెట్టి, బరకగా గ్రైండ్ చేసి పక్కన పెట్టాం. సొరకాయ తొక్కను కడిగి, సన్ననగా తరగాలి. కడాయిలో గరిటెడు నూనె వేసి, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర చెంచా చొప్పున, అల్లం తరుగు, ఎండుమిర్చి, కరివేపాకు, నానిన శనగపప్పు వేయాలి. పప్పు సగం ఉడికిన తర్వాత సొరకాయ చెక్కు కూడా వేసి మగ్గనివ్వాలి. చివర్లో కొంచెం కొత్తిమీర, తగినంత ఉప్పు వేస్తే సరిపోతుంది. ఆరోగ్యాన్నిచ్చే సొరకాయ చెక్కుతో రుచకరమైన పాటోలి మీరూ ప్రయత్నించండి. □

# క్లైమాక్స్‌కు ఐపిఎల్ లీగ్



## ప్రతీ మ్యాచ్ నిర్ణాయకమే
## వీటికి ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫమ్!

**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరితంగా సాగుతోన్న ఐపిఎల్-2025, 18వ సీజన్ క్లైమాక్స్‌కు చేరింది. అయితే భారత్, పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం నేపధ్యంలో శుక్రవారం నుండి జరగాల్సిన అన్ని మ్యాచ్‌లు వాయిదా పడ్డాయి. అయితే ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో జట్లు పరిస్థితిని చూస్తే గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు అగ్రస్థానాల్లో ఉన్నాయి. డిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ చివరి అవకాశాలను ఆశిస్తున్నాయి. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ పోటీ నుండి నిష్క్రమించాయి. ఇక ప్రతి మ్యాచ్ ఫలితం ఇప్పుడు కీలకం కాగా, నెట్ రన్ రేట్ కీలక పాత్ర పోషించనుంది. ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేందుకు జట్లు తమ మిగిలిన మ్యాచ్‌లలో గెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి మ్యాచ్ ఇప్పుడు నిర్ణాయకంగా మారింది. ప్రస్తుతం 1వ స్థానంలో ఉన్న గుజరాత్ ప్లేఆఫ్స్ 98.2 అర్హత శాతంగా ఉంది.

ఇక టాప్ 2 ఫినిష్‌కు సంబంధించి 73.6గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఈ నెల 11, లక్నో సూపర్ జెయింట్స్‌తో 14న, చెన్నై సూపర్ కింగ్స్‌తో 18న ఆడనుంది. కాగా ఈ మ్యాచుల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు సరిపోతుంది. 2 విజయాలు టాప్ 2 ఫినిష్ చేయవచ్చు. అలాగే 2వ స్థానంలో ఉన్న బెంగళూరు ప్లేఆఫ్స్ అర్హత శాతం 99.1గా ఉంది. టాప్ 2 ఫినిష్ 69.0గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను లక్నోతో ఈ నెల 9న హైదరాబాద్‌తో 13న, కోల్‌కతాతో 17న ఆడనుంది. ఈ మ్యాచ్‌ల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తుంది. 2 విజయాలు ఉంటే టాప్ 2 ఫినిష్‌ను దాదాపుగా నిర్ధారిస్తాయి. 3వ స్థానంలో ఉన్న పంజాబ్ ప్లేఆఫ్స్ అర్హత శాతం 88.0గాఉంది. టాప్ 2 ఫినిష్‌కు అయితే 37.6గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను ముంబైతో 11న, రాజస్థాన్‌తో 16న ఆడనుంది. పంజాబ్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళుతుంది. 1 విజయం బలమైన నెట్ రన్ రేట్ ఉంటే టాప్ 2 ఫినిష్‌కు సహాయపడుతుంది. 4వ స్థానంలో ఉన్న ముంబై ప్లేఆఫ్స్ అర్హత శాతం 69.9 ఉంది. ఇక టాప్ 2 ఫినిష్ అయితే 13.3గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్‌తో 11న, డిల్లీతో 15న ఆడనుంది. వీటిలో 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా వెళ్తుంది, టాప్ 2 ఫినిష్‌కు రెండు విజయాలు అవసరం. ఇక 5వ స్థానంలో ఉన్న ఢిల్లీ ప్లేఆఫ్స్ అర్హత శాతం 42.6గా ఉంది. ఇక టాప్ 2 ఫినిష్‌కు వస్తే 5.2 ఉంది. మిగిలిన మ్యాచ్‌ల్లో పంజాబ్‌తో 8న జరగాల్సిన మ్యాచ్ రద్దు కాగా, గుజరాత్‌తో 11న, ముంబైతో 15న ఆడనుంది. 3 విజయాలు ప్లేఆఫ్స్ ఆశలను నిలుపుతాయి. 6వ స్థానంలో ఉన్న కోల్‌కత్తా ప్లేఆఫ్స్ అర్హత శాతం 1.2గా ఉండగా, టాప్ 2 ఫినిష్ కష్టమే. మిగిలిన హైదరాబాద్, బెంగళూరుతో ఆడాల్సి ఉంది. వీటిలో రెండు మ్యాచ్‌లలో విజయం సాధించింది, ఇతర జట్ల ఫలితాలు అనుకూలంగా ఉండాలి అప్పుడే ప్లే ఆఫ్స్‌కి అర్హతసాధించే అవకాశముంది. 7వ స్థానంలో ఉన్న లక్నో ప్లేఆఫ్స్ అర్హత శాతం 0.7గా, టాప్ 2 ఫినిష్ 0.0గా ఉంది. మిగిలిన బెంగళూరు, గుజరాత్, హైదరాబాద్‌లతో ఆడ నుండగా, ఈ అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించాల్సి ఉంటుంది.



## ఇటాలియన్ ఓపెన్‌లో
## మూడో రౌండ్‌కు ఒసాకా, జబీర్

**న్యూఢిల్లీ:** ఇటాలియన్ ఓపెన్-2025లో బడోసా, క్విటోవా నిష్క్రమించడంతో ఒసాకా మరియు జబీర్ మూడో రౌండ్‌కు చేరుకున్నారు. తొమ్మిదో సీడ్ పౌలా బడోసా, రెండుసార్లు వింబుల్డన్ ఛాంపియన్ పెట్రా క్విటోవా గాయాల కారణంగా వైదొలగడంతో నవోమి ఒసాకా, ఓన్స్ జబీర్‌లు రోమ్‌లో జరిగిన ఇటాలియన్ ఓపెన్ మూడో రౌండ్‌కు చేరుకున్నారు. 27 ఏళ్ల బడోసా వెన్నునొప్పి కారణంగా వైదొలిగిన తర్వాత జపాన్‌కు చెందిన ఒసాకా స్విస్ లక్కీ లూజర్ విక్టోరిజా గొలుబిక్‌ను 6-2, 6-3 తేడాతో ఓడించింది. ప్రపంచ నంబర్ 2 క్రీడాకారిణి లేకపోవడం ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు ఆమె ఫిట్‌నెస్‌పై మరిన్ని సందేహాలను లేవనెత్తింది. అదేవిధంగా కాలు సమస్య కారణంగా క్విటోవా వైదొలగాల్సి వచ్చింది, కాబట్టి మూడుసార్లు గ్రాండ్ స్లామ్ ఫైనలిస్ట్ జబీర్ వాక్ ఓవర్ ద్వారా ముందుకు సాగాడు. దీంతో తదుపరి ఆరో సీడ్, ఇటాలియన్ జాస్మిన్ పావోలిని లేదా క్వాలిఫైయర్ లులుసన్‌తో తలపడతాడు. 35 ఏళ్ల క్విటోవా, మొదటి రౌండ్‌లో ఇరినాకామెలియా బేగ్‌ను ఓడించడం ద్వారా ప్రసూతి సెలవు నుండి తిరిగి వచ్చిన తర్వాత తన తొలి విజయాన్ని సాధించింది.

## ఖేలో ఇండియాలో తెలంగాణ జోరు
### రెండు స్వర్ణాలు, రెండు కాంస్యాలు



**న్యూఢిల్లీ:** ఖేలోఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ ప్లేయర్ల పతక జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. బీహార్‌లోని గయా వేదికగా జరుగుతున్న వేర్వేరు ఈవెంట్లలో రెండు స్వర్ణాలు సహా రెండు కాంస్యాలు దక్కించుకుంది. పురుషుల 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లె ఈవెంట్‌లో సుహాస్ ప్రీతమ్ 2:11:00 సెకన్ల టైమిం గ్‌తో పసిడి దక్కించుకున్నాడు. అదే దూకుడు కొనసాగిస్తూ 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్‌లోనూ సుహాస్ 2:10:56 సెకన్లతో కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. మహిళల 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో శ్రీనిత్య 2:24:44 సెకన్లతో స్వర్ణం సొంతం చేసుకుంది. మరోవైపు సైక్లింగ్ కైరిన్ ఈవెంట్‌లో యువ సైక్లిస్ట్ తనీశ్ కుమార్ కాంస్యం దక్కించుకున్నాడు. కాగా ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల ఐదవ రోజున బీహార్, జమ్మూ మరియు కాశ్మీర్ ఖేలో ఇండియా యూత్‌గేమ్స్ 2025 బీహార్‌లో తమ మొదటి బంగారు పతకాన్ని గెలుచుకు న్నాయి. సెపక్ తక్రా క్వాడ్ టీమ్ బాలుర ఫైనల్‌లో ఆతిథ్య రాష్ట్రం మణిపూర్‌పై విజయం సాధించగా, జమ్మూ మరియు కాశ్మీర్ బాలుర వాలీబాల్ టైటిల్‌ను గెలుచుకుంది. అలాగే బాలికల క్వాడ్ జట్టు మణిపూర్ చేతిలో వరుస గేమ్‌లలో ఓటమి చెందింది, కానీ హర్షిత్‌కుమార్, పార్ధసారథి, తన్మయ్ రాజ్, అంకిత్ కుమార్, సిద్ధాంత్ కుమార్ మరియు అన్షు కుమార్‌లతో కూడిన బాలుర కలయిక 17-15, 15-11 తేడాతో వరుస గేమ్‌లలో విజయం సాధించడానికి ఎక్కువ సమయం పట్టలేదు. జమ్మూ కాశ్మీర్ బాలుర వాలీబాల్ జట్టు 35-33, 19-25, 25-17, 25-21తేడాతో సుదీర్ఘ పోరాటంలో విజయంసాధించింది. తొలి మ్యాచ్‌లో ఓటమి పాలైన తమిళనాడు పశ్చిమ బెంగాల్‌ను 31తేడాతో ఓడించిబాలికల కిరీటాన్ని కైవసం చేసుకుంది.





## బిడబ్ల్యూఎఫ్ సెమీఫైనల్‌కు ఉన్నతి
### కెనడాతో తలపడనున్న ఆయుష్

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిడబ్ల్యూఎఫ్) వరల్డ్ టూర్ సూపర్ 300 ఈవెంట్‌లో భారత్ యువ క్రీడాకారిణి ఉన్నతి హుడా సెమీఫైనల్‌కు చేరుకుంది. శుక్రవారం జరిగిన ఈ పోటీలో ఉన్నతి చైనీస్ తైపీకి చెందిన హంగ్ యిటింగ్‌ను ఓడించింది. గత సంవత్సరం సయ్యద్ మోడీ ఇండియా ఇంటర్నేషనల్ సెమీ ఫైనల్లో పివి సింధు చేతిలో ఆమె ఓడిపోయింది. ఉన్నతి తదుపరి ఫైనల్‌లో స్థానంకోసం జపాన్‌కుచెందిన టాప్‌సీడ్‌మరియు ప్రపంచ8వ ర్యాంకర్ టోమోకా మియాజాకితో తలపడనుంది. 2023 ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత అయిన 20 ఏళ్ల ఆయుష్, సీనియర్ కిదాంబి శ్రీకాంత్‌ను 21-16, 15-21, 21-17 తేడాతో తీవ్రంగా పోరాడిన రెండవ రౌండ్ పోరులో ఓడించాడు. తదుపరి పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఆయుష్ శెట్టి ఏడో సీడ్ కెనడా ఆటగాడు బ్రియాన్ యాంగ్‌తో తలపడతాడు.

## ఆర్చరీలో భారత్‌కు చేజారిన కాంస్యం
### రికర్వ్‌లో పురుషుల జట్టుకు నిరాశ



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నమెంట్‌లో భారత్ రికర్వ్ పురుషుల, మహిళల జట్లు పతకం సాధించడంలో వైఫల్యం చెందారు. బొమ్మదేవర ధీరజ్, అతానుదాస్, తరుణ్‌దీప్ రాయ్‌లతో కూడిన భారత్ పురుషుల జట్టు తృటిలో కాంస్య పతకాన్ని చేజార్చుకుంది. దీపికకుమారి, అంకిత, అన్షిక కుమారిలతో కూడిన భారత్ మహిళల జట్టు మాత్రం రెండో రౌండ్‌లోనే వెనుదిరిగింది. కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో భారత్ ప్లేయర్లు మధుర, రిషబ్ యాదవ్ సెమీ ఫైనల్‌కు చేరుకుని పతకాల వేటలో నిలిచారు. అమెరికా జట్టుతో కాంస్య పతక మ్యాచ్‌లో భారత్ పురుషుల జట్టు 3-5 సెట్ పాయింట్లతోఓడింది. తొలిసెట్‌ను అమెరికా 57-56తో నెగ్గి 2 పాయింట్లు సాధించింది. రెండో సెట్ 56-52తో అమెరికా ఖాతాలోనే వెళ్లడంతో ఆధిక్యం 4-0కు పెరిగింది. మూడో సెట్‌ను భారత్ 55-54తో గెలిచి 2 పాయింట్లు సంపాదించింది. నాలుగో సెట్‌లో రెండు జట్లు 56-56తో సమంగా నిలిచాయి. దాంతో రెండు జట్లకు ఒక్కో పాయింట్ దక్కింది. దీంతో ఓవరాల్‌గా అమెరికా 5-3తో విజయాన్ని ఖరారు చేసుకుని కాంస్యం దక్కించుకుంది. అంతకు ముందు భారత్ జట్టు 5-4తో (53-51, 55-58, 55-56, 54-53, 29-27) కజకిస్తాన్‌పై గెలిచింది. నాలుగు సెట్‌ల తర్వాత రెండు జట్లు 4-4తో సమంగా నిలిచాయి. దీంతో షూట్ ఆఫ్ నిర్వహించగా, భారత్ పై చేయి సాధించింది. క్వార్టర్ ఫైనల్లో భారత్ 6-0తో (58-56, 57-56, 55-53)తో ఇటలీపై నెగ్గింది. అయితే సెమీ ఫైనల్లో టీమిండియా 4-5తో (51-54, 50-56, 56-55, 55-53, 25-26) షూట్ ఆఫ్‌లో ఫ్రాన్స్ చేతిలో ఓడిపోయింది. ఇక తొలి రౌండ్‌లో బై పొంది నేరుగా రెండో రౌండ్ మ్యాచ్ ఆడిన భారత్ మహిళల జట్టు 4-5 (49-50, 52-54, 52-45, 55-48, 26-27)తో షూట్ ఆఫ్‌లో మెక్సికో చేతిలో పరాజయం చెందింది.

# డిఫెన్స్ స్టాక్స్ పరుగులు

**ముంబై, మే 9:** ఉగ్రవాదులను ఏరిపారేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను జీర్ణించుకోలేని పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడు తోంది. రెచ్చగొట్టే ధోరణిని ప్రదర్శిస్తోంది. జమ్మూ విమానాశ్రయంతోపాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని గురువారం దాడులకు యత్నించింది. ఈ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పి కొట్టింది. 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. ఈక్రమంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లో డిఫెన్స్ సంబంధిత స్టాక్స్ రాణిస్తున్నాయి. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ 9.73 శాతం, పరాస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీస్ లిమిటెడ్ 5.89 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 4.88 శాతం, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ 3.63 శాతం, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ 3.60 శాతం చొప్పున బీఎస్ఈలో రాణిస్తున్నాయి. డ్రోన్ల తయారీ సంస్థ ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్ ఏకంగా 18 శాతం మేర లాభాల్లో కొనసాగుతోంది. డ్రోనాచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ 4.99 శాతం లాభాల్లో కొనసాగుతోంది. మరోవైపు మన స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంట్రాడేలో బీఎస్ఈ సెన్సెక్స్ 800 పాయింట్లు, నిఫ్టీ 250కి పైగా పాయింట్ల నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతుండగా, టైటాన్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, ఎస్‌బీఐ షేర్లు మాత్రమే లాభాల్లో కొనసాగు



## సరిహద్దు రాష్ట్రాల్లోనే భారీగా బ్యాంకు డిపాజిట్లు

**న్యూఢిల్లీ, మే 8:** భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధ పరిస్థితులు ఎప్పటికప్పుడు వేగంగా మారిపోతున్నాయి. పాకిస్తాన్‌పై ఓవైపు మెరుపుదాడులతో విరుచుకుపడుతూనే మరోవైపు సరిహద్దు వెంబడి ఆ దేశం చేస్తున్న దాడులను భారత్ సైనిక దళాలు తిప్పికొడుతున్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల్లోనే గణనీయమైన డిపాజిటర్ బేస్ ఉండడంతో బ్యాంకింగ్ రంగం ఇక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తుంది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యధిక బ్యాంకు డిపాజిట్లు ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజా గణాంకాల ప్రకారం, భారతదేశ మొత్తం బ్యాంకు డిపాజిట్లలో 12.81 శాతం అంటే రూ.26.21 లక్షల కోట్లు ఆ అయిదు రాష్ట్రాల నుంచే ఉన్నాయి. ఇక అప్పుల విషయానికివస్తే, మొత్తం అడ్వాన్సులలో 13.41 శాతం అంటే రూ.22.13 లక్షల కోట్లు ఆయా రాష్ట్రాల్లో ఉన్నాయి. జమ్ముకశ్మీర్‌లో ఘర్షణకు కేంద్ర బిందువైన కేంద్ర పాలిత ప్రాంతం జమ్ముకశ్మీర్ అస్థిర నియంత్రణ రేఖతో సహా పాకిస్థాన్‌తో 3,323 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. జమ్ముకశ్మీర్ బ్యాంకుల్లో రూ.1.49 లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. ఇవి దేశ డిపాజిట్లలో 0.73 శాతం. అడ్వాన్సులు రూ.73,879కోట్లు. మొత్తంఅడ్వాన్సులలో 0.45శాతం. భారత్‌లో మరో ముఖ్యమైన సరిహద్దు రాష్ట్రం పంజాబ్. ఇది పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌తో 547 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. దేశంలోని మొత్తం డిపాజిట్లలో 3శాతం అంటే రూ.6.14 లక్షల కోట్లకుపైగా ఈ రాష్ట్రం నుంచి ఉన్నాయి. ఇక రూ.5.35 లక్షల కోట్ల మేర రుణాలను ఇక్కడి బ్యాంకులు వితరణ చేశాయి. పాకిస్థాన్‌లోని సింధ్, పంజాబ్ ప్రావిన్సుల వెంబడి 1,035 కిలోమీటర్ల ఎడారి సరిహద్దు కలిగిన రాజస్థాన్‌లో రూ.6.98 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు, రూ.6.25 లక్షల కోట్లు అడ్వాన్సులు ఉన్నాయి.



## ఇంధన కొరతపై ఇండియన్ ఆయిల్ స్పష్టత

**ముంబై, మే 9:** పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల వేళ ఆన్‌లైన్ వేదికగా పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశవ్యాప్తంగా చమురు నిల్వల్లో కొరత ఏర్పడినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు త్వరితగతిన ఇంధనాన్ని కొనుగోలు చేయాలని పలువురు భావిస్తున్నారు. ఆయా ప్రచారాలపై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ స్పష్టతనిచ్చింది. ఇంధన నిల్వల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. తమవద్ద తగినంత నిల్వలు ఉన్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలు కలిగిఉన్నాం. మా సరఫరా లైన్లు సజావుగా పని చేస్తున్నాయి. భయపడాల్సిన అవసరం లేదు. ఇంధనం, ఎల్‌పీజీ మా అన్ని అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉన్నాయి. ప్రశాంతంగా ఉండి, అనవసరమైన రద్దీని నివారించి మెరుగైన సేవలు అందించడంలో మాకు సహాయపడండి. మా సరఫరా లైన్లు సజావుగా నడుపుతుంటాం అని పేర్కొంది.




# వాణిజ్యం

## స్టాక్ మార్కెట్లకు 'సింధూర్' షాక్

**ముంబై, మే 9:** భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులకు యత్నించడంతో భారత్ వాటిని సమర్థంగా తిప్పికొట్టింది. ఇవి మరింత తారస్థాయికి చేరొచ్చన్న భయాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు క్షీణించాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొ న్నాయి. దీంతో వరుసగా రెండో రోజూ మన సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోయి మళ్లీ 80వేల దిగువకు చేరగా, నిఫ్టీ 24వేల కాస్త ఎగువన ముగిసింది. భారత్-పాక్ నడుమ ఉద్రిక్తతల వేళ విమానయానం, టూరిజం, రియాల్టీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అదే సమయంలో డిఫెన్స్ సంబంధిత స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. డ్రోన్ల తయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ షేర్లు ఏకంగా 18 శాతం మేర పెరిగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ సూచీ 0.61 శాతం మేర నష్టోయింది. మార్కెట్ ఒడుదొడుకులను సూచించే ఇండియా విక్స్ 2.98 శాతం పెరిగి 21.63కు చేరింది. ఇంట్రాడేలో 8 శాతం వరకు పెరిగింది.



సెన్సెక్స్ ఉదయం 78,968.34 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లోనే చలించింది. ఇంట్రాడేలో 78,968.34 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 880.34 పాయింట్ల నష్టంతో 79,454.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 265 పాయింట్ల నష్టంతో 24,008.00 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి 85.41 రూపాయలుగా ఉంది. ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టైటాన్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగగా.. బంగారం 3,329 డాలర్ల వద్ద ట్రేడయింది.

## ఓయో లాభం రూ.623 కోట్లు

**ముంబై, మే 9:** హాస్పిటాలిటీ రంగ దిగ్గజం ఓయో 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.623 కోట్ల లాభాన్ని అందుకుంది. దింతో ఓయో లాభాల పరంగా టాప్ భారతీయ స్టార్టప్‌గా అవతరించింది. ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ గురువారం స్వయంగా ఉద్యోగులకు ఈ విషయాన్ని తెలియజేశారు. అయితే ఓయో ఐపీఓ ప్రారంభం ఆలస్యం అవ్వొచ్చు అని భావిస్తున్న సమయంలో ఈ వార్త వెలువడింది. ఒక్కో షేరుకు ఓయో ఆదాయం ఓయో ఆర్థిక సంవత్సరం 2025లో రూ.1132 కోట్ల ఎబిటాను సాధించింది, గత సంవత్సరం ఇదే కాలంలో చూస్తే రూ.889 కోట్లుగా ఉంది. అంతేకాక గత సంవత్సరంతో పోలిస్తే 27 శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఓయో షేరు ఆదాయం (ఇపిఎస్) 2025లో రూ.0.93కి చేరుకుంటుందని అంచనా, అయితే 2024లో ఈ అంచనా రూ.0.36గా ఉంది. ఇంకా ఈసారి 158 శాతం పెరుగుదలను చూపుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో ఓయో గ్రాస్ బుకింగ్ వాల్యూ (జిబివి)లో 54 శాతం వృద్ధిని నమోదు చేసింది. అంటే రూ.16,436 కోట్లకు పెరిగింది. దీని రెవెన్యూ రూ.6,463 కోట్లకు పెరిగి, గత సంవత్సరంతో పోలిస్తే 20 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2024 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఓయో బితీజు 126 శాతం పెరిగి రూ.6,379 కోట్లకు చేరుకుంది. నాల్గవ త్రైమాసికంలో ఆదాయం గత సంవత్సరం కంటే 41 శాతం పెరిగి రూ.1,872 కోట్లుగా ఉంది. గత 12 నెలల్లో భారతదేశం, సౌదీ అరేబియా, యుఎఇ ఇంకా సౌత్ ఈస్ట్ ఆసియా సహా వివిధ ప్రాంతాలలో 30కి పైగా సండే హోటళ్లను ప్రారంభించడం ద్వారా కంపెనీ ప్రీమియం ఆఫరింగ్ పెంచింది. ఓయోకి ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం దాదాపు 22,700 హోటళ్ళు ఇంకా 1,19,900 ఇల్లులు ఉన్నాయి. తాజాగా ఓయో హోటల్స్ అక్టోబర్‌లో ఐపిఒకి లిస్ట్ కావాలనే ప్లాన్ వాయిదా వేసినట్లు తెలిపింది. రితేష్ అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ ఈ ఏడాది చివర్లో ఐపిఒను ప్రారంభించాలని యోచిస్తోంది. అయితే ఇన్వెస్టర్ సాఫ్ట్ బ్యాంక్ ఈ ప్లాన్‌తో విభేదించింది. ఆదాయం




పెరిగే వరకు ఐపిఒను ఆలస్యం చేయాలని సాఫ్ట్‌బ్యాంక్ ఓయోను కోరింది. ఓయోలో జపాన్ పెట్టుబడి సంస్థకు 40 వాటా ఉండగా, వ్యవస్థాపకుడు అగర్వాల్‌కు 30 వాటా ఉంది. ఈ అద్భుతమైన పర్ఫార్మెన్స్‌తో ఓయో లాభాలను ఆర్జించడమే కాకుండా సరైన ప్లాన్ ఇంకా ఆవిష్కరణలతో ప్రయాణ రంగంలో కూడా పెద్ద ఎత్తున లాభాలను సాధించవచ్చని భారతీయ స్టార్టప్ ఏకోసిస్టంలో ఒక బలమైన ఉదాహరణగా నిలిచింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.